



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం 10-9-2025 పేజీలు : 23

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం




# ఉత్తరాంధ్రలో మళ్లీ మొదలైన రాజకీయ వేడి

- ●ఏపీ లో స్థానిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటన చేసిన ఎన్నికల కమిషన్
- ●2026 జనవరిలో ఎన్నికలు
- ●ఎన్నికల పై అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎన్నికల కమిషన్

2వ పేజీలో



## ప్రభుత్వ బాలుర వసతిగృహం ప్రారంభం

మంత్రి గుమ్మడి సంధ్యారాణి

2వ పేజీలో

# భీమిలీ ఎమ్మెల్యే అడ్డాలో భూ రాబందులు...!

- రూ.20 కోట్ల చెరువు స్థలం కబ్జాకు స్కెచ్..
- సిండికేట్ గా ఏర్పడిన అన్ని పార్టీల నాయకులు



2వ పేజీలో

## హోరెత్తిన అన్నదాత పోరు



2వ పేజీలో

## బి .ఆర్ .టి .ఎస్ లో రోడ్డు ప్రమాదం




6వ పేజీలో

# ఉత్తరాంధ్రలో మళ్ళీ మొదలైన రాజకీయ వేడి..!

**● షెడ్యూలు విడుదల నేపథ్యంలో రాజుకున్న రాజకీయ రసవత్తరం ● ఉత్తరాంధ్రలో పట్టు కోసం పార్టీ నేతల కసరత్తు .● మెజార్టీ సీట్ల కైవసానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ● అన్ని స్థానాలలో గట్టి పోటీ ఇవ్వాలని వైసిపి నిర్ణయం ●వ్యూహాలతో వెళ్లేందుకు వైకాపా అడుగులు●హెూరాహెూరీగా జరగనున్న ఎన్నికలు ●సిద్ధమవుతున్న ఇరు పార్టీలు**

**మేజర్ న్యూస్ , ప్రత్యేక ప్రతినిధి**

రాష్ట్రంలో త్వరలో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి.నాలుగు దశల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పేర్కొన్నారు.2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి అదే నెలలో ఫలితాలు ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ఎన్నికల కమిషనర్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రకటనతో రాష్ట్రంలో ఒక్కసారిగా రాజకీయ వేడు రాజుకుంది. ఈసారి ఈ ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి గట్టి పోటీ ఇవ్వాలని వైసిపి భావిస్తుంది.దీనికితగినట్లుగానే ఆ పార్టీ ప్రణాళికలను రూపొందిస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి చోట విజయం సాధించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుంది.ఇప్పటికే అటు టిడిపి ఇటు జనసేన అలాగే బిజెపి పార్టీలు తమ కేడర్ కు సరైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈసారి ఎక్కడ కూడా ఓటమి అన్నది లేకుండా చూడాలని ఆ పార్టీల అధిష్టానం సూచయిగా అందరికీ చెప్పింది.ఇక వైసిపి పార్టీ అయితే స్థానిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి గట్టి పోటీ ఇచ్చి ఎక్కువ స్థానాలు గెలవాలని ప్రయత్నాలు చేస్తుంది.ముఖ్యంగా అధికారపక్షం అలాగే ప్రతిపక్షం ఉత్తరాంధ్ర మీద దృష్టి సారించాయి.ఈ ప్రాంతంలో అత్యధిక స్థానాలు సాధించాలని భావిస్తున్నాయి.ఉత్తరాంధ్రలో ఇప్పటికే కూటమి అభ్యర్థులు బలంగా ఉన్నారు. వారి దాటికి ప్రత్యర్థులు ఎవరు కూడా నిలబడలేని పరిస్థితి ఏర్పడింది.అయినప్పటికీ కూడా వైసీపీ క్యాడర్ కూటమి అభ్యర్థులను బలంగా ఢీకొనేందుకు సిద్ధమయ్యారు.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ను విడుదల చేయడం జరిగింది.అక్టోబర్ 15 లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి.అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రచురించాలి.నవంబర్ 1 నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాలి.నవంబర్ 16 నుంచి 30 లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు చేయాలి.

ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలి. డిసెంబర్ 15 లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి. 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి, అదే నెలలో ఫలితాలు ప్రకటించనున్నారు.ఎన్నికల కమిషన్ స్థానిక ఎన్నికలకు సంబంధించి స్పష్టంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాలలో చర్చలు మొదలయ్యాయి.ముఖ్యంగా ఉత్తరాంధ్రలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి.ఈ ఎన్నికలలో తాడోపేడో తెలుసుకునేందుకు వైసిపి సన్నద్ధమైంది.ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఇప్పటికే వైసీపీ నేతలు ప్రజలలో ఉన్నారు.ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరిట హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందంటూ ప్రతిపక్ష వైసిపి పార్టీ ప్రచారం మొదలు పెట్టింది. క్షేత్రస్థాయిలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా స్థానిక ఎన్నికలలో ప్రజలు సరైన తీర్పు ఇవ్వాలని వైసిపి అధిష్టానం పిలుపునిచ్చింది.ఇప్పటికే వైసిపి కేడర్ ప్రజలతో మమేకం అవుతూ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ఎండగడుతూ స్థానిక ఎన్నికలలో ప్రజలకు పనిచేసే అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని ప్రచారాన్ని కూడా మొదలు పెట్టేసారు.ఉత్తరాంధ్రలో అయితే స్థానిక ఎన్నికల సందర్భంగా పార్టీల మధ్య రసవత్తరంగా పోరు జరిగే అవకాశం కనిపిస్తుంది.ఇప్పటికే కూటమి ప్రభుత్వం తమ నాయకులకు ఉత్తరాంధ్ర ఒక్క సీటు కూడా వైసీపీకి వెళ్లకూడదని హుకుం జారీ చేసింది.2026 జనవరిలో ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం నాయకులు గెలుపు కోసం కష్టపడి పని చేయాలని మరోపక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అయితే జనవరిలో జరిగే స్థానిక ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి గట్టి జలక్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.సుమారుగా మెజార్టీ స్థానాలలో వైసీపీని గెలిపించే విధంగా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని ఆయన పార్టీకి కేడర్ కు పిలుపునిచ్చారు.

# భీమిలీ ఎమ్మెల్యే అడ్డా లో భూ రాబందులు..!

**⇨ విషయం తెలిసినా ఎమ్మెల్యే గంటా మౌనం..? ⇨ మధురవాడలో భూ కబ్జాకు తెర లేపుతున్న నేతలు ⇨ ఆ స్థలాన్ని పార్కుగా నిర్మించేందుకు ప్రభుత్వం సన్నాహాలు ⇨ ఇటీవలే టెండర్లకు ఆహ్వానం ⇨ ఆ స్థలం కబ్జా చేసి కళ్యాణ మండపం నిర్మించేందుకు సన్నాహాలు ⇨ షాడో నేతల బరితెగింపు ⇨ అవినీతి మత్తు లో రూరల్ తహశీల్దార్ ⇨ దీనిపై కలెక్టర్ కు ఫిర్యాదు ⇨ చోద్యం చూస్తూ కూర్చున్న ఇంటెలిజెన్స్ వర్గాలు..!**

**మధురవాడ : సెప్టెంబర్09 మేజర్ న్యూస్**

మధురవాడ ప్రాంతం భూకబ్జాలకు అడ్డగా మారింది. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కబ్జాల పర్వం ఆగడం లేదు.గత పది ఏళ్లలో మధురవాడ అభివృద్ధి వస్తూ ఉండటంతో ఇక్కడ స్థలాల ధరలు కూడా మరింతగా పెరిగాయి.నగరానికి ఉపాధి నిమిత్తం వలస వచ్చిన చాలామంది ఈ మధురవాడ ప్రాంతంలోనే నివసిస్తున్నారు.దీంతో ఇక్కడ అద్దెలకు బాగా గిరాకీ పెరిగింది. ఖాళీ స్థలాలకు కూడా మరింత డిమాండ్ పెరిగింది. ఎక్కడ ప్రభుత్వ ఖాళీ స్థలం కనిపించిన కబ్జాదారులు ఆ స్థలాన్ని అప్పనంగా కాజేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.ఇందులో ఎక్కువగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉండగా తర్వాత స్థానిక రాజకీయనే అతను ఉంటున్నారు. అయితే ఖాళీ స్థలాల సంబంధించి వివరాలను అధికారులే వారికి తెలియజేయడం విశేషం.తాజాగా మధురవాడలో రాళ్లచెరువు ఖాళీ ప్రాంతాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నాలు మొదలుపెట్టారు.కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న ఆ స్థలం నేడు 20 కోట్ల రూపాయల పైనే విలువ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.రెండు దశాబ్దాల క్రితం మధురవాడ ప్రాంతం అంతగా అభివృద్ధి చెందలేదు.అప్పట్లో ఈ చెరువును మంచినీటి కోసం స్థానికులు వాడుతూ ఉండేవారు.తర్వాత తర్వాత చాలామంది.ఆ ప్రాంతంలో చేతిపంపులతోపాటు ప్రభుత్వం కూడా మంచినీటి కుళాయిలు వేయడంతో ఈ చెరువు వినియోగం రానా రాను తగ్గుతూ వచ్చింది.ఆ తర్వాత ఇది పశువులను కడగడానికి అలాగే బట్టలు ఉతకడానికి ఉపయోగించేవారు.అలా రాను రాను పాత ఇళ్ల రద్దును ఇక్కడ వేయడం ప్రారంభించారు.ఇక చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వాహనాల ద్వారా పెద్ద ఎత్తున చెత్తను తీసుకొచ్చిఈ చెరువులో పడేయడం ప్రారంభించారు.సుమారు మూడు ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ చెరువు చెత్త వేయడం వలన దాని విస్తీర్ణం తగ్గుతూ వచ్చింది.మధురవాడ పరిధిలోనినగరంపాలెం రహదారిలో ఉన్న ఈ చెరువు స్థలాన్ని పార్క్ కొరకు ప్రభుత్వం కేటాయించడం జరిగింది. పార్కు కోసం కేటాయించిన భూమి సర్వే నెంబర్ 65/10 లో 85 సెంట్లు భూమిని ఆక్రమణకు మధురవాడ ప్రాంత నేతలు సిద్ధమయ్యారు. అన్ని పార్టీల నేతలు సమన్వయంతో అక్రమ ణకు ప్రయత్నిస్తున్నారు. మధురవాడ ప్రాంతలో నగరంపాలెంకు మిదిలాపురి ఉడా కాలనీ మధ్యలో వాంబే కాలనీ గుండా మాస్టర్ ప్లాన్ రహదారి నిర్మాణం పనులు కూడా ప్రారంభమయ్యాయి. ఈ రహదారికి ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 65/10 లో 85 సెంట్లు విలువైన చేరువు భూమి లో పార్క్ నిర్మాణం చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. చెరువు భూమిని పార్క్ కొరకు సిద్ధం అయ్యే సరికి ఆ ప్రాంత నేతలు కళ్ళు ఆ భూమిపై పడ్డాయి. ఇప్పటికే ఈ పార్క్ నిర్మాణానికి సంబంధించి టెండర్లు కూడా పిలవడం జరిగింది.దీంతో ఈ చెరువు స్థలానికి సంబంధించి విషయం బయటికి పొక్కడంతో స్థానిక రాజకీయ నాయకులు ఆ స్థలంపై కన్నేశారు. రాజకీయ నేతల ప్రోత్బలంతో పార్క్ పనులు ఆగిపోయాయి. ఈ స్థలం కబ్జా విషయంలో అన్ని పార్టీల నాయకులు ఒక సిండికేట్గా ఏర్పడి ఆ చెరువు స్థలంలో కల్యాణ మండపం నిర్మాణం పేరిట కబ్జా చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు.ఒకే సామాజిక వర్గానికి చెందిన నేతలు అందరూ ఏకమై తమ వర్గానికి చెందిన వారికి ఉచితంగాను ఇతర సామాజిక వర్గం వారికి నిర్మించిన ఆ కళ్యాణ మండపాన్ని అద్దెకు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు.

పార్క్ అందరికి ఉపయోగ పడుతుంది. కల్యాణమండపం ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తే అందరికి ఒకే న్యాయం ఉంటుంది. విలువైన భూమి ఒకే సామాజిక వర్గం నేతలలోకి వెళ్తే న్యాయం జరగదు అంటూ వాపోతున్నారు.ఈ కబ్జా విషయం ఇప్పటికే బయటికి అందరికీ తెలియడంతో కొందరు స్థానికులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు కూడా చేయడం జరిగింది.కలెక్టర్ కూడా దీనిపై పెద్దగా స్పందించలేదు.స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి వచ్చినప్పటికీ తను కూడా పెద్దగా పట్టించుకోలేదు.స్థానిక తహసీల్దార్ కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న నేతలకు సహకరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.ప్రజలకు ఉపయోగపడేలాగా ఒక పార్కు అక్కడ నిర్మించాలని ఒకపక్క ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే మరోపక్క అన్ని రాజకీయ పార్టీలు నేతలు ఏకమై అక్కడ స్థలాన్ని కళ్యాణ మండపం నిర్మాణం పేరుతో కబ్జా చేసేందుకు చాలా ప్రయత్నాలు చేస్తున్నారు.ప్రభుత్వం ఏది వచ్చిన సరే మధురవాడలో కబ్జా అనేది సర్వ సాధారణమైపోయింది. గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా కబ్జాల పర్వం ఆగలేదు.చాలా వరకు ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయి.నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే పరిస్థితి కొనసాగుతుంది.ఒక్క మధురవాడ ప్రాంతమే కాదు వేపగుంట, పెందుర్తి, గాజువాక, ఆనందపురం, భీమిలి ప్రాంతాలలో కబ్జాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి.ప్రభుత్వ భూములను కాపాడుకుంటాము, కబ్జాలకు గురికాకుండా చూసుకుంటాము,కబ్జా అయిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాము అని ప్రకటనలు చేసిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఇక్కడ చెరువు స్థలం కబ్జాక్ ప్రయత్నాలు జరుగుతుంటే చోద్యం చూస్తూ ఉండటం పలు విమర్శలకు తావిస్తుంది.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఆ స్థలాన్ని కబ్జా కాకుండా అక్కడ పూర్తిస్థాయిలో పార్క్ నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రభుత్వ బాలుర వసతిగృహం ప్రారంభం

**- మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

**ఆరిలోవ, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** ఆరిలోవ దీనదయాళపురం లో ఉన్న ప్రభుత్వ బాలుర నూతన అదనపు భవనాన్ని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం మహిళలు, బాలల సంక్షేమానికి పెద్దపీతం వేస్తుందని, ఈ అదనపు భవనం 60 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టారని, భవంతిలో ఉన్న 12 గదులతో వసతిగృహం నిర్వహణ మరింత మెరుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పిల్లలు తెలిసి తెలియని వయసులో ఏదో ఒక ప్రభావం వల్ల గాని, లేదా చుట్టుపక్కల ఉన్నటువంటి పరిసరాలు వల్ల గాని ఏదైనా తప్పు జరిగితే ఆ పిల్లలని పూర్తిగా జైల్లో ఉంచకుండా ఇలాంటి వసతి గృహంలో ఉంచి వారికి విద్య బుద్ధులు నేర్పించి వారిని పరివర్తన చెందే విధంగా మార్పును తీసుకొని వచ్చి సమాజంలో పెడితే మంచి పౌరులుగా జీవిస్తారని తెలిపారు. పిల్లలందరూ చదువుకొని సత్ప్రవర్తనతో బయటికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ సునీత,10వ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, ఒమ్మి సన్యాసిరావు, పాత్రికొండ ధర్మారావు,ఒమ్మి అప్పలరాజు, యల్లమిల్లి సురేష్, ప్రభుత్వ బాలుర ప్రత్యేక గృహం సూపరిండెంట్లు అన్నాజీ, షణ్ముఖరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి లో అన్నదాత పోరు

**విశాఖపట్నం సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి పాలన నిర్లక్ష్యంతో అన్నం పెట్టే రైతులకు తీవ్ర కష్టం వచ్చింది. రైతాంగాన్ని యూరియా ఎరువులు ఇవ్వకుండా రైతులు పై కక్షసాధింపు చేస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత తీవ్రంగా పట్టి పీడిస్తున్న కారణంగా అన్నదాతలకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు విజయ నగరం జిల్లా పరిషత్ చైర్మన్ భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) ఆధ్వర్యంలో జరిగిన “అన్నదాత పోరు” విజయవంతమైంది.పెద్ద సంఖ్యలో రైతన్నలు పాల్గొను తమ నిరసన తెలియజేశారు. విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.కె.రాజు మాజీ ఎమ్మెల్యే లు, జిల్లా ముఖ్య నాయకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, అనుబంధ విభాగాలు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు మరియు రైతులతో కలిసి పాల్గొని ఆర్డీవో కార్యాలయం ఏ.ఓ కి రైతు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, చింతలపూడి వెంకటరామయ్య, ప్రజా ప్రతినిధులు, వార్డు అధ్యక్షులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఆటో డ్రైవర్ల కడుపు కోత పెట్టిన కూటమి ప్రభుత్వం



**మునగపాక, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం వచ్చాక ఆటో డ్రైవర్లు ఆదాయం లేక రోడ్డును పడ్డారని రాష్ట్ర వైసీపీ కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ విమర్శించారు, ఉచిత బస్సు ప్రయాణం పెట్టినప్పుడు నుంచి ఆటో డ్రైవర్లకు పిల్లల ఫీజులు, ఆటోలు ఫైనాన్స్, ఇన్సూరెన్స్, తినడానికి తిండి లేక రోడ్లు పడ్డామని ఆటో డ్రైవర్లు మునగపాక, గణపర్తి సెంటర్లలో ధర్నా నిర్వహించారు, దీనికి వైసిపి పార్టీ సంఘీభావం తెలిపింది, ఆటో డ్రైవర్లకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## అన్నదాత పోరుకు అడ్డుకట్ట

- వైఎస్సార్సీపీ నాయకులు తెల్లవారు జామునే హౌస్ అరెస్ట్



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "అన్నదాత పోరు" కార్యక్రమానికి అచ్యుతాపురం మండలంలో పోలీసులు అడ్డుకట్ట వేశారు. రైతుల కోసం నిర్వహించాల్సిన దీక్షలో పాల్గొనకుండా మండల యువజన అధ్యక్షుడు కారుకుండి శీను (గంగూలీ) సహా పలువురు కీలక నాయకులను పోలీసులు తెల్లవారు జామున 4 గంటల సమయంలోనే ఇళ్ల వద్ద హౌస్ అరెస్ట్ చేశారు. "రాజకీయంగా శాంతియుతంగా పోరాడే హక్కును కూడా ప్రభుత్వం అడ్డుకుంటోంది. రైతుల ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తుంటే వారిని నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి అవమానం" అని వైఎస్సార్సీపీ నేతలు మండిపడ్డారు.

## పేరుకే మోడల్ ప్రైమరీ స్కూల్

# కనీస వసతులు కరువాయే

- ఐదు క్లాసులకు ఉన్నవి రెండే తరగతి గదులు
- స్టోర్ రూమును క్లాస్ రూమ్‌గా మార్చిన ఉపాధ్యాయులు





**పద్మనాభం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతి మండలంలోనూ కొన్ని మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా పద్మనాభం మండలంలో పద్మనాభం పంచాయతీకి సంబంధించి మండల కేంద్రంలో కూడా ఒక మోడల్ ప్రైమరీ పాఠశాల ఉండాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అయితే పేరుకైతే మోడల్ ప్రైమరీ పాఠశాలగా పెట్టారు కానీ, పాఠశాలలో కనీస వసతులు కూడా ఏర్పాటు చేయలేని పరిస్థితిలో అధికారులు నిర్లక్ష్యం చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలో ఐదు తరగతులు నిర్వహించగా, నలుగురు ఉపాధ్యాయులను ఈ మోడల్ ప్రైమరీ పాఠశాలకు కేటాయించడం జరిగింది. అయితే ఐదు తరగతులు ఉన్న ఈ పాఠశాలలో 45 మంది విద్యార్థులు విద్యను అభ్యసించగా, వాళ్లకి పాఠశాలలో ఉన్నవి రెండే తరగతి గదులు. ఈ తరగతి గదులలో విద్యార్థులు కూర్చోవడానికి సరిపడా స్థలం లేకపోవటం వలన పాఠశాలలో ఉన్న ఒక స్టోర్ రూమును క్లాస్ రూమ్ గా మార్చారు. కనీసం తరగతి గదులు లేని పాఠశాలలో, ఇరుకు గదులలో తమ పిల్లలు పడుతున్న బాధను చూసి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలలో పిల్లలను చదివించే స్తోమత లేక ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపిస్తున్నామని, కనీస సౌకర్యాలు కూడా లేని ఈ పాఠశాలలో తమ పిల్లలు పడుతున్న బాధను చూడలేకపోతున్నామని తల్లిదండ్రులు బాధను వ్యక్తపరుస్తున్నారు. మండల కేంద్రంలో కూడా మోడల్ ప్రైమరీ పాఠశాల ఉండాలన్న అధికారుల అత్యుత్సాహంతో తమ పిల్లలు ఇబ్బంది పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా గ్రామంలో కూడా మోడల్ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేసినందుకు ఎంతో సంతోషించామని, తీరా ఏర్పాటు చేశాక కనీస వసతులు లేకపోవడం చాలా బాధాకర విషయం అని తల్లిదండ్రులు బాధను వ్యక్తపరుస్తున్నారు. పద్మనాభం పంచాయతీ పరిధిలో ఉన్న ఇసుకలపాలెం గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ పాఠశాల నుండి 12 మంది పిల్లలను హుటాహుటిన ఈ మోడల్ ప్రైమరీ పాఠశాలకు బదిలీ చేయడంపై కూడా తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుకలపాలెం గ్రామం నుండి సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్న ఈ మోడల్ ప్రైమరీ పాఠశాలకు తమ పిల్లలు వెళ్లాలంటే విజయనగరం సింహాచలం ముఖ్య రహదారిని దాటుకుంటూ వెళ్లాలని, ఇలా వెళ్లే సమయంలో తమ పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని తల్లిదండ్రులు బాధపడుతున్నారు. ఇసుకలపాలెం గ్రామం నుండి మా పిల్లలను పద్మనాభంలో ఉన్న మోడల్ ప్రైమరీ పాఠశాలకు బదిలీ చేయవద్దని ఎన్నో దఫాలుగా అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం శూన్యం అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ మోడల్ ప్రైమరీ పాఠశాలలో పిల్లలకు కనీసం కూర్చోవడానికి బెంచీలు కూడా లేకపోవడం వలన, తమ పిల్లలను కిందనే కూర్చొని పెట్టి తరగతి గదులు నిర్వహిస్తున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ మోడల్ ప్రైమరీ పాఠశాల ఏర్పాటు చేయడం వలన పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని ఆశపడ్డాం కానీ, పాఠశాలలో కనీస వసతులకు నోచుకోలేదని తల్లిదండ్రులు వాళ్ల యొక్క బాధను వ్యక్తపరుస్తున్నారు. పద్మనాభం లో ఉన్న ఈ మోడల్ ప్రైమరీ పాఠశాల పై ఇకనైనా దృష్టి పెట్టి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు అధికారులను కోరుకుంటున్నారు.

## వైకాపా నాయకుడు దగ్గుపల్లి సాయిబాబా హౌస్ అరెస్ట్

**పాయకరావుపేట, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** వైసిపి ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నదాత పోరు కార్యక్రమానికి వెళ్లకూడదంటూ వైకాపా జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబాను,ఆయన అనుచరులను మంగళవారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా దగ్గుపల్లి సాయిబాబా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం యూరియా సరఫరా లో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.రైతుల సమస్యల పై శాంతియుత పోరాటానికి అడ్డంకులు సృష్టించడం అన్యాయమని,కూటమి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన తమ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల హక్కుల కోసం తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు..



# నర్సీపట్నంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో అన్నదాత పోరు

o వైసీపీ నాయకులును గృహ అరెస్టులు చేసిన పోలీసులు



**నర్సీపట్నం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం నియోజకవర్గం కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ వైసీపీ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి మంగళవారం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గాంధీ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి, పూలమాలవేసి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ పంటలకు రైతులకు ఎరువులు పంపిణీ చేయడంలో విఫలమైందని, తక్షణమే రైతులకు ఎరువులు పంపిణీ చేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకొని అక్కడ ఏవో సుధాకర్ కు రైతులకు ఎరువులు పంపిణీ చేసి ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ మీడియాతో మాట్లాడుతూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర రైతులకు అండగా నిలవాలని రైతులతో పోరుబాట అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారని, దానిలో భాగంగా నర్సీపట్నంలో నియోజకవర్గంలో నాలుగు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను అర్ధరాత్రి దారుణంగా హౌస్ అరెస్టు చేసి కక్ష పూరిత చర్యలు చేపడుతున్నారన్నారు. ఖరీఫ్ సీజన్ కి రైతులకు కూటమి ప్రభుత్వం ఎరువులు పంపిణీ చేయకుండా విపలమైందని అన్నారు.గత ప్రభుత్వంలో రైతులకు సచివాలయంలో ఎరువులను సమృద్ధిగా అందజేసామని, ఈ ప్రభుత్వంలో ఎరువులు చాలక రైతులు ఆందోళన చేస్తుంటే పోలీసులు దగ్గరుండే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. కేవలం రూ.266.50 పైసలు ఒక్కొక్క యూరియా బస్తా రైతులకు ఇవ్వలేని మీరు 2047 విజన్ ఎలా డెవలప్ చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అందుకనే నర్సీపట్నంలో రైతన్నకంతా అన్యాయం జరిగిందని రైతులకు యూరియా సరఫరా చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ,మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఇన్సూరెన్స్ సొమ్ము పంపిణీ



**పరవాడ, సెప్టెంబర్ 9, మెజర్‌న్యూస్:** పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం గ్రామం లో మరియు గొన్నవాని పాలెం గ్రామంలో ప్రమాదం వలన మరణించిన జనసేన కార్యకర్తలు1 అర్జీలు బంగారి 2 మట్ట అప్పారావు లకు ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున జనసేన పార్టీ అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇద్దరికీ కలిపి పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సొమ్మును ఈరోజు బాధిత నామినీలకు వారి ఇంటి వద్దకు జనసేన పార్టీ టీం ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల పార్టీ జనసేన అధ్యక్షులు శ్రీనివాస్ ,ముత్యాలంపాలెం గ్రామ సర్పంచ్ శ్రీమతి చింతకాయల సుజాత ముత్యాలు, జనసేన పార్టీ జిల్లాకార్యదర్శి బుగిడి రామ గోవింద రావు , మండల ప్రధాన కార్యదర్శి నరసింగరావు జనసేన నాయకులు చింతకాయల అమ్మోరు, ముత్యాల రావు కొవిరి తాతారావు గనగల కోదండ రావు చింతకాయల అప్పారావు, అర్జిల్లి ఎర్రయ్య , కుండ్రపు సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.




## శ్రమదానంతో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ రహదారి మరమ్మత్తులు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి కీర్తివీధి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ రహదారి గతుకులతో అస్తవ్యస్తంగా తయారైంది. వాహన రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో ఏడోవార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్, కానిస్టేబుల్ అసిరయ్య చొరవ తీసుకుని కాంక్రీటుతో రహదారిపై గుంతలు మంగళవారం పూడ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాలంలో ఈ రహదారిపై నీరు ప్రవహించడం వల్ల గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందిని చూసి మరమ్మత్తులు చేపట్టినట్లు చెప్పారు. అధికారులు ఈ రహదారి శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. శ్రమదానంలో విజయ్ కుమార్, కారుకొండ రవి, చింతపల్లి శ్రీనివాసు, లెంక అశోక్, ఇప్పిలి రాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే బేబీ నాయన



**బాడంగి, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, వసతి సౌకర్యాలు ప్రైవేట్ విద్యాసంస్థలకు ధీటుగా అందించనున్నట్లు ఎమ్మెల్యే బేబీ నాయన తెలిపారు.మంగళవారం బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అనుబంధంగా నిర్మించిన బాలికల వసతిగృహాన్ని ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, మరియు స్థానిక ప్రజాప్రతినిధులు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తొమ్మిదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న బాలికలకు ఈ వసతిగృహంలో ఉచిత వసతి, నాణ్యమైన భోజనం అందుబాటులో ఉంటుందని, మొత్తం 100 సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తరువాత ఎమ్మెల్యే బేబీ నాయన పాఠశాల విద్యార్థులతో పావుగంట పాటు మాట్లాడుతూ విద్య, భోజన వసతి సౌకర్యాలపై ఆరా తీశారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీసీఓ,ఏ. రామారావు, టిడిపి మండల అధ్యక్షుడు తెంటు రవిబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ, ఎంపిటిసి పాలవలస గౌరు, వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, బాడంగి ఎంపిటిసి, సర్పంచులు దేవరపల్లి శ్రీనివాసరావు, కండి రమేష్, ఎంఈఓలు, పిఎసిఎస్ చైర్మన్ ఎల్ సత్యం, రైతుల జట్టు ఎఫ్‌పిఓ ఎల్. ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ అంబటి తవిటి నాయుడు, అడ్వకేట్ గుణుపూరు స్వామి నాయుడు, ప్రధానోపాధ్యా యులు దత్తి సత్యనారాయణ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**పూసపాటిరేగ, సెప్టెంబరు 09, మేజర్ న్యూస్ :** నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా ఎంతో తోడ్పాటు నిస్తుందని ఎమ్మెల్యే లోకో నాగ మాధవి అన్నారు. మండలంలోని కొల్లాయి వలస గ్రామానికి చెందిన చేట్ల నందిని గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా చిన్నారి నందిని ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ప్రభుత్వం రూ.1,30,644లు ఆర్థిక సాయం మంజూర అయింది. ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కును భోగాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి బాధిత కుటుంబానికి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు జలపారి శివ, పతివాడ శ్రీనివాసరావు, వందనాల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై వాస్తవాలు వివరించాలి

**– డీపీఓ మల్లిఖార్జునరావు**



**మెరకముడిదాం సెప్టెంబరు 9 మేజర్ న్యూస్ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఎరువుల కొరత ఉందంటూ జరుగుతున్న ప్రచారంపై రైతుల్లో అవగాహన పెంచాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి మల్లిఖార్జునరావు సూచించారు. ఎరువులు కొరత లేదనే వియం రైతులకు చేరేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ సహాయకులు, గ్రామ కార్యదర్శులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున రావు మాట్లాడుతూ, ఎరువుల వినియోగంపై రైతుల్లో మరింత అవగాహన పెరగాల్సి ఉందని అన్నారు.

ఈదిశగా అధికారులు, సిబ్బంది దృష్టి సారించాలని కోరారు. ఎక్కువ యూరియాతో ఎక్కువ దిగుబడి వస్తుందనే అపోహతో కొందరు రైతులు మోతాదుకు మించి అధిక ఎరువుల వాడకంవల్ల పంటలకు చీడపీడలు సోకి పంట దెబ్బతినడం ద్వారా ఆర్థికంగా నష్టం కలుగుతుందని వారికి కూలంకషంగా వివరిస్తే మంచి ఫలితాలు వస్తాయని, తద్వారా ఎరువుల అతి వాడకం తగ్గుతుందని మల్లిఖార్జునరావు అన్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి శ్రావణి తేజ, ఇంచార్జి ఎంపీడీఓ సుధాకర్ పట్నాయక్, విస్తరణ అధికారి చందక శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా భోగాపురం వైకాపా ఉండగా



**భోగాపురం, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్మకాలు కొనసాగుతున్న ప్రభుత్వం నేరుగా అన్నదాతకు ఎందుకు ఇవ్వడం లేదంటూ వైకాపా మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం భోగాపురం మండలాని చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నిరసనలో పాల్గొనేందుకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఎరువులు బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు విజయవంతం చేసేందుకు అధినేత తో కలిసి అడుగులు వేసేందుకు మేమున్నామంటూ ముందుకు కదిలారు. ప్రజాస్వామ్య బద్ధంగా చేసే కార్యక్రమాలకు తక్షణమే ప్రభుత్వం దిగివచ్చి అన్నదాతకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బైరెడ్డి ఎర్రప్పల నారాయణ, సుందర హరీష్, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## అన్నదాతల పోరుతో హోరెత్తిన వీర బొబ్బిలి

రైతులకు సకాలంలో ఎరువులు అందించలేని అసమర్థ కూటమి ప్రభుత్వం

గత అయిదేళ్ల వైఎస్సార్‌సీపీ పరిపాలనలో ఆర్‌బికె ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు పంపిణీ

– మాజీ ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే శంభంగి





**బొబ్బిలి, సెప్టెంబర్ 09: మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సకాలంలో ఎరువులు అందించలేని కారణంగా వైఎస్సార్‌సీపీ పోరు బాటకు పిలుపు నిచ్చింది. ఈ మేరకు మంగళవారం వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద బొబ్బిలి పట్టణ మరియు రూరల్, రామభద్రపురం, తెర్లాం, బాడంగి మండలాల నుంచి అధిక సంఖ్యలో రైతులు చేరుకున్నారు. అనంతరం మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి రైతులతో కలిసి గాంధీ బొమ్మ మీదుగా రైల్వే రోడ్డు జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు రైతు పోరుబాట పట్టారు. అనంతరం ఆర్డీవో కి వినతి పత్రం అందజేయడానికి పోలీసులు కొద్ది మంది కి అనుమతి ఇవ్వడం జరిగింది.ఈ మేరకు మాజీ ఎంపి బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తదితరులు వినతి పత్రాన్ని ఆర్డీవో కార్యాలయం సూపరింటెండెంట్ రామస్వామి కి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బెల్లాన మాట్లాడుతూ బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్మకాలు కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం నేరుగా అన్నదాతకు ఎందుకు ఇవ్వడం లేదంటూ ప్రశ్నించారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరుబాట ప్రజాస్వామ్యబద్ధంగా చేసే కార్యక్రమాలకు తక్షణమే ప్రభుత్వం దిగివచ్చి అన్నదాతకు అవసరమైన ఎరువులు ను అందించాలని లేని పక్షంలో మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే శంభంగి మాట్లాడుతూ రైతులకు సకాలంలో ఎరువులు, రైతు భరోసా, ఇన్స్యూరెన్స్ వంటి వాటిపై కూటమి ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. గత ఏడాది ఇవ్వాల్సిన రైతు భరోసా ఎగ్గొట్టిందని తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందజేయాలని లేదంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, బుడా మాజీ చైర్మన్ ఇంటి గోపాలరావు, కౌన్సిలర్ లు, ఆయా మండలాల, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతులు వైఎస్సార్ సీపీ నాయకులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.



## నీటి ఛార్జీల వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య హెచ్చరిక

**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** నగరంలో నీటి ఛార్జీల వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎమినిటీస్, అడ్మిన్ కార్యదర్శులను నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య హెచ్చరించారు . మంగళవారం సాయంత్రం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా సచివాలయాల వారీగా చేపట్టిన నీటి ఛార్జీల వసూళ్ళపై సమీక్షించారు. లక్ష్యాలు కన్నా దిగువ స్థాయిలో వసూలు చేసిన కార్యదర్శులను మందలించారు. నీటి ఛార్జీల వసూలు శతశాతం జరిగే విధంగా కృషి చేయాలని చెప్పారు. తాగునీటి పంపిణీ, వీధి దీపాల నిర్వహణ తదితర వాటిపై దృష్టి సారించాలని తెలిపారు. దీర్ఘకాలంగా నీటి ఛార్జీలు చెల్లించని కుళాయి కనెక్షన్లను తక్షణమే తొలగించాలని ఆదేశించారు. నీటి ఛార్జీల వసూళ్ళలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నీటి వృధాను అరికట్టే బాధ్యతను కూడా స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, వాటర్ వర్క్స్ డీఈ నరసింహారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# అరెస్టులతో భయపెట్టి ఉద్యమాలు ఆపలేరు

### వైసీపీ నేతలు చింతాడ, గండి వలసలను హౌస్ అరెస్ట్



కొత్తూరు సెప్టెంబర్ 09(మేజర్ న్యూస్ )యూరియా సమస్య పై రైతుల పక్షాన పోరాడుతున్న వైసీపీ నేతలకు భయపెట్టి అరెస్ట్ లతో ఉద్యమాలు ఆపలేరని వైసీపీ నేత కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గండి వలసఆనందరావు అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు యూరియా కొరత పై రెవిన్యూ డివిజనల్ కేంద్రంలో సోమవారం తలపెట్టిన ఆందోళన కార్యక్రమానికి వెళ్లకుండా వైసీపీ నేతలు చింతాడ సూర్యనారాయణ, గండివలస ఆనందరావు తో సహా పలువురు నేతలను సోమవారం ఉదయం అరుగంటలకే సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతాడ ప్రసాదరావు హౌస్ అరెస్ట్ చేశారు. మండల నేతలందరు టెక్కలి వెళ్లేందుకు ఉదయానికే గులివిందల పేట చేరుకోవడంతో అక్కడకు పోలీసులు చేరుకోని టెక్కలి వెళ్లకుండా అడ్డుకొన్నారు. ఖరీఫ్ రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయలేని కూటమి ప్రభుత్వం తమ అసమర్ధత కప్పిపుచ్చుకోడానికి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడిందని వారు ఆరోపించారు. ఇటువంటి చర్యలు తో పోరాటాలు ఆపలేరని అన్నారు. రైతు కంటి తడి పెడితే వారి ఉసురు ప్రభుత్వానికి తగలక మా.నదని అన్నారు.రైతులకు సంతోషం పడే విధంగా ఎరువులు సరఫరా చేయాలి తప్ప అరెస్టులు చేయడం భావ్యం కాదన్నారు.కార్యక్రమం మండల వైసీపీ నేతలు పలువురు పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం గృహనిర్బంధం

### రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న కూటమి ప్రభుత్వం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్**

రాష్ట్రంలో ఎరువుల కొరత వలన రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని దీనిపై నిరసన చేపట్టేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళవారం పిలుపునిచ్చింది. ఈ నిరసన కార్యక్రమానికి బయలుదేరుతున్న మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. తమ్మినేని సీతారాం టెక్కలిలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి ఆమదాలవలస నుంచి తన నివాసం నుండి బయలుదేరే ప్రయత్నంలోనే పోలీసులు అడ్డుకోవడంతో కొద్ది సేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అనంతరం ఆయన తన నివాసం ఆవరణ వద్దే నిరసన కొనసాగించారు. అనుమతులు లేవన్న కారణంతో నిరసనలో పాల్గొననీయకపోవడం పట్ల వైసీపీ నాయకులు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలను గృహనిర్బంధాలతో ఆపలేరు. పాలన చేయలేని ప్రభుత్వం అధికారంలో ఉండటానికి అర్హతలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎరువుల కొరత రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువు బ్లాక్ మార్కెట్లకు చేరిందని, దాని కారణంగా రూ.260 ఉండే యూరియా ధర బహిరంగ మార్కెట్లో రూ.800కు చేరిందని, రైతులు తెల్లవారుజాము నుండి ఎరువుల షాపులు, రైతు భరోసా కేంద్రాల వద్ద క్యూల్లో నిలబడే పరిస్థితి దారుణమని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో పం టలకు అవసరమైన ఎరువులు సమ యానికి అందించకపోవడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎరువుల కొరతకు గల కారణాలను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అన్వేషించి, వెంటనే రైతులకు సరఫరా చేసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను ప్రజల ముందే ఎండగట్టడం ప్రతిపక్ష బాధ్యత అని, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కూటమి ప్రభుత్వం ప్రజల కోపానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారా యణరావు, బూత్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి అల్లంశెట్టి ఉమ మహేశ్వరరావు, వాలంటీర్ వింగ్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పైడి రానా ప్రతాప్, గురుగుబెల్లి ప్రభాకర్, మెట్ట కృష్ణ తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సూర్య కథనానికి స్పందన

నరసన్నపేట సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ : నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలో బొంతల వీధి వద్ద వర్షపు నీరు నిలిచి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్న సూర్య కదనానికి గ్రామపంచాయతీ అధికారుల స్పందించారు. నిలిచిన వర్షపు నీకు తొలగించే పనులు మంగళవారం నిర్వహించారు. తమ సమస్యపై గ్రామపంచాయతీ అధికారులు స్పందించినందుకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు..

## అంగన్వాడి సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

### సిడిపిఓ వంశీ ప్రియ



సారవకోట, సెప్టెంబర్ 9,మేజర్ న్యూస్: సారవకోట మండల సమావేశ భవనంలో మంగళవారం అంగన్వాడీ సిబ్బంది కి సెక్టారు సమావేశంలో భా గంగా అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లల పట్ల వచ్చినప్పుడు ఇంటికి వెళ్లిన ప్పుడు వారి పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని బాధ్యతాయుతంగా కార్య కర్తలు ఆయాలు పనిచేయాలని అంగన్వాడీ కేంద్రాల్లో సమయం పాటిం చాలని పారిశుధ్యం పై శాఖాపరమైన అంశాలపైమరియు చట్టాలపై సిడిపిఓ వంశీ ప్రియ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారులు సుజాత పద్మావతి మరియు ఎన్జీవో శివాజీ పాల్గొన్నారు.




## అరెస్టులతో రైతుల ఉద్యమాన్ని ఆపలేరు

### వైకాపా జిల్లాఅధికార ప్రతినిధి కోట గోవిందరావు హౌస్ అరెస్ట్



**ఆమదాలవలస, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్**

రైతు సమస్యలపై నిలదీసేందుకు ప్రతిపక్ష హోదాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాన్ని మంగళవారం చేపడుతున్న సమ యంలో కూటమి ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు అన్నారు. పార్టీ పిలుపుమేరకు ఎరువుల కొరతపై మంగళవారం నిర్వహించు నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న కోట గోవిందరావును పోలీసులు తమ్మయ్య పేట గ్రామంలో హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కోట గోవిందరావు మాట్లాడుతూ రైతు సమస్యలపై నిలదీసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని, దీనిని ప్రభుత్వం నిలువరించడం సరికాదన్నారు. ఇలాంటి చర్యలు వలన రైతు ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎరువుల కొరత వలన రైతులు నానా ఇబ్బందులు పడుతూ బ్లాక్ మార్కెట్లో ఎరువులను కొనుగోలు చేసుకునే దుస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాములో ఇలాంటి పరిస్థితులు చూడలేదని, కూటమి ప్రభుత్వ పాలనలో రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. రైతులకు ఎరువులను పూర్తి స్థాయిలో సరఫరా చేయలేని ప్రభుత్వానికి రైతులే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడంపై హౌస్ అరెస్ట్ లు అప్రజాస్వామిక పరిపాలనకు నిదర్శనమన్నారు. అరెస్ట్ లపై చూపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యూరియా కొరత పై చూపించి ఉంటే నేడు రైతన్నలు యూరియా కోసం రోడ్లపై పడిగాపులు కాసే పరిస్థితులు ఏర్పడేవి కాదన్నారు. బస్తా యూరియా కోసం రైతులు పొలం పనులు వదిలేసి కార్యాలయాల ఎదుట పడుతున్న ఇబ్బందులు కూటమికి కనపడటం లేదా అని ప్రశ్నించారు. కూటమి సర్కార్ పాలనలో వ్యవసాయం రంగం పూర్తిగా నిర్వీర్యం అవుతుందని అనడానికి ఎరువుల కొరత ఒక నిదర్శనమని తెలిపారు. ఎంతమందిని అరెస్ట్ చేసిన ఎన్ని కుట్రలు పన్నిన వైఎస్సార్సీపీ రైతుల పక్షాన నిలబడటం విరమించుకోదని స్పష్టం చేశారు.

## జాతీయస్థాయి పోటీలో టాప్ 10లో ఉదండ్రావు రమణబాబు




**నరసన్నపేట సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్**

ప్రపంచ సాహిత్య చరిత్రలో ఐ.ఎస్.ఓ. గుర్తింపు పొంది 36 ప్రపంచ రికార్డులు స్వంతం చేసుకుని కవితా ప్రస్థానంలో ప్రభంజనం సృష్టిస్తున్న అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవాసంస్థ శ్రీశ్రీ కళావేదిక సాహిత్య రథసారథి, కళారత్న కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో తెలుగు వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతి మరియు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా అంతర్జాల వేదికగా దేశవ్యాప్తంగా "తేనెలొలుకు తెలుగు భాష" అనే అంశంపై నిర్వహించిన కవితా పోటీలో నరసన్నపేటకు చెందిన ఉదండ్రావు రమణబాబు టాప్ 10లో విజేతగా నిలిచి శ్రీశ్రీ కళావేదిక ఎం.డి. కత్తిమండ ప్రతాప్ నుండి ప్రశంసాపత్రం అందుకున్నారు. జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం తదితరులు రమణబాబుకు అభినందనలు తెలియజేశారు.

# యుద్ధ ప్రాతిపదికన తో గెడ్డల్లో వ్యర్థాలను తొలగించండి

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం,సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ : నగరంలో వర్షాలు పడుతున్నందున గెడ్డల్లో, కాలువలలో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు ఏర్పడుతున్నందున యుద్ధ ప్రాదిపదికన వ్యర్థాలను తొలగించి తరలించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జీవీఎంసీ 3వ జోన్ 16వ వార్డులోని ఇసుకతోట వద్ద కృష్ణ మందిరం నకు ఆనుకుని ఉన్న ప్రధాన గెడ్డను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున గెడ్డలలో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు ఏర్పడుతున్నాయని వెంటనే నియంత్రణా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇసుకతోట వద్ద కృష్ణ మందిరం నకు ఆనుకొని ఉన్న ప్రధాన గెడ్డలో అధికంగా వ్యర్థాలు పేరుకుపోయి ప్రధాన రోడ్డు అంతర్భాగంలో అడ్డంకులు ఏర్పడినందున వాటిని గమనించి జెట్ మిషన్ తో, జెసిబితతో యుద్ధ ప్రాతిపదికన వ్యర్థాలను తొలగింపజేశారు. గెడ్డల్లో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు ఏర్పడకుండా స్టీల్ మెస్సును వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ పల్లమరాజుకు కమిషనర్ ఆదేశించారు.అలాగే నగరంలో ఎన్ని గెడ్డలు ఉన్నాయని ఆరా తీస్తూ, అవసరమైన ప్రతి చోట గెడ్డకు అడ్డంగా స్టీల్ మెస్ లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి నివేదించాలని జోనల్ కమిషనర్ కె .శివప్రసాద్ ను ఆదేశించారు. నిత్యం ప్రధాన రోడ్లలో స్లీపింగ్ మిషన్ తో రోడ్లను శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కు కమిషనర్ ఆదేశించారు.సమీపంలో రోడ్డు ప్రక్కన ఉన్న వ్యాపార తోపుడు బండి కింద వ్యర్థాలు అధికంగా ఉన్నందున వార్డు శానిటరీ కార్యదర్శిని పరిశుభ్రతా చర్యలు ఎందుకు చేపట్టలేదని ఆరా తీస్తూ, ఆ వ్యాపారస్తులకు జరిమానా విధించమని కార్యదర్శి కి ఆదేశించారు. అలాగే ఆమె పరిధిలో ఎన్ని వాహనాలు, ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వారి యొక్క హాజరు మొదలైన వివరాలను చూపించాలని ఆదేశించగా ఆమె తగిన వివరాలు చూపించనందున ఆమెకు షోకాజ్ నోటీసును జారీ చేయాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం అపోలో ఫార్మసీ సమీపంలో గ్రీన్ బెల్ట్ లో వ్యర్థాలు ఎక్కువగా పేరుకుపోయి ఉన్నందున హార్టికల్చర్ ఆఫీసర్ వాసుకి ని ఆరా తీస్తూ నిత్యం గ్రీన్ బెల్ట్ లు సెంటర్ మీడియన్ లు పరిశుభ్రంగా పచ్చదనంతో నిండి ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ పర్యటనలో కార్యనిర్వాహక ఇంజనీరు మురళీ కృష్ణ, గంగాధర్, సుధాకర్, ఏ ఎం ఓ హెచ్ బి.ప్రసాద్ రావు, హార్టికల్చర్ ఆఫీసర్ వాసుకి, సహాయక ఇంజనీరు రహీం తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ విలువలకు అద్దం 'గబ్బిలం'



విశాఖపట్నం,సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ : సమతా సాహితి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 'మానవీయ సాహిత్య చిహ్నం జాషువా గబ్బిలం' అంశంపై ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో సాహిత్య సభ జరిగింది. ఈ నెల 28న మహాకవి జాషువా జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సభకు కవి డాక్టర్ బండి సత్యనారాయణ స్వాగతం పలుకగా సమతా సాహితి ప్రతినిధి డాక్టర్ మాటూరి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. డాక్టర్ మాటూరి మాట్లాడుతూ 'సమాజంలో కుల వివక్ష ఉన్నంత కాలం గబ్బిలం లాంటి కావ్యాలు వస్తూనే ఉంటా'యన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ రచయిత గుంటూరు లక్ష్మి నర్సయ్య గబ్బిలం లోని మానవీయ సాహిత్య విశేషాలను తెలియజేస్తూ ప్రసంగించారు. 'గబ్బిలం బహుజన తాత్విక చింతన సరైన పద్ధతిలో సోదాహరణంగా నమోదు చేసింద'న్నారు. లక్ష్మి నర్సయ్య గబ్బిలంలోని పద్యాలను పాడి సభికులను అలరించారు. ఈ సభలో పాల్గొన్న రచయిత డాక్టర్ కె. వి. యస్. మూర్తి మాట్లాడుతూ 'గొప్ప మానవీయ విలువలతో కూడిన కావ్యం కాబట్టే గబ్బిలం నేటికీ ప్రజల మధ్య నిలిచి ఉంది' అని కొనియాడి జాషువా కవిత్వంలోని విశేషాలు వివరించారు. కవులు సియాద్రే, ఎస్. హనుమంతరావు, మిరప మహేష్, ఉప్పల అప్పలరాజు ఇంకా నగరానికి చెందిన రచయిత, ప్రముఖులు ఈ సభలో పాల్గొన్నారు.

# మెడికవర్ లో యంగ్ హార్ట్ ప్రొటెక్షన్ ఆవిష్కరణ



ఆరిలోవ, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ : నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో యంగ్ హార్ట్ ప్రొటెక్షన్ కార్యక్రమాన్ని ఇండియన్ ఇంటర్నేషనల్ క్రికెటర్ కోన శ్రీకర్ భరత్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజంలో గుండె జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని, అత్యాధునిక వైద్య పరీక్షల ద్వారా వాటిని చాలా కాలం ముందుగానే గుర్తించ వచ్చన్నారు. అటువంటి ముందస్తు పరీక్షల కోసమే మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో యంగ్ హార్ట్ ప్రొటెక్షన్ కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మెడికవర్ చైల్డ్ అండ్ వుమెన్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ అండ్ కన్సల్టెంట్ అనస్థీషియిస్ట్ డా.ఎం. సృజన దేవి మాట్లాడుతూ మనుషుల ఆరోగ్యం బయటకు అంతా బాగానే ఉన్నప్పటికీ శరీరం లోపల ఎలా ఉందో తెలుసు కునేందుకు అత్యాధునిక వైద్య పరీక్షలు బాగా ఉపయోగ పడతాయన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డా.హేమంత్ బెహ్రా మాట్లాడుతూ ఇటీవల కాలంలో 30 ఏళ్ల లోపు వయసులోనే హార్ట్ ఎటాక్స్ పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ గ్రూప్ సిబిఓ మహేష్ దేగ్లూర్కర్, ఏపి రీజినల్ డైరెక్టర్ ఎన్.పద్మజ, సెంటర్ హెడ్ డా. అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యంపై కేసు నమోదు



విశాఖపట్నం, సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ : భీమిలి మండలం తాళ్లవలస పంచాయతీ గొల్లల తాళ్లవలస గ్రామానికి చెందిన గొలగాని. పాపయ్య కు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.చిన్న కుమారుడు గొలగాని.వివేక్ (20) మేకల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తుంటాడు.ఈ క్రమంలో మేకలను తీసుకుని వస్తానని చెప్పి సవరివిల్లి సంతకు రమ్మని అన్న శ్రీని వాసుకు చెప్పి ఈ నేల 8వ తేదీ సోమవారం ఉదయం వెళ్ళాడు.కొన్ని గంటలు గడిచిన వివేక్ రాకపోవడంతో సెల్ ఫోనుకు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయట్లేదు.తరువాత సుమారు 11 గంటల సమయంలో మరలా ఫోన్ చేయగా ఆనందపురం జంక్షన్ వద్ద తన ద్విచక్ర వాహనాన్ని వదిలి వెళ్ళిపో తున్నాను,తన గురించి వెతకవద్దని అన్నకు బదులిచ్చాడు.కుటుంబ సభ్యులు, బంధువులు యువకుడును వెతికిన ఆచూకీ లభించకపోవడంతో మంగళ వారం భీమిలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.అందిన ఫిర్యాదు పై సి.ఐ.బి. తిరుమల రావు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. యువ కుడు ఆచూకీ ఎవరికైనా తెలిస్తే ఈ క్రింది నెంబర్ కు 9440904712 ఫోన్ ద్వారా తెలియజేయాలని సీఐ.బి. తిరుమలరావు కోరారు.

# బి .ఆర్ .టి .ఎస్ లో రోడ్డు ప్రమాదం

## - ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న వ్యాన్ - ప్రమాదంలో ఇద్దరు మృతి



ఆరిలోవ, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ : బి ఆర్ టి ఎస్ ముడసర్లోవ రోడ్డులో మంగళవారం ఎదురుగా వస్తున్న వ్యాన్ ని ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్సై వై కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం శ్రీకృష్ణపురం కు చెందిన గుడ్ల గోవిందరాజు (34) మరో యువకుడు రొంపల్లి హరీష్ (28) ద్విచక్ర వాహనంపై వెళ్తూ హనుమంతువాక నుండి సింహాచలం వెళ్తున్న మినీ లారీ (వ్యాన్ ) ను అతివేగంగా ఎదురుగా వెళ్లి ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాల పాలై మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం చూసిన వాహనదారులు, స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఆరిలోవ పోలీసులు ఘటనా



స్థలానికి చేరుకొని మృతి చెందిన ఇద్దరు వ్యక్తుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కే జి హెచ్ ఆస్పత్రికి తరలించారు. ఈ కేసు సీఐ హెచ్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి ఎస్సై వై కృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.



# ఆనందపురంలో 'మన డబ్బులు - మన లెక్కలు' యాప్ శిక్షణ



ఆనందపురం,సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :ఆనందపురం మండల సమైక్య కార్యాలయంలో మంగళవారం మన డబ్బులు – మన లెక్కలుయాప్ పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు పాల్గొని, తమ లెక్కల నిర్వహణపై అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ డిపిఎం వైదేహి పాల్గొని మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా ప్రతి సంఘం తమ పొదుపులు, అప్పులు, రుణాలు, లావాదేవీలు సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా రియల్ టైమ్ రికార్డులు పొందగలుగుతారని, దీనివలన పారదర్శకత పెరిగి, సభ్యులకు భవిష్యత్తులో రుణ సదుపాయాలు పొందేందుకు సులభతరం అవుతుందని వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో డి పి ఎం వైదేహి ఏపిఎం కె.ఎస్తేరు రాణి , సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఐడియాతో రండి.. పారిశ్రామికవేత్తగా వెళ్లండి




**●దేశంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలే కీలకం ● నూతన పారిశ్రామికవేత్తలుగా యుతను తీర్చిదిద్దడమే 'గేమ్' లక్ష్యం ● 2030 నాటికి 50 మిలియన్ల కొత్త ఉద్యోగాల సృష్టే లక్ష్యం**

**మేజర్ న్యూస్ సిటీ బ్యూరో :** దేశంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలే కీలకమని, యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే గ్లోబల్ అలయన్స్ ఫర్ మాస్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (గేమ్) పనిచేస్తోందని గేమ్ సహ వ్యవస్థాపకుడు పి.మధన్ పేర్కొన్నారు. మంగళవారంది డెక్ భవనంలో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో మాస్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఉద్యమాన్ని వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా నగరంలోనే కాకుండా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కూడా యువత, మహిళలను సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించడానికి గేమ్ ఒక వేదికగా నిలుస్తోందన్నారు. 2030 నాటికి 50 మిలియన్ల కొత్త ఉద్యోగాల సృష్టే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధికి సరైన ఆలోచన, స్థానిక పరిస్థితుల సహకారం, సులభతరమైన ప్రభుత్వ పాలసీలు, విధానాలు కీలకమని వివరించారు. వీటన్నింటిపై దేశంలో అనేక రాష్ట్రాల్లో గేమ్ పనిచేస్తూ నూతన పారిశ్రామికవేత్తలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు. అన్ని రంగాల పారిశ్రామికవేత్తలను ఒక తాటిపైకి తీసుకొచ్చి వారి ద్వారా ఔత్సాహికులకు పారిశ్రామిక, వ్యాపార మెళకువలు, మార్కెటింగ్, టెక్నాలజీ ఇలా అన్నింట్లోను ఉచితంగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే నాగాలాండ్, నాగ్‌పూర్‌లో ఈ ప్రోగ్రాంను ప్రారంభించామని, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలోనే డిస్ట్రిక్ట్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ మిషన్‌ను ప్రారంభించామన్నారు. ఏ%-%హబ్ సీఈఓ రవి ఈశ్వరపు మాట్లాడుతూ ఆర్‌టీఐహెచ్ ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు.. ఇలా ఆరు జిల్లాల్లో యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ప్రధానంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కూడా ఉన్న వనరులను వినియోగించుకుంటూ పారిశ్రామికవేత్తలుగా అక్కడి యువతను ప్రోత్సహించాలన్న ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఆర్‌టీఐహెచ్, గేమ్ సంయుక్త ఆధ్వర్యంలో స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు భారీ పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన మెళకువలు, మార్కెటింగ్ అవకాశాలు, సాంకేతికత అన్నింట్లోను పూర్తి సహాయ సహకాలు అందిస్తాయని స్పష్టం చేశారు. ప్రధానంగా దివాళా, నష్టాల్లో ఉన్న పరిశ్రమలను సైతం లాభాల బాటలోకి వెళ్లేలా చేయూత అందిస్తాయన్నారు. విశాఖలో ఈ కార్యక్రమాన్ని ఒక పైలెట్ ప్రాజెక్ట్‌గా చేపట్టగా.. భవిష్యత్తులో రాష్ట్రంలో అన్ని చోట్ల ఈ కార్యక్రమాన్ని చేపడుతామని తెల్చి చెప్పారు. కన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రప్రెన్యూర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షురాలు యార్లగడ్డ గీతా శ్రీకాంత్ మాట్లాడుతూ ఔత్సాహికులు ఎవరైనా ఒక ఐడియాతో గేమ్‌కు వస్తే.. ఒక పారిశ్రామికవేత్తగా బ్రాండింగ్‌తో వెళ్లేంత వరకు గేమ్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. అన్ని రంగాల పారిశ్రామిక దిగ్గజాలను ఒక తాటిపైకి తీసుకొచ్చి నూతన పారిశ్రామికవేత్తలకు, స్టార్టప్‌లకు అవసరమైన చేయూత అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గేమ్ కు క్లస్టర్ డెవలప్మెంట్ ఇనిషియేటివ్ టెక్నికల్ పార్టనర్ గా వ్యవహరిస్తుంది. ఈ సమావేశంలో నేటివ్ అరకు కాఫీ అధినేత రామ్‌కుమార్ వర్మ, గేమ్ ప్రతినిధి కేతుల్ తదితరులు పాల్గొన్నారు.

## తర్లువాడలో ప్రకృతి వ్యవసాయ మోడల్స్ ను పరిశీలించిన ఉత్తరప్రదేశ్ రైతులు



**ఆనందపురం సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ :** ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ మోడల్స్ ను చూడటానికి ఉత్తరప్రదేశ్‌కు చెందిన రైతులు, అలాగే నేషనల్ రిసోర్సెస్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు పి. తరుణ్ ఆదిత్య, శ్రీను గ్రామాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంపాక్ట్ బ్లాక్‌లో సాగు చేస్తున్న వివిధ పద్ధతులను పరిశీలించారు. మోడల్ మేకర్ రామారావు ఏ-గ్రేడ్ మోడల్‌లో వేర్వేరు పంటలు, వాటి ద్వారా లభించే ఆదాయం గురించి వివరించారు. అనంతరం కర్రీ రాంబాబు పొలంలో అమలు చేస్తున్న పిఎండి ఎస్ మరియు లైవ్ మల్చింగ్ పద్ధతులను రైతులకు వివరించారు. తరువాత ఎన్ఎఫ్ఏ- హెచ్ఆర్ బి. శ్రీనివాస చక్రవర్తి పొలంలో సాగు చేస్తున్న ఏటీఎం మోడల్ ను పరిశీలించిన రైతులు, ఈ విధానంలో ఎదురయ్యే సమస్యలు, లాభాలపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా ఏటీఎం మోడల్ ద్వారా 365 రోజులపాటు పలు పంటలు సాగు చేయడం వలన నిరంతర ఆదాయం వస్తుందని, పురుగు-తెగుళ్ల బెడద తగ్గుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి తర్లువాడ యూనిట్ ఇన్‌చార్జ్ రెల్లి పైడిరాజు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులు హాజరయ్యారు.

# నగరాభివృద్ధిపై దృష్టి సారించండి

**జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం,సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ :** నగరాభివృద్ధిపై దృష్టి కేంద్రీకరిం చాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ 4వ జోనల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 4వ జోన్ జోనల్ కార్యాలయంలో 4వ జోనల్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ అధికారులు విధుల పట్ల అంకిత భావంతో నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వహించాలని, నగరాభివృద్ధిపై,జీవీఎంసీ ఆర్థిక పరిపుష్టి పై దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. 4వ జోన్ పరిధిలో ఎన్ని అభివృద్ధి పనులు మంజూరయ్యాయని, పనులు ఏ ఏ స్థాయిలో ఉన్నాయని ఇంజనీరింగ్ అధికారులను ఆరా తీశారు. మంజూరైన పనులు నిర్ణీత సమయంలో సంబంధిత కాంట్రాక్టర్ చే ఆరంభించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మంజూరైన పనులు ప్రారంభించని గుత్తేదారులకు నోటీసులు జారీ చేసి వారి ధరావత సొమ్మును జీవీఎంసీ కి జమ చేయాలన్నారు. అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించకుండా ఇంజనీర్లు పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు. ప్రజలకు అందించు తాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని అలాగే డ్రైన్లలో నీటి పైపులైన్లు లీకులు లేకుండా నిత్యం పర్యవేక్షణ జరపాలని, నీటి నాణ్యతను నిత్యం పరీక్షించాలన్నారు. విద్యుత్ దీపాల నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని, అండర్ గ్రౌండ్ ఎలక్ట్రికల్ కేబుల్ పనులు, సోలార్, విద్యుత్ స్తంభాల ఏర్పాటు లపై కమిషనర్ సమీక్షించారు. జోన్ పరిధిలో ఎన్ని అనధికార కట్టడాలు గుర్తించారని వాటిపై తీసుకున్న చర్యలపై ఆరా తీస్తూ అనధికార నిర్మాణాలు ఉంటే వాటికి ఆక్యుపెన్సి సర్టిఫికేట్ జారీ చేయరాదని, అలా కాకుండా నిర్లక్ష్యం వహించి ఆక్యుపెన్సి సర్టిఫికేట్ జారీ చేసే అధికారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. జోన్ పరిధిలోని ఖాళీ స్థలాలపై ఆరా తీస్తూ వాటి పరిరక్షణకు కృషి చేయాలని, రోడ్డు విస్తరణ పనులు ఉంటే వాటిని వెంటనే మొదలుపెట్టేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడును ఆదేశించారు. ప్లాన్ మంజూరుకు సంబంధించిన దరఖాస్తును రెండు రోజుల కంటే ఎక్కువ కాలం తమ లాగిన్ లో ఉంచకుండా పై అధికారులకు పంపించాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఝాన్సీ లక్ష్మిని కమిషనర్ ఆదేశించారు. ఆస్తి పన్ను, నీటి చార్జీలు, అద్దెలు, ఆశీలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆస్తి పన్నులు మొదలైనవి శత శాతం వసూలు చేయాలని రెవిన్యూ అధికారులను కమిషనర్ ఆదేశించారు. పన్నులు వసూలు చాలా మందకొడిగా కొనసాగుతున్నాయని, రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెవిన్యూ అధికారులు నిత్యం వార్డులలో పర్యటిస్తూ కొత్తగా చేయవలసిన ఆస్తి అసెస్మెంట్ లు, నీటి చార్జీలు వేసేందుకు కార్యచరణ చేపట్టాలని ఆదేశించారు. ఆస్తిపన్ను బకాయిలు చెల్లించని ఆస్తులను దత్త చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. రాత్రి పారిశుధ్య పనుల నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలని కమిషనర్ ప్రజా ఆరోగ్య అధికారులకు ఆదేశించారు. జోనల్ పరిధిలో వ్యర్థాలు అధికంగా ఉండే ప్రదేశాలను గుర్తించి వ్యర్థాలు పడవేయకుండా ప్రజల్లో అవగాహన పెంపొందించి, ఇంటింటికి వచ్చే క్లాప్ వాహనానికి వ్యర్థాలు ప్రజలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వార్డు సానిటరీ సెక్రటరీ లు నిత్యం ఉదయాన్నే వార్డుల్లో పర్యటిస్తూ పారిశుధ్య కార్మికుల హాజరును పరిశీలించాలన్నారు. ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణను పరిశీలిస్తూ రోజుకు ఒక క్లాప్ వాహనంతో సెక్రెటరీ లు పర్యవేక్షించాలన్నారు. ప్రతి వ్యాపారస్తుని వద్ద డస్ట్ బిన్లు తప్పనిసరిగా ఉండాలని అలా కాకుండా వ్యర్థాలు బహిరంగంగా పడవేసిన వారిపై జరిమానాలను విధించాలన్నారు. పశువులు, వీధి కుక్కలు, పందులు నియంత్రణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టి వాటి నియంత్రణకు కృషి చేయాలని, వర్షాలు పడుతున్నందున వర్షపు నీరు నిలవ లేకుండా చూడాలని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాపించకుండా దోమల నియంత్రణకు ఫాగింగ్, స్ప్రేయింగ్ నిత్యం చేపట్టాలని ఆదేశిస్తూ ప్రస్తుతం జోనల్ పరిధిలో ఎన్ని ఫాగింగ్ మిషన్లు, ఎంతమంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని కమిషనర్ ఆరా తీశారు. ఈ సమీక్షలో కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీధర్, మురళీకృష్ణ, నర్సింగరావు, ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ కృష్ణంరాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు వెంకటేశ్వరరావు, శ్రీరామ్మూర్తి ,అన్నమ నాయుడు, అసిస్టెంట్ ఇంజనీర్ విల్సన్, వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## 39వార్డులో క్యాన్సర్ పేషెంట్‌కి వాసుపల్లి రూ.10,000 సాయం



**విశాఖపట్నం,సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ :** క్యాన్సర్ తో బాధపడుతున్న ముస్లిం కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ చేయూతనందించారు. దక్షిణ నియోజకవర్గ 39 వ వార్డు కి చెందిన క్యాన్సర్ పేషంట్ మహమ్మద్ రహమతుల్లా కి మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. 39వ వార్డు అధ్యక్షుడు ముజీ బుఖాన్ ద్వారా విషయం తెలుసుకుని వాసుపల్లి గణేష్ కుమార్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. తాను అందిస్తున్న ఆర్థిక సహాయ కార్యక్రమాల్లో భాగంగా రహంతుల్లా కి ఆర్థిక సహాయం అందజేసినట్టు చెప్పారు. అలాగే మహమ్మద్ రహమతుల్లా కి ధైర్యం చెప్పారు. అనారోగ్యానికి కారణమైన వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మందుల కన్నా మనోధైర్యంతో క్యాన్సర్ను జయించవచ్చునని వాసుపల్లి ధైర్యం చెప్పారు . మెడికల్ పరంగా ఎటువంటి సహాయం కావాలన్నా తనని నేరుగా సంప్రదించాలని వాసుపల్లి ఆయన కుటుంబ సభ్యులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో 39వ వార్డ్ ప్రెసిడెంట్ ముజుబ్ ఖాన్,జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్,సౌత్ మినర్టీ ప్రెసిడెంట్ బాబ్జి, సత్య, మాధురి, బుజ్జి, నూకరత్నం, సలీం, ప్రసాద్, వెంకటి, శ్రీను, వెంకటి తదితరులు పాల్గొన్నారు.




## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం రాగోలు జెమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఉచిత మెగా వైద్య శిబిరంలో కంటి తనిఖీలతో పాటు, సాధారణ కేసులతోపాటు, గుండె వ్యాధికి సంబంధించి తనిఖీ నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో కొత్తపల్లి గ్రామంతో పాటు పెద్దింపేట తదితర గ్రామాలకు చెందిన వారికి తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులను అందజేశారు. ఈకార్యక్రమంలో రాగోలు జెమ్స్ హాస్పిటల్ ఏరియా మేనేజర్ పి రాజేశ్వరరావు, పి ఆర్ ఓ అరసాడ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు ఆసరాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

**అన్నదాత పోరు కార్యక్రమంతో దద్దరిల్లిన పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం**

**జిల్లా పార్టీ అధ్యక్షులు పరీక్షిత్ రాజు, మాజీ ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర, మాజీ ఎమ్మెల్యేజోగారావులసారధ్యంలోవినతిపత్రం అందజేత**








**పార్వతీపురం, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోరైతన్నలకు ఎరువులు అందించడం లో కూటమి ప్రభుత్వం విఫలం అయ్యిందని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావుల అన్నారు. జోగారావు సారధ్యంలో వందలాది మంది రైతులతో కలిసి అన్నదాత పోరు కార్యక్రమం వైయస్సార్ విగ్రహం వద్దనుంచి శాంతియుత ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకుని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావుల మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కోసం, ఎరువుల కోసం రైతులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే చంద్రబాబు ప్రభుత్వం మొద్దునిద్రపోతోంది. ఆ సమస్యలను రైతులతో కలిసి అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి వై ఎస్ ఆర్ సి పి ఆధ్వర్యంలో 9న రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీఓలకు వినతిపత్రాలిచ్చే కార్యక్రమం చేపట్టాం అన్నారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇద్దరూ కూడా రాష్ట్రంలో ఎరువుల కొరతలేదని, గతంలో కన్నా ఎక్కువే ఇచ్చామని చెప్తున్నారు. గతంలో కన్నా యూరియా సహా ఎరువులు ఇస్తే.... రైతులకు ఎందుకు దొరకడంలేదన్నారు. రైతులకు ఎరువులు అందించడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారు. యూరియా బస్తాలు బస్తాలుగా బ్లాక్ మార్కెట్ కు తరలి పోతుంటే కళ్లు మూసుకున్నారు. ఎరువులు దొరక్క రైతు పంటను పాడు చేసుకోవాల్సిన దుస్థితి రావడం... చంద్రబాబు పాలనలో జరిగిన ఘోర వైఫల్యం. చంద్రబాబుకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు. మరోవైపు పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు లబోదిబో మంటున్నారు. వరుసగా పంటల ధరలు పతనమవుతున్నా ఈ రెండేళ్లలో వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్క జొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు, ఉల్లి ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా. చిత్తశుద్ధితో ఏరోజూ రైతును మీ ప్రభుత్వం ఆదుకోలేదన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యూరియా సహా ఎరువుల కొరత లేకుండా చూడాలి. రైతుల చెంతకే వాటిని చేర్చాలి. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలి. ఎరువులను పక్కదోవ పట్టలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. సహా పంటలకు గిట్టుబాటు ధర అందించాలి. ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపజేయాలి. వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలి అని వారు మీడియా ముఖంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైఎస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీస్వరి, ఎంపీపీలు మజ్జి శోభారాణి, జడ్పీటీసీలు అలజంగి రవికుమార్, మామిడి బాబ్జీ, పట్టణ మండలాల పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పాలవలస మురళీకృష్ణ, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిలు పోల సత్యనారాయణ, తప్పిటా ప్రసాద్, అధికార ప్రతినిధి మువ్వల సత్యం నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ విభాగం అధ్యక్షుడు రంగుముద్రి గణపతిరావు, జిల్లా పార్టీ ప్రతినిధులు, వివిధ నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు కృషి చేయాలి

**– ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**




**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 9,(మేజర్ న్యూస్) :** ప్రభుత్వ ఆసుపత్రులకు వివిధ రకాల వ్యాధులతో వస్తున్న రోగులకు మెరుగైన సేవలు అందించాలని కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం జియ్యమ్మవలస మండలం, చినమేరంగి సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్ పర్సన్ హోదాలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. నిరంతరం ఆసుపత్రిలో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. పాము కాటు, మలేరియా, డెంగీ వ్యాధులకు సంబంధించి మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆసుపత్రికి ప్రహరీ, పోస్టుమార్టం రూము , ఆసుపత్రి ఆవరణంలో విద్యుత్తు దీపాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఎమ్మెల్యేకు ఆసుపత్రిక కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ నాగభూషణరావు, జియమ్మవలస ఎంపిపి బొంగు సురేష్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామకృష్ణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మక్కువలో వైసిపి నాయకులు గృహనిర్బంధం

**పోరుబాట కార్యక్రమానికి వెళ్లకుండా నిలువరించిన పోలీసులు**

**"మావుడి" సోదర్లుతో సహా కార్యకర్తలు హౌస్ అరెస్ట్**



**మక్కువ, సెప్టెంబర్ 9(మేజర్ న్యూస్) :** రైతులకు కావలసిన యూరియాతో సహా ఇతర ఎరువులు సక్రమంగా అందించినందుకు ప్రభుత్వ తీరుకు నిరసనగా వైసిపి శ్రేణులు మంగళవారం ఆయా జిల్లా కేంద్రాల్లో పోరుబాట కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ మండలానికి చెందిన వైసిపి నాయకులు మావుడి రంగునాయుడు, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి మావుడి శ్రీనువాసరావులతో పాటు మండల వైసిపి శ్రేణులను పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో తలపెట్టిన పోరుబాట కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు గృహ నిర్బంధం చేశారు. కూటమి ప్రభుత్వం రైతులు కావలసిన యూరియాతోపాటు ఇతర ఎరువులు సక్రంగా అందించకపోవడంతో అన్నదాత ఆక్రందనతో రోడ్డెక్కాడు. ఎన్నడు లేని ఎరువుల కొరతకు ప్రభుత్వ తీరే ప్రధాన కారణంగా బావిస్తూ, ఇందుకు నిరసనగా వైసిపి శ్రేణులు మంగళవారంనాడు జిల్లా కేంద్రంలో గల ఆర్థివోలకు వినతి పత్రము అందించి , రైతులకు అండగా నిలబడి పోరుబాట కార్యక్రమం తలపెట్టారు. ఈ నేపథ్యంలో కార్యక్రమానికి బయలుదేరుతున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మావుడి శ్రీనువాసరావు తో పాటు ఆయన సోదరుడు మండల వైసీపీ అధ్యక్షులు మావుడి రంగునాయుడు తదితర మండల వైసీపీ శ్రేణులను మక్కువలో వారి స్వగృహంలో పోలీసులు హౌస్ అరెస్టు చేసి గృహ నిర్బంధం చేశారు. రైతులకు ఎన్నడూ లేని విధంగా ఎరువుల కొరత సృష్టించి రైతులను రోడ్డుపాలు చేశారని , వారు సందర్భంగా విమర్శించారు. రైతులకు కావలసిన యూరియా సక్రంగా అందించలేని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ రైతులకు ఎరువుల కష్టాలు తప్పడం లేదని ఈ సందర్భంగా రాష్ట్ర వైసిపి ప్రధాన కార్యదర్శి , పార్వతీపురం, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు మావుడి శ్రీనువాసరావు, మండల వైసిపి అధ్యక్షులు మావుడి తదితరులు విమర్శించారు.

## రైతులకు యూరియా అందించాలంటూ వైసీపీ నిరసన

**తోటపల్లి ఎడమ కాలువ అధునీకరణపై స్పష్టత ఇవ్వండి**

**ఏవోకు వినతి పత్రం అందించిన వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేలు**



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా తక్షణమే అందించాలంటూ వైసీపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. మంగళవారం వైసీపీ ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ స్వగృహం నుంచి మాజీ డిప్యూటీ సిఎం పుష్పశ్రీ వాణి, మాజీ ఎమ్మెల్యే కళావతిలు వైసీపీ శ్రేణులతో ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయం ఏవో సావిత్రమ్మకు యూరియా కొరతతోపాటు, తోటపల్లి ఎడమ కాలువ అధునీకరణపై స్పష్టత ఇవ్వాలంటూ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ దివంగత నేత పాలవలస రాజశేఖరం పోరాటం ఫలితంగా ఎడమ కాలువ అధునీకరణకు నిధులు సాధించామన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా మొండి చేయి చూపిస్తోందని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రాష్ట్రమంతా యూరియా కొరతతో రైతులు రోడ్డెక్కితున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు దైవాదీనం అవస్థలు ఉచితమని ఎద్దేవా చేశారు. యూరియా కొరత సృష్టించి వ్యాపారులు ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. భవిష్యత్‌లో తోటపల్లి కాలువ అధునీకరణపై స్పష్టత ఇచ్చి, నిధులు ఇవ్వక పోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ, కురుపాం వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, అభ్యుదయ రైతు కండాపు ప్రసాదరావు, పాలకొండ వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు వెలమల మన్మధరావు, కౌన్సిలర్లు బాబీ, పాలకొండ వైస్ ఎంపీపీ కణపాక సూర్యప్రకాషరావు, కోట అజయ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# చెరువు కాదు... కలెక్టరేట్



**విజయనగరం, సెప్టెంబరు 09, మేజర్ న్యూస్ :** ఈ చిత్రంలో కనిపిస్తున్నది చెరువు కాదు. కలెక్టరేట్ లో వర్షపు నీరు. ఇదేమిటి ఇంత నీరు ఉందని ఆశ్చర్య పోకండి. గత కొన్ని నెలలుగా ఇది ఇక్కడ సాధారణమే. సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేక నీరు బయటకు పోవడం లేదు. సువిశాలమైన స్థలంలో మూడు దశాబ్దాల క్రితం కలెక్టరేట్ నిర్మాణం జరిగింది. అప్పట్లో అన్ని వైపుల డౌన్ ప్రదేశం ఉండడంతో నీరు రోడ్డు పైకి పోయేది. తర్వాత కాలంలో రోడ్లు ఎత్తు కావడంతో నీరు లోపల ఉండిపోయేది. చుట్టూ ఇంకుడు గుంతలు ఉండడంతో వర్షం తగ్గిన కొద్దిసేపటికి నీరు ఇంకిపోయేది. అవి కూడా కప్పాడిపోవడంతో లోపల ఉండిపోతుంది. ఇప్పుడు గత కొన్ని రోజులుగా నిరంతరం నీరు నిలిచి ఉండిపోవడంతో ముఖద్వారానికి ఎడమ వైపు చెరువును తలపిస్తోంది. అధికారులు పట్టించుకోవడంతో ఉద్యోగులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నీరు ప్రవహించే మార్గం చూడాలని కోరుతున్నారు.

## చింతాడ గ్రామంలో పొలం పిలుస్తుంది



**బొబ్బిలి, సెప్టెంబర్ 09: మేజర్ న్యూస్ :** మండలంలోని చింతాడ గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రస్తుతం వ్యవసాయ పంటలపై ఉన్న సమస్యలను క్షుణ్ణంగా చర్చించి ప్రస్తుతం ప్రధానంగా వరి పంటలో ముఖ్యంగా సంపద వంటి రకాలలో పొడ తెగులు అక్కడక్కడ కనిపిస్తున్న వలన దానికి హెక్సా కొనజోల్ అనే మందును ఎకరానికి 500 ఎంఎల్ఏ చెప్పిన పిచికారి చేయాలని సూచించారు. అలాగే రెండవ దఫా యూరియా వాడకం ప్రత్యామ్నాయంగా నానో యూరియాని విధిగా ఎకరానికి 500 ఎంఎల్ఏ చొప్పున పిచికారి చేసుకున్నచో రెండోదప నత్రజని ఇరుగును అందించడంలో ప్రధాన భూమిక పోషిస్తాదని కాబట్టి రైతులు తప్పకుండా యూరియా కింద నానో యూరియాని వాడవల్సిందిగా రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి వెంకటరత్నం గ్రామ పెద్దలు గ్రామ వ్యవసాయ సహాయకురాలు సుస్మిత పాల్గొన్నారు.

# రైతులకు నానో యూరియా వాడకం పైన అవగాహన

**– పాములవలసలో వ్యవసాయ అధికారి రైతులకు శిక్షణ**




**తెర్లాం సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ :** పంటల దిగుబడిని నాశనం చేసే నానో యూరియా అధికంగా వాడకం పైన మండల వ్యవసాయ అధికారి బొత్స శ్రీనివాసరావు రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం పాములవలస గ్రామంలో రచ్చబండ దగ్గర రైతులకు పొలం పిలుస్తోందిరా. అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా తోపాటు అధిక ఎరువులు పురుగుల మందులు వాడకం వలన వరితోపాటు అన్ని రకాల పంటలు దిగుబడి తగ్గిపోతాయని తద్వారా రైతులకు నష్టం ఏర్పడి ఆదాయం తగ్గిపోతుందని ఆయన అన్నారు. రైతులు ఎప్పుడూ కూడా సేంద్రియ ఎరువులనే అధికంగా వాడాలని దానివలన భూసారం పెరుగుతుందే తప్ప రైతుకి ఎలాంటి నష్టం జరగదని ఆయన అన్నారు .అదే విధంగా క్రిమిసంహారిక మందులు కూడా తగిన పరిమాణంలోనే వాటిని వాడాలని అధికంగా వాడితే దానివలన పంట నష్టం తో పాటు రైతులకు తీరని నష్టం జరుగుతుందని అన్నారు. అలాగే సాగు పద్ధతి సస్యరక్షణ యాజమాన్యం పద్ధతులపై పలు రకాల సూచనలు సలహాలు అందించారు. పంట వేసేటప్పుడు దానికి అనుగుణంగా సస్యరక్షణ తీసుకోవాలని మోతాదు మించి ఎరువులు వాడకూడదని మరల రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి అమరపు సురేష్ తో పాటు అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయికుమార్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపాల్‌ను సన్మానించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, సెప్టెంబర్ 09: మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గం, కోమటిపల్లి గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలి 2018 సంవత్సరంలో మంజూరైనది. ప్రిన్సిపాల్ శ్రీ గుణుపూర్ పురుషోది సారధ్యములో 2020బి2021 సంవత్సరం నుండి 2024బి2025 సంవత్సరం వరకు ప్రతి సంవత్సరము పదివతరగతిలో 100% ఉత్తీర్ణత సాధించడం, 2021బి2022 సంవత్సరంలో ఎం జె పి సొసైటీలో స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్ లో ప్రథమ స్థానము మరియు 2024-25 సంవత్సరంలో బీసీ సొసైటీలో 592 మార్కులతో ద్వితీయ స్థానం, 591 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. అదేవిధంగా మండలంలో 592 మార్కులతో ప్రథమ స్థానము, 2024బి2025 సంవత్సరములో స్పోర్ట్స్ ఎక్సెన్స్ అవార్డును జిల్లా స్థాయిలో సాధించారు. ఇప్పటివరకు 41 త్రిబుల్ ఐటీ సీట్లు వచ్చాయి.ఎం జె పి సొసైటీలో మంత్ర టీం వారు నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలోనూ ఈ పాఠశాల సిబ్బంది ఉత్సాహవంతంగా పాల్గొంటారు.ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు గాను 2024-2025 సంవత్సరంలో సూపర్ స్కూల్ అవార్డుకి కూడా ఎంపికైనది. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ శ్రీ గుణుపూరు పురుషోది ని మంగళవారం బొబ్బిలి కోటలో శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ గెంబలి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, కౌన్సిలర్ మరిపి తిరుపతిరావు పాల్గొన్నారు.

# హెూంగార్డు కుటుంబానికి 'చేయూత' : ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం, సెప్టెంబరు 09, మేజర్ న్యూస్ :** జిల్లా పోలీసుశాఖలో హెూంగార్డుగా పని చేసి, ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన హెూంగార్డు ఎం.వి.కృష్ణారావుకి 'చేయూత' ను అందించేందుకు హెూంగార్డు సిబ్బంది ప్రోగు చేసిన ఒక్క రోజు డ్యూటీ అలవెన్సు రూ.3,22,340/-ల చెక్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు లేదా అనారోగ్యంతో మరణించిన లేదా ఉద్యోగ విరమణ చేసిన హెూంగార్డు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొనేందుకు హెూంగార్డ్సు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఒక్క రోజు డ్యూటీ అలవెన్సు మొత్తాన్ని ప్రోగు చేసి, వారి కుటుంబాలకు "చేయూత" గా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్సు ఇన్చార్జ్ ఆర్ ఆర్.రమేష్ కుమార్, ఆఫీసు సూపరింటెండెంట్ టి.రామకృష్ణ మరియు పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటి పార్కుల కోసం భూములు గుర్తించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్**



**విజయనగరం, సెప్టెంబరు 09, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఐటి పార్కులను ఏర్పాటు చేసేందుకు అవసరమైన భూములను గుర్తించాలని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. రెవెన్యూ అధికారులతో తమ ఛాంబర్లో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. రాజాపులోవ నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు జాతీయ రహదారికి ఇరువైపులా 15 కిలోమీటర్ల పరిధిలో స్థలాలను గుర్తించాలని సూచించారు. ఒక్కో బ్లాకు కనీసం వంద ఎకరాలు ఉండేలా చూడాలన్నారు. ఇలా సుమారు 5000 ఎకరాలను గుర్తించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ భూములకు ప్రాధాన్యత ఇవ్వాలని, లేని పక్షంలో ప్రయివేటు భూములను గుర్తించాలని సూచించారు. ఈ భూములకు జాతీయ రహదారి నుంచి అప్రోచ్ రోడ్డు ఉండేలా చూడాలని చెప్పారు. ఇప్పటికే 754 ఎకరాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. భూములను గుర్తించే ప్రక్రియను యుద్ధప్రాతిపదికన నిర్వహించి, బుధవారం నాటికి నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇన్ఛార్జి జెసి ఎస్.శ్రీనివాసమూర్తి, కెఆర్ఆర్సి ఎస్డిసి మురళి, సర్వే ఎడి రమణమూర్తి, తాహసీల్దారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# పాత కొప్పెర్లలో కొనసాగుతున్న గణపతి ఉత్సవ కార్యక్రమాలు



**పూసపాటిరేగ, సెప్టెంబరు 09, మేజర్ న్యూస్ :** మండలంలోని కొప్పెర్ల పంచాయితీ శివారు గ్రామమైన పాత కొప్పెర్లలో గణేష్ ఉత్సవాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ఉత్సవ నిర్వహణ గాను కొప్పెర్ల వైకాపా నాయకుడు బావిశెట్టి నారాయణ రావు తన వంతు ఆర్థిక సాయం గా చందాల రూపంలో రూ.15 వేలు ఉత్సవ కమిటీ నిర్వాహకులకు మంగళవారం అందజేశారు. ఇప్పటికే కొప్పెర్ల పంచాయితీ మత్సవాన్ని పాలెం గ్రామంలో నిర్వహించిన గణపతి ఉత్సవ నిర్వహణ కు గాను అన్నదాన కార్యక్రమానికి తన వంతు ఆర్థిక సాయం గా లక్ష రూపాయలను అందించి దాతృత్వం చాటుకున్న నారాయణరావు తాజాగా పాత కుక్కర్లో నిర్వహించిన గణపతి ఉత్సవ నిర్వహణ గాను రూ.15 వేలు అందించి నారాయణరావు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లంకలపల్లి రాజారావు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## సాగునీటి సౌకర్యాలను మెరుగుపరచాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్**



**విజయనగరం, సెప్టెంబరు 09, మేజర్ న్యూస్ :** వ్యవసాయానికి నీటి సదుపాయాలను మెరుగు పరచాలని, భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. వివిధ ప్రాజెక్టుల ఇంజనీర్లు, ప్రభుత్వ శాఖల అధికారులతో తమ చాంబర్‌లో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కువ వ్యవసాయం చిన్నచిన్న చెరువులపైనే ఆధారపడి ఉందన్నారు. అందువల్ల చెరువులను మరమ్మతు, అభివృద్ధి చేసి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం చెరువులను సర్వే చేసి, వాటి అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. రోజుకు కనీసం 100 చొప్పున చెరువులను పరిశీలించి, వారం లోపల 800 చెరువుల అభివృద్ధికి ప్రాజెక్టు రిపోర్టులను సిద్ధం చేయాలని అన్నారు. ఆర్ ఆర్ ఆర్ పనులపై సమీక్షించారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో చెక్ డ్యామ్‌లు, ఫారమ్ పాండ్స్ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దీనికోసం త్వరగా అనుమతులు తీసుకొని పనులను మొదలు పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఈ ఆర్.అప్పారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ ఈ ఎస్.కవిత, ఇరిగేషన్ విజయనగరం డివిజన్ ఈఈ ఎన్‌వి రమణ, పార్వతీపురం ఈఈ డిఎస్.ప్రదీప్, డ్వామా పిడి శారదాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎల్‌ఆర్‌ఎస్‌పై అవగాహన

**– నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య**



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 9: మేజర్ న్యూస్ :** నగరంలో లేఅవుట్ క్రమబద్ధీకరణ విధానం (ఎల్ ఆర్ఎస్)పై ప్రజలలో అవగాహన కల్పించాలని లైసెన్సెడ్ లైసెన్స్ డ్ టెక్నికల్ పర్సన్స్ (ఎల్ టిపి) , ప్లానింగ్ సెక్రటరీలను నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనధికార లే అవుట్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన చేసినవారి ఎల్ ఆర్ఎస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. లే అవుట్ క్రమబద్ధీకరణ విధానానికి మరో రెండు నెలలు మాత్రమే గడువు ఉన్నందున, ఈలోగా ప్రతి ఒక్కరూ లేఅవుట్ క్రమబద్ధీకరణ చేసుకునే విధంగా చైతన్యం తీసుకురావాలన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. ఈ విషయంలో లైసెన్స్ డ్ టెక్నికల్ పర్సన్స్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రమణమూర్తి, టిపిఒ అప్పలరాజు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే జనసేన లక్ష్యం.. జనసేనలో 50 కుటుంబాలు చేరిక



**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** ప్రజాసంక్షేమం, పేదల అభ్యున్నతే జనసేన లక్ష్యమని రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి పాలవలస యశస్వి, జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. విజయనగరం 6 వ డివిజన్ నుండి 50 కుటుంబాలకు చెందిన వాళ్ళు పాలవలస యశస్వి, గురాన అయ్యలు సమక్షంలో మంగళవారం వైకాపా నుండి జనసేన పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలూరి శివ, కోట్ల అప్పలరాజు, పోదులపు సంతోష్, జమ్మూ హరికృష్ణ, పెనుమజ్జి కిషోర్ కుమార్, కోట్ల మోహన్, కెల్లా దిలీప్, కిలారి మోహన్, నడిపేన రాజేష్, పాలూరి కిరణ్ కుమార్, కోరాడ సంతోష్ కుమార్, కెల్లా ఈశ్వర్, కెల్లా భీష్మ, రౌతు రవీంద్ర తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పాలవలస యశస్వి, గురాన అయ్యలు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల పట్ల నిబద్ధత, నిజాయితీ, ప్రజాస్వామ్యంపై గౌరవం ఉన్నటువంటి పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో చాలా అరుదన్నారు. ఆయన నాయకత్వంలో పనిచేయడం అదృష్టమన్నారు. కూటమి ప్రభుత్వ పాలన చాలా బాగుందన్నారు. అనుభవజ్ఞుడైన సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నూతన ఆలోచనలతో ప్రజలు కోరికలు అనుగుణంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గత ఐదేళ్లలో ఎన్నో దారుణాలు చూసిన ప్రజలు నేడు కూటమి ప్రభుత్వం పాలనలో స్వేచ్ఛగా తమ సమస్యలను చెప్పుకుని పరిష్కరించుకోగలుగుతున్నారని అన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధికి బాటలు పడ్డాయని వెల్లడించారు. ఎన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్ శాఖ పని చేస్తోందని, అంతే కాకుండా రాష్ట్రంలో అవినీతి లేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. రూపాయి లంచం లేకుండా, సిఫార్సులు లేకుండా బదిలీలు జరిగాయని అన్నారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి అందరూ చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన జనసేన నేతలు రౌతు సతీష్, దువ్వురాము,పీతల లక్ష్మీ, చెల్లూరి ముత్యాలనాయుడు, బొబ్బది చంద్రునాయుడు , మోపాడ అనిల్,పతివాడ చంద్రశేఖర్, దాసరి యోగేష్ , డాక్టర్ మురళి, తురాల శ్రీనివాస్, పుప్పాల అప్పలరాజు, సైలాడ అనిల్, ఎంటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులంటే చంద్రబాబుకు చిన్నచూపు

**– రైతులకు వైసిపి అండగా ఉంటుంది – మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాజీ ఎమ్మెల్యేలు బడికొండ, కడుబండి**



**విజయనగరం, సెప్టెంబరు 09, మేజర్ న్యూస్ :** రైతుల ధర్నాతో విజయనగరం ఆర్డీవో కార్యాలయం దద్దరిల్లింది. రైతులు, రైతు సంఘాలతో వైఎస్సార్‌సీపీ మంగళవారం చేపట్టిన రైతు ధర్నా కార్యక్రమం విజయవంతమైంది. సకాలంలో ఎరువులు సరఫరా చేయాలని విజయనగరం పట్టణం లో ఆ పార్టీ నాయకులు , కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. విజయనగరం కలెక్టరేట్ సమీపంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం నుంచి కలెక్టరేట్ ఇన్ గేట్, అవుట్ గేట్ , కలెక్టర్ బంగ్లా మీదుగా విజయ నగరం ఆర్డీవో కార్యాలయానికి భారీగా ర్యాలీతో చేరుకున్నారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా ఉద్దేశించి మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ,మాజీ ఎమ్మెల్యేలు కడుబండి శ్రీనివాసరావు, బడుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయం దండగని అన్నారని గుర్తు చేశారు. రైతులంటే చంద్రబాబుకు చులకనని చిన్న చూపు అని విమర్శించారు .సకాలంలో ఎరువులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో గత ముఖ్యమంత్రి జగన్మోహన్ హయంలో ఆర్బికెల ద్వారా ఎరువులను సకాలంలో సరైనలు అందించే వారిని అన్నారు. రైతులను వెతుక్కుంటూ యూరియా అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దని కొనియాడారు. ప్రస్తుత ప్రభుత్వంలో రైతులు ఎరువుల కోసం బార్లు తీయాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. రైతులకు యూరియాను అందించకపోతే ప్రజా కోర్టులో నిలబడతామని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎరువులను సకాలంలో రైతులకు అందించాలని కోరారు లేదంటే ప్రతిపక్షంగా రైతుల తరఫున పోరాడి అండగా ఉంటామని చెప్పారు .అంతకు ముందు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విజయనగరం ఆర్డీవో డి కీర్తి కి అందించారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు శోభ స్వాతి రాణి, గొర్ల్, రవికుమార్ గొర్లె సరయు, ఈశ్వర్ కౌశిక్, సంగం రెడ్డి బంగారు నాయుడు, అశపు వేణు,కెల్ల త్రినాధరావు, మామిడి అప్పలనాయుడు, మోపాడ, కుమార్, మూడు నియోకవర్గాల నాయకులు పాల్గన్నారు.



## పలుపత్ర ద్రావణం తయారు పై రైతులకు అవగాహన



**బాడంగి, సెప్టెంబర్ 9 (మేజర్ న్యూస్) :** మండలంలోని గూడుపు వలస గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్యనారాయణ, రైతులు, మరియు ఐ సి ఆర్ పి లు కలిసి మంగళవారం సామూహికంగా 200 లీటర్ల పలుపత్ర ద్రావణం తయారు చేసి రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై.సత్యనారాయణ మాట్లాడుతూ, పలుపత్ర ద్రావణం వాడకం ద్వారా పంట దిగుబడులు పెరగడంతో పాటు వ్యయాలు తగ్గుతాయని తెలిపారు.రైతులు ఈ ద్రావణాన్ని వరి పొలాల్లో పిచికారి చేయడం ద్వారా పంటలకు పోషకాలు సమృద్ధిగా అందుతాయని, రసాయనాలపై ఆధారపడకుండా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పి విశ్వనాథరాజు, పి. బాలరాజు పాల్గొని మార్గ దర్శకాలు అందించారు. స్థానిక రైతులు కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

## నానో యూరియా వినియోగంతో అధిక దిగుబడులు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** నానో యూరియా వినియోగిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని మండల వ్యవసాయ అధికారి పి శ్రీలక్ష్మి సూచించారు. మండలంలోని కొండ వెలగాడ గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగిస్తే ఉత్పాదకత పెరగడంతో పాటు ఖర్చులు తగ్గి నేల సారవంతమవుతుందని చెప్పారు. మండలంలో ప్రయివేటు డీలర్లు ఒక నెలలో ఆధార్ నెంబరు ప్రకారం ఐఎఫ్ ఎంఎస్ లో 5 బస్తాలు కంటే ఎక్కువ పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ లాగిన్ కి వెళితే సదరు డీలర్ లైసెన్స్ సస్పెండ్ చేయడానికి సిఫారుసు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఇఓ రమేష్, విఎఎ యామిని పాల్గొన్నారు.



# మా బస్టాప్ ఎక్కడ...?

- అసంపూర్తిగా నిలిచిపోయిన ఫ్లైఓవర్ మెట్లు
- పైన స్టాప్ లేక.. క్రింద నుండి వాహనాలు రాక
- ఆగని ఆర్టీసీ బస్సులు!
- పెదమానాపురం గ్రామస్తులు అవస్థలు

**దత్తిరాజేరు( మేజర్ న్యూస్) :** విజయనగరం జిల్లాలో గత 13 ఏళ్లగా నిర్మాణం చేపడుతున్న ఫ్లైఓవర్ పనులు ఎట్టకేలకు చివర స్థాయికి చేరుకున్నాయి. ఇటీవల వర్షాల కారణంగా పెదమానాపురం రైల్వే గేట్ కి ఇరువైపులా అతి దారుణంగా భారీ గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఫ్లై ఓవర్ పూర్తిస్థాయిలో పనులు చేపట్టకపోయినప్పటికీ, ప్రయాణికులు అవస్థలు పడుతున్న నేపథ్యంలో కొంతవరకు పనులు చేపడుతుండగానే అధికారుల ఆదేశాల మేరకు ఫ్లై ఓవర్ పై నుండి వాహనాలు నడిపేందుకు అవకాశం కల్పించడంతో, అంతరాష్ట్ర, జిల్లా వాసుల ప్రయాణికులకు వాహన చోదకులకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ, స్థానిక పెదమానాపురం వాసులకు ఇప్పుడే అసలైన కష్టాలు మొదలయ్యాయి. స్థానికులు ప్రయాణం కొరకు బస్సు ఎక్కేందుకు ఒకవైపు పోలీస్ స్టేషన్ వద్దకు, మరోవైపు కళ్యాణ మండపం వద్దకు వెళ్లాల్సి వస్తుంది, ఒకవేళ వెళ్లి,ప్రయాణికులు వేచిఉన్నప్పటికీ బస్సులు ఆపడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు సమయానికి కళాశాలకు వెళ్లలేక పోతున్నామని, వృద్ధులు గంటల తరబడి రోడ్లమీద వేచి ఉండాల్సి వస్తుందని, రాత్రి వేళలో ప్రయాణం మరింత భయంకరంగా ఉంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు రైల్వే గేట్ సమస్య, మరోవైపు గుంతలు కారణంగా కింద నుండి కనీసం ఒక వాహనం కూడా రాకపోవడంతో ప్రయాణ కష్టాలు స్థానికులను వేధిస్తున్నాయి. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి, పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులను క్రింద నుండి వచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని, బస్టాప్ ని ఏర్పాటు చేసి బస్సులు నిలుపుదలయ్యేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత : బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన



**రామభద్రపురం, సెప్టెంబరు 9 (మేజర్.న్యూస్) :** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. మండల పరిధిలోని బూసాయవలస కస్తూరిబా పాఠశాలలో మంగళవారం ఇంటర్ కళాశాల భవనాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పిల్లవాడు పాఠశాలలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో పాఠశాలలు, కళాశాలలకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు తేవడానికి %జు% విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. విద్యాతోనే అభివృద్ధి సాధ్యమని ప్రతీ ఒక్కరూ గుర్తించాలని అన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయ లు ప్రతీ ఏటా ఉత్తీర్ణతశాతం పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు, సర్వశిక్షా ఏపీసీ రామారావు, కస్తూరిభా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.దీపా, తహసీల్దార్ అజారఫీజాన్, ఎంపీడీవో రత్నం, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు, జిల్లా టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతిరావు, టీడీపీ మండల క్లస్టర్ ఇన్చార్జ్ గంట సాయి, తెలుగుదేశం పార్టీ నాయకుడు భవిరెడ్డి చంద్రా, వసంత %జీ%ల తిరుపతిరావు, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కావు రామారావు, రామభద్రపురం పీఏసీఎస్ డైరెక్టర్ బలరాము, వివిధ గ్రామాల తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

**గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక:**

గ్రామ పంచాయతీల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో మంగళవారం రూ.50 లక్షలతో మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బొబ్బిలి నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో బీటీ రోడ్లు, విధి కాలువలు, సిమెంట్ రోడ్ల నిర్మాణాలు విరివిగా మంజూరు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ తెంటు లక్ష్మంనాయుడు, సర్పంచ్ కోట వెంకటనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు నల్ల కుర్మారావు, పల్లా చంద్రరావు, సంగిరెడ్డి ప్రసాదరావు, మరిపి కృష్ణమూర్తి, గొర్లె శ్రీనివాసరావు, పెద్దింటి పైడివునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నానో' యూరియా వాడకంపై అవగాహన

**రామభద్రపురం, సెప్టెంబరు (మేజర్ న్యూస్)** నానో యూరియా వాడకం వల్ల రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.మధుసూదనరావు తెలి పారు. మండల పరిధిలోని సోంపురం గ్రామంలో మంగళవారం నానో యూరియాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానోయూరియా వాడకం వలన మె ఎక్కలు నేరుగా పీల్చుకుని అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉందని తెలిపారు. గుళికల రూపంలో యూరియా వాడడం వలన ఎక్కువ లాభాలు ఉన్నాయని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు పొందడంలో నానో యూరియా వాడడంలో ప్రతీ రైతు దృష్టి సారించాలని కోరారు. రసాయనిక ఎరువులు ఇష్టారాజ్యంగా వాడడం వల్ల రైతులకు అధిక ఖర్చులతోపాటు పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ



కార్యక్రమంలో వ్యవసాయాధికారి అమరా శివ, రైతు సేవా కేంద్రం సిబ్బంది వరలక్ష్మీ, దినేష్ పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి రూ. 5లక్షల ఆర్థిక సాయం



**రామభద్రపురం, సెప్టెంబరు 9 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని జనసేన కార్యకర్త కోడూరు షణ్ముఖరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కార్యకర్త కుటుంబానికి జన సేన అధినేత పవన్కళ్యాణ్ రూ.5 లక్షలు ఆర్థికసాయం అందించారు. మండల జన సేన నాయకుడు మహంతి ధనంజయ చేతులమీదుగా మంగళవారం చెక్కు ద్వారా మృతుని భార్య కోడూరు సంతోషి కుమారికి అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు ధనంజయ మాట్లాడుతూ కార్యకర్త కుటుంబానికి తాము ఎళ్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సేవ కోసం జనసేన కార్యకర్త షణ్ముఖరావు పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జన సేన కార్యకర్తలు మజ్జి సురేష్, ముల్లు గణపతి, సీమల సతీష్, పత్తిగుళ్ల శంకర్, షేక్ బాజ్జీ, పోలారావు, పతివాడ వాసుదేవరావు, హరి, శంబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నూతన విధానంతో రేషన్ సులభతరం

**- భోగాపురం సి.ఎస్.డి.టి మురళి**



**భోగాపురం, సెప్టెంబర్ 9: మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రైస్ కార్డ్‌లలో ఉండే క్యూ ఆర్ కోడ్ ద్వారా రేషన్ సులువుగా పొందే అవకాశం కల్పిస్తుందని సి.ఎస్.డి.టి మురళి తెలియజేశారు. మంగళవారం భోగాపురం తాసిల్దార్ కార్యాల యంలో పూసపాటిరేగ భోగాపురం మండలా లకు చెందిన 79 మంది రేషన్ డీలర్లకు కొత్త ఈ పోస్ మిషన్లను పంపిణీ చేశారు. వీటి ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి కార్డుదారులు రేషన్ ను పొందాలని తెలియజేశారు. ఈ విధానం ద్వారా రాష్ట్రమంతా రేషన్ పంపిణీ విధానం మరింత సులభతరం అవుతుందని సి ఎస్ డి టి చెప్పారు. రేషన్ పంపిణీలో ఎలాంటి అభియోగాలకు పాల్పడినా స్మార్ట్ రైస్ కార్డులో ఉండే టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే సమస్య పరిష్కరించేందుకు ఉన్నతాధికారులే చర్యలు తీసుకుంటారన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు బట్టలు బియ్యం అందజేసిన ఎంపీపీ గేదెల



**లక్క వరపు కోట, సెప్టెంబర్9 (మేజర్ న్యూస్) :** మండలం లోని మార్ల పల్లి గ్రామం లో శుక్రవారం వారం మధ్యాహ్నం ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూరిటీ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు వైయస్సార్సీపి పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ కోట మండల ఎంపీపీ గేదెల శ్రీనివాస రావు బాధిత కుటుంబాలకు 25 కేజీ ల బియ్యం బ్యాగ్ 4 జతల బట్టలు గ్రామ వైసీపీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అందజేశారు అలాగే విద్యా ర్థులకు పెన్ను లు పుస్తకాలు అందించారు.. ఈ కార్యక్రమం లో గ్రామ యువత మరియు వైసీపీ నాయకులు తో పాటు మండలం లో ఉన్న పలువురు వైస్సార్సీపీ నాయకులు నియోజకవర్గ సోషల్ మీడియా మరియు ఎంపీటీసీ ఎడ్ల కిషోర్ కుమార్, మండల యువజన అధ్యక్షులు తూర్పటి అప్పలరాజు,, రేగ ఎంపీటీసీ, బొడ్డు గణపతి, శ్రీను, పెద్దిరెడ్డి వెంకటేష్ మొదలగున వారు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దృతరాష్ట్రుని పాలన

**నల్లబజారులో ఎరువులు రోడ్లపై రైతులు... : జెడ్పి చైర్మన్**





**చీపురుపల్లి సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రైతుకి అందాల్సిన ఎరువులు నల్ల బజారుకి తరలిపోతుంటే ప్రభుత్వం దృతరాష్ట్రుని పాలన కొన సాగిస్తుందని వైసీపీ నాయకులు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు. అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా ఎరువుల పంపిణీ పై రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మంగళవారం వైసీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ రైతులతో నిర్వహించారు. ర్యాలీ పట్టణంలోని వైసీపీ కార్యాలయం నుండి వైసీపీ శ్రేణులు, రైతులు సంయుక్తంగా ఆర్డివో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుత సీజనకు అవసరమైన ఎరువులను రాష్ట్ర ప్రభుత్వం అందజేయకపోవడంతో రైతులు నష్టాలకు గురవుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ర్యాలీ నిర్వహించారు. డిఎస్పి రాఘవులు పర్యవేక్షణలో పోలీస్ బలగాలు భారీగా మోహరించి వైసీపీ శ్రేణులను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీస్ బలగాలు పార్టీ కార్యాలయంతో పాటు స్థానిక మూడు రోడ్ల కూడలి, వంశీ విష్ణు సినిమా హాల సమీపంలో కూడా వైసీపీ శ్రేణులు అడ్డుకోవడానికి ప్రయత్నించినప్పటికీ వైసీపీ శ్రేణులు, రైతులు దీటుగా పోలీసులు ఎదుర్కొనడంతో పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది . ఈ నేపథ్యంలో చీపురుపల్లి ఆర్డీవో కార్యాలయానికి వైసీపీ శ్రేణులు తరలి వెళ్లి వినతి పత్రాన్ని ఆర్డీవోకి అందజేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి, గరివిడి, గుర్ల, మెరకముడిదాం, రాజాం తదితర ప్రాంతాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులతో పాటు విజయనగరం పార్లమెంట్ వైస్సాసీపీ పరిశీలికలు కిల్లి సత్యనారాయణ, రాజాం నియోజకవర్గ సమన్వయకర్త తలే రాజేష్, వైస్సార్సీపీ నాయకులు కె. వి. సూర్యనారాయణ రాజు, జడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్ తదితరులు పాల్గొన్నారు.

### పాలవలస విక్రాంత్ బాబును సత్కరించిన
## పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధ రావు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ, పాతపట్నం నియోజకవర్గాలకు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంట్)గా పాలవలస విక్రాంత్ బాబును నియమించినందుకు, ఆయన స్వగృహంలో పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధ రావు పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కళావతి, కౌన్సిలర్ కోడెం విజయకుమార్, వైసీపీ నాయకులు వున్నారు.

## అన్నదాత పోరుకు తరలి వెళ్లిన వైసీపీ నాయకులు

- జడ్పీ వైస్ ఛైర్మన్ బాపూజీ నాయుడు,వైసీపీ అధ్యక్షులు అచ్యుతరావులు
- నాయకులు ఎల్లంనాయుడు, గౌరునాయుడు, శ్రీనివాసరావు
- ఎరువులు కొరతపై చేపట్టిన నిరసన కార్యక్రమం





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** ఎరువులు కొరతపై అన్న దాతకు అండగా నిలిచేందుకు మంగళవారం పార్వతీపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్ర మానికి మండలం నుంచి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త లు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈమేరకు ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు వైస్ ఛైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు,మండల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు తదితరుల ఆధ్వర్యంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అన్నదాత పోరు కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఎరువుల కొరతపై రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యం లో రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మరియు మాజీ ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అన్నదాతకు అండగా అన్నదాత పోరు కార్యక్రమ మును నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధముగా రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈనేప థ్యంలోనే పార్వతీపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమమును చేపట్టారు. ఈకార్యక్రమంలో మండలం నుంచి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెర్లి ఎల్లమునాయుడు, ముడిలి గౌరునాయుడు,అంబటి గౌరునా యుడు, శెట్టి శ్రీనివాసరావు, గంట తాతబాబునాయుడు, వాకాడ కురిమినాయుడు, బొబ్బిలి వెంకట దామోదరరావు, మర్రాపు కృష్ణ మూర్తి,గుంట్రెడ్డి చంద్రశేఖరరావు, ముడిలి శంకర్రావు తదితరులు అన్న దాత పోరు కార్యక్రమానికి తరలి వెళ్లారు.

# తోటపల్లి ఆధునీకరణ పనులు వేగవంతం చెయ్యాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** తోటపల్లి ఓల్డ్ బ్యారేజ్ ప్రాజెక్ట్ పాత కుడి మరియు ఎడమ కాలువల ఆధునికీ కరణ పనులు చేపట్టే అంశంలో ఈ ప్రాంత రైతాంగం ఎన్నాళ్లగానో ఎదురు చూస్తోందని, కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేయించి పనులు వేగవంతం చెయ్యాలని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే కళావతి అన్నారు. మంగళవారం వారు ఒక్క ప్రకటన విడుదల చేశారు. దివంగత నేత పాలవలస రాజశేఖరం 2009లో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి సమస్యను తెలియజేసి G.O.No.59, Dt: 23-05-2009 ద్వారా రూ.139.59 కోట్లతో ఆధునీకరణ పనులకు పరిపాలనామోదం తెచ్చారు. శంకుస్థాపన కూడా జరిగింది. కానీ రాష్ట్ర విభజన, ప్రభుత్వ మార్పుల కారణంగా పనులు కొనసాగలేదు అన్నారు. తదుపరి 2019లో ప్రభుత్వం బాధ్యతలు చేపట్టే సమయానికి కేవలం 9% పనులు మాత్రమే చేపట్టియుండగా వాటిని Category-D లో వేసి రద్దు చేయాలని ప్రతిపాదించారు ఆమోదనికి సిద్ధంగా ఉన్న సమయంలో రాజశేఖరం MLA లతో కలిసి ముఖ్యమంత్రిని కలుసుకుని, Category-D జాబితా నుండి తప్పించి పనులను పునఃప్రారంభం చేయించారు. ఆమోదం లభించి పెండింగ్ బిల్లులు సుమారు 23.60 కోట్లు రూపాయలు చెల్లించడంతో పనులు తిరిగి మొదలై 24% వరకు కొనసాగాయి. ఆ తర్వాత ఎన్నికల కారణంగా నిలిచిపోయాయి. 2024లో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత U.O.Note No.2569644 FMUOMISC/428/2024 FMU TR B Dt :27-09-2024 ప్రకారం 25% లోపు పనులన్నీ నిలిపివేయమని ఆదేశించారు. దాంతో ఈ ప్రాంతానికి జీవనాధారం అయిన తోటపల్లి ఆధునీకరణ మళ్లీ నిలిచిపోయింది. ఇటీవల జలవనరుల శాఖ G.O.Ms.No.44 Dt:18-07-2025 ద్వారా రాష్ట్రంలో 71 పనులు తిరిగి చేపట్టాలని నిర్ణయించినా, అందులో తోటపల్లి ఆధునీకరణ పని లేదు. అంతేకాదు Memo No.ICD 05 14022(45)/5/2025 :23-07-2025 ద్వారా ఈ పని రద్దు చేసి తుది నివేదిక ఇవ్వాలని కూడా ఆదేశించారు. దీనివల్ల కూటమి ప్రభుత్వ నాయకులు తోటపల్లి పనులపై పట్టుదల లేనట్టుగా స్పష్టమవుతోంది. ప్రస్తుతం ఈ పనులు రద్దు చేయబడడం వల్ల రైతాంగానికి కలిగే ప్రధాన నష్టాలు తోటపల్లి కుడి, ఎడమ ప్రధాన కాలువల హెడ్ షట్టర్లు పూర్తిగా శిధిలావస్థలో ఉన్నా మరమ్మతులు జర గడం లేదు. టెండర్ చర్యల పేరుతో పదే పదే వాయిదా వేస్తున్నారు. ఆధునికీకరణ పనులు రద్దు కావడంతో ఈ మరమ్మత్తులు జరగడే అసాధ్యం. ఎడమ ప్రధాన కాలువలో వట్టి గెడ్డ పై పెద్దబుడ్డిడి గ్రామం వద్ద గల వెల్ సైఫన్ స్థానంలో ఆక్వాడక్ట్ ప్రతిపాదించగా, పనులు రద్దు కావడంతో అమలు కాలేదు. ఈ సైఫన్ దెబ్బతిన్నట్లయితే వీరఘట్టం, పాలకొండ మండలాలకు నీటి సరఫరా నిలిచిపోతుంది. జంపరకోట గెడ్డపై మల్లివీడు గ్రామం వద్ద వెల్ సైఫన్, ఒనిగెడ్డ పై వోని గ్రామం వద్ద ఆక్యువాడక్ట్ పూర్తిగా శిధిలావస్థలో ఉన్నాయి. వీటి ఆధునికీకరణకు ఆమోదం ఉన్నప్పటికీ, పనులు ఆగిపోవడంతో మరింత ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది. ప్రధాన కాలువలలో మరియు బ్రాంచి కాలువల నందలి పూర్తి స్థాయిలో లైనింగ్ పనులు చేపట్టక పోవడంవలన శివారు ఆయకట్టు భూములకు సాగునీటి సరఫరా కావడం లేదు. పైన తెలిపిన అంశాల దృష్ట్యా "తోటపల్లి ఓల్డ్ బ్యారేజి కాలువల ఆధునికీకరణ పనులు"లి చేపట్టనట్లయితే, ఈ ప్రాజెక్ట్ పరిధిలోని సుమారు 64,000 ఎకరాలకు సాగునీటికి తీవ్ర సమస్య తలెత్తుతుంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాంతీయ రైతాంగ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం తక్షణమే అవసరమైన నిధులను మంజూరు చేసి, ఆధునికీకరణ పనులు వేగవంతంగా ప్రారంభించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలంగా డిమాండ్ చేస్తున్నది. అదేవిధం రానున్న వర్కింగ్ సీజన్‌లో ఈ పనులు ప్రారంభం కానట్లయితే, ఆయకట్టుదారులు మరియు రైతులతో కలిసి మా పార్టీ ఈ కూటమి ప్రభుత్వంపై మరింత ఉధృతమైన ఉద్యమాన్ని చేపట్టక తప్పదని స్పష్టంగా తెలియజేస్తున్నామన్నారు.

## ఇరిడి, లుంబేసు పంచాయతీల్లో యూరియా ఔట్ రీచ్ కార్యక్రమం నిర్వహణ

### రైతులు గుళికల రూపంలో యూరియా వాడితే నష్టం వాటిల్లితోంది : మండల ప్రత్యేక అధికారిని టి.కనకదుర్గ



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 9 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాలతో లుంబేసు,ఇరిడి పంచాయతీలో మంగళవారం "యూరియా అవుట్ రీచ్ " కార్యక్రమాన్ని నిర్వహించామని మండల ప్రత్యేక అధికారిని, ఐసిడిఎస్ జిల్లా పిడి టీ.కనకదుర్గ తెలిపారు. మంగళవారం ఆమె ఆ రెండు గ్రామాలలో పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు ముఖ్యంగా గుళికలు రూపం లో యూరియా వాడటం మూలంగా చాలా నష్టం జరుగుతుందనీ, బ్యాగ్స్ లలో యూరియా 50% మాత్రమే మొక్కలకు అందుతుందని, మిగతా 50% భూమిలో మిగిలిపోవటం జరుగుతుందన్నారు. లేదా గాలిలో ఆవిరి రూపంలో నష్టం పోవటం జరుగుతుందన్నారు. అదే నానో యూరియా ద్రవ రూపంలో ఉంటుందనీ, దీన్ని వాడటం మూలంగా డైరెక్ట్ గా ఆకుల పడి ఎలాంటి నష్టం లేకుండా మొక్కలు తీసుకొంటాయన్నారు. అలాగే ఒక ఎకరా వరి మడికి అర లీటర్ నానో యూరియా లీటర్ నీటికి 4 ఎం ల్ కలిపి సుమారు గా 12 ట్యాంక్ లు పిచికారీ చెయ్యాలని మరియు నానో యూరియాను సులభంగా పొలంకి తీసుకొని వెళ్లొచ్చున్నారు. మరియు పిచికారీ సులువుగా చెయ్యొచ్చుననీ, టైమ్ ఖర్చు ఆదా అవుతుంది, రైతులు అధిక మొత్తంలో యూరియా వాడటం మూలంగా అధికంగా చీడ పీడలు వ్యాపిస్తాయని, వరి 50 కేజీ ల యూరియా మాత్రమే మూడు దశలలో వెయ్యాలని తెలిపారు.

మండలంలో మొత్తం యూరియా రిక్విరెమెంట్ 685 మెట్రిక్ టన్నులు ఉండగా ఇప్పటి వరకు 403 మెట్రిక్ టన్నులు వచ్చిందని ఇంకా రానున్న రెండ్రోజుల్లో మరో 75 మెట్రిక్ టన్నులు దుడ్డుఖల్లు, గొరడ, ఆమిటీ, కేదారిపురం, కుక్కిడి, కొండవాడ రైతు సేవా కేంద్రాలకు యూరియా తెప్పిస్తామని, ఎవరైతే ఇంతవరకు యూరియా తీసుకోలేదో అలాంటి రైతులకు ముందుగా టోకెన్ రూపంలో యూరియా ఇవ్వాలని కోరారు. ఈ



కార్యక్రమం లో ఎంపీడీఓ త్రివిక్రమ రావు, మరియు తహసీల్దార్ ఎన్. శేఖరం,మండల వ్యవసాయ అధికారి పి.శంకర్రావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా మెరుగుదలకు చర్యలు : వాటర్ వర్క్స్ డీఈ నరసింహారెడ్డి

**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 9: మేజర్ న్యూస్ :** నగరంలో మంచినీటి సరఫరాను మరింత మెరుగుపర్చేందుకు కృషి చేస్తామని నగర పాలక సంస్థ డీఈ బి.నరసింహారెడ్డి తెలిపారు. జీవీఎంసీలో ఏఈ గా పని చేస్తున్న ఆయన పదోన్నతిపై విజయనగరం నగర పాలక సంస్థలో డీఈ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కమిషనర్ నల్లనయ్య ఆదేశాల మేరకు నగరంలో మంచినీటి సరఫరా మెరుగుదలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని తెలిపారు. ఇంజనీరింగ్ అధికారులు, పాలకవర్గ సభ్యులు సూచనలు సలహాలు తీసుకుని నగరంలో అన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సురక్షితమైన మంచినీటిని సరఫరా చేస్తామని నరసింహారెడ్డి చెప్పారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ ఉప విద్యాశాఖ అధికారి పర్రి కృష్ణమూర్తి మరియు పాలకొండ మండల విద్యాశాఖ అధికారి సోంబాబు మండల విద్యా కేంద్రంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత సంస్కృత ఉపాధ్యాయులు బౌరోతు శంకరరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు శంకర రావు మాస్టారు ను చేసిన సేవలను కొనియాడారు.

# ఉపాధిహామీలో చెరువుగట్లపై మొక్కలు పెంపకం

- రావుపల్లిలో మొక్కలు పరిశీలించిన సర్పంచ్ బొంతాడ మహేష్, ఏపీవో - ఉపాధి ఎఫ్ ఏ నల్ల సూర్యనారాయ ణకు తగు సూచనలు అందజేత
- ఎప్పటికప్పుడు మొక్కలు పరిశీలించాలి ఏపీఓ ఈశ్వరమ్మ - చెరువుగట్లపై మొక్కలు పెంపకం ఎంతో ఉపయోగం సర్పంచ్ మహేష్





**గరుగుబిల్లి ,సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులుతో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని చెరువు గట్లపై పెంపకం చేపడుతున్న మొక్కలను ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయ కులు ఎప్పటికప్పుడు పరిశీలించాల్సి ఉందని మండల ఉపాధి హామీ పథ కం ఏపీవో మామిడి ఈశ్వరమ్మ అన్నారు. మండల పరిధిలోని రావు పల్లి, గొట్టివలస గ్రామ పంచాయతీల పరిధిలోని చెరువు గట్లపై పంపకం చేపడుతున్న మొక్కలను పరిశీలిం చారు.ఈసందర్భంగా రావుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) గొట్టివలస లో క్షేత్ర సహాయకులు నల్ల సూర్య నారాయణతో కలిసి చెరువు గట్లపై పెంపకం చేపడుతున్న మొక్కలను పరిశీలించారు.అనంతరం ఉపాధి హామీ పథకం ఏపీవో ఈశ్వరమ్మ మాట్లాడుతూ చెరువు గట్లపై పెంపకం చేపడుతున్న మొక్కలను ఎప్పటికప్పుడు ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు పరిశీలించాల్సి ఉందన్నారు.ఒకవేళ ఎక్కడైనా మొక్కలు చనిపోతే ఆస్థానంలో మరల కొత్తగా మొక్కలను వేయాల్సి ఉందని సూచించారు.రావుపల్లి చెరువు గట్టుపై దాదాపు 450 పలు రకాల మొక్కలను దేవుపాత్రుని చెరువు గట్టు రహదారికి ఇరువైపులా పెంపకం చేపట్టడం జరుగుతుందని గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) పేర్కొన్నా రు.రహదారులకు ఇరువైపులా మరియు చెరువుగట్లపై మొక్కలు పెంపకం చేపట్టడం వల్ల ప్రజలకు ఎంతో ఉప యోగంగా ఉంటుందని ఉపాధి హామీ పథకం ఏపీవో ఈశ్వర మ్మ వెల్లడించారు.ఈపరిశీలనలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయ కులు నల్ల సూర్యనారాయణ,మర్రా పు శంకర్రావు తదితరులు ఉన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**నెల్లిమర్ల, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చైర్ పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ టి జయరాం పేర్కొన్నారు. నగరపంచాయతీ పరిధి 13వ వార్డులో మంగళవారం నిర్వహించిన పారిశుధ్య పనులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. తడిపొడి చెత్తలు వేరుచేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మజ్జి అన్నపూర్ణ, నాయకులు బంగారు శంకరరావు పాల్గొన్నారు.

## అరబస్తా యూరియా కోసం రెండు మూడు గంటలు ఎండలో నిరీక్షణ

- అవస్థలు పడుతున్నా అన్నదాతలకు అందని యూరియా - నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయని అధికారులు
- జిల్లా కలెక్టర్ ఆదేశాలు అమలు చేయని మండల వ్యవసాయ శాఖ - మరుపెంట, శివ్వాంలో ఒక్కో రైతుకు అర బస్తా యూరియా
- అటువంటప్పుడు పంపిణీ ఎందుకు చేయాలని రైతులు అసహనం - ఈఏడాది పంటలు ఎలా పండించాలో అధికారులే చెప్పాలి...





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** అర బస్తా యూరియా కోసం దాదాపు మూడు నుండి నాలుగు గంటలు రైతులు ఎండలో నిరీక్షిస్తు న్నారు.యూరియా కోసం వచ్చే రైతులు కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో ఆదేశాలు అమలు కాలేదు.దీంతో రైతులు యూరియా కోసం ఎండలో నిరీక్షించాల్సి వచ్చిన పరిస్థితి ఏర్ప డడంతోపాటు యూరియా కోసం అన్నదాతలకు అవస్థలు తప్పడం లేదు.ఒకవైపు అధికారులు మాత్రం యూరియా కోసం ఆందోళన చెందా ల్సిన పనిలేదని చేస్తున్న ప్రకటనలు ప్రకటనలకే పరిమిత మవుతున్నా యి తప్ప రైతులకు మాత్రం యూరి యా అందిన దాఖలాలు కనబడడం లేదు.మునుపెన్నడూ లేని విధముగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కి సంబంధించి వరి పంటల పండిస్తున్న రైతులకు అర బస్తా యూరియా చొప్పున పంపిణీ చేయడం పట్ల రైతులు తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నారు.అటు వంటప్పుడు రైతు సేవా కేంద్రాల ద్వా రా అరకొరగా యూరియా ఎందుకు పంపిణీ చేయాలని మండల పరిధి లోని ఆయా గ్రామాల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని మరుపెంట , శివ్వాం,తదితర గ్రామాల రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు యూరియా పంపిణీ చేశారు.మరుపెంట,శివ్వాం రైతు సేవా కేంద్రం పరిధిలో వచ్చిన యూరియా బస్తాలు తక్కువ రైతు లు ఎక్కువ మంది కావడంతో ఇద్దరు రైతులకు ఒక యూరియా బస్తా చొప్పున పంపిణీ చేశారు.అర బస్తా యూరియా కోసం గంటల కొలదీ ఉండ వలసి వస్తోందని అటువంట ప్పుడు ఎందుకు అరకొరగా యూరి యా సరఫరా చేయాలని అధికారు లు తీరుపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ప్రయాసలకు ఓర్చి వరి పంటలు పండిస్తున్న అన్న దాతలకు యూరియా కోసం ఇక్కట్లు తప్పడం లేదు. ఉన్నతాధికారులు మాత్రం సరిపడా యూరియా నిల్వ లు ఉన్నాయి రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్రకటనలు చేస్తున్నప్పటికీ రైతులకు మాత్రం సరిపడా యురియా అందడం లేదనే చెప్పాలి.మండల వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలు తయారు చేయడంలో విఫలం కావ డంతో ప్రస్తుతం యూరియా కోసం పాట్లు తప్పడం లేదని రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.గతం లో ఎన్నడూ లేని విధంగా ఈఏడాది రైతులు యూరియా కోసం పనులు మానుకొని వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయినప్పటికీ యూరి యా సకాలంలో దొరికే పరిస్థితి ప్రస్తుతం కనబడడం లేదని ఆయా గ్రామాల రైతులు పేర్కొంటున్నారు. అయితే రైతు సేవా కేంద్రాలకు అరకొరగా యూరియా బస్తాలు రావడంతో యూరియా కోసం వచ్చే రైతులు ఎక్కువ కావడంతో గందర గోల పరిస్థితి నెలకొంది.ఎక్కువ భూమి ఉన్న రైతుకు నాలుగైదు మూటలు యూరియా బస్తాల అవసరమైనప్పటికీ అర బస్తా కోసం గంటల తరబడి క్యూ లైన్ లో ఉండ వలసి వస్తోందని ఆయనప్పటికీ అందుతుందో లేదో తెలియని పరిస్థి తి నెలకొనడంతో కర్షకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటి కైనా ఈప్రాంతం ప్రజాప్రతినిధులు స్పందించి రైతులకు అవసరమైన యూరియాను పూర్తి స్థాయిలో సర ఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

### శ్రీహరి సహకారంతో గర్భిణీలకు

## అన్నప్రసాద వితరణ

బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు సహకారంతో...

భోజనాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు

శ్రీషిరిడిసాయి దేవసంస్థానం ఆధ్వర్యంలో కార్యక్రమం

అభినందించిన వైద్యాధికారి డాక్టర్ ఎన్.ఎం.కె.తిరుమలప్రసాద్



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 9,మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ప్రతినెల తనిఖీలు నిమిత్తం ఆయా గ్రామాల నుంచి వచ్చే గర్భిణీలకు బురదవెంకటాపురం (బివిపురం) గ్రామానికి చెందిన బొత్స శ్రీహరి రావు ,ఇంద్రాణి దంపతులు సహ కారంతో మంగళవారం అన్న ప్రసాదమును ఏర్పాటు చేశారు. పిఎంఎస్ఎంఎ పథకం కింద ప్రతినెల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీలకు తనిఖీలు నిర్వహిస్తున్నారు.అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి తని ఖీలు నిమిత్తం ఆశ వర్కర్లు, గర్భిణీలను తీసుకు వస్తుంటారు.తనిఖీలు నిమిత్తం వచ్చిన గర్భిణీలు తిరిగి ఇంటికి వెళ్ళేందుకు సుమారు మధ్యా హ్నాం మూడు గంటలు అవుతోంది. ఈవిషయం తెలుసుకున్న మండల పరిధిలోని బురదవెంకటా పురం గ్రామానికి చెందిన బొత్స శివ న్నాయుడు, గౌరమ్మ మరియు బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంపతులు ఆయా గ్రామాలనుంచి తనిఖీలు నిమిత్తం వచ్చే గర్భిణీలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వ హించేందుకు ముందుకు వచ్చారు. ఈమేరకు మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయి దేవసంస్థానం ఆధ్వ ర్యంలో అన్నప్రసాద వితరణ కార్య క్రమం నిర్వహించారు.ప్రతి నెల ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంకు తనిఖీలు నిమిత్తం పలు గ్రామాల నుంచి వస్తు న్న గర్భిణీలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించేందుకు దాత బొత్స శ్రీహరిరావు,ఇంద్రాణి దంప తులు ముందుకు రావడం అభినంద నీయమని వైద్య సిబ్బంది పేర్కొన్నా రు.అదే విధంగా శ్రీషిరిడి సాయిదేవ సంస్థానం ఆధ్వర్యంలో ఈకార్యక్ర మం నిర్వహించడం పట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ అభినందించారు.

## ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలి

- పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రాంబాబు



**మెరకముడిదాం సెప్టెంబరు 9 మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక అంశాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఆల్తి రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మెరకముడిదాం మండలం గరుగుబిల్లి జెడ్పీ హైస్కూలును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పీఆర్సీ డీఏ విడుదల చేయాలని, అలాగే పీఆర్సీ ఏరియర్స్ , డీఏ ఏరియర్స్ ను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించాలని, అసెస్మెంట్ బుక్ లెట్స్ భారాన్ని తగ్గించి ప్రశ్నాపత్రాలని సులభతరం చేయాలని ఆయన కోరారు సరెండర్ లీవ్స్‌కు వెంటనే నగదురూపంలో ఇప్పించాలని డిమాండ్ చేశారు.పాఠశాలలో రకరకాల యాప్లను తొలగించి పాఠ్యాంశాలు బోధించడానికి సమయం ఉండే విధంగా అవకాశం కల్పించాలని ఆల్తి రాంబాబు కోరారు. ఉపాధ్యాయులు ఎస్.రామారావు, వై.శ్రీనివాసరావు బి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

## నిర్దేశించిన మోతాదులోనే ఎరువులు వినియోగించాలి : మన్యం జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్







**గుమ్మలక్ష్మీపురం/కురుపాం. సెప్టెంబర్ 9 (మేజర్ న్యూస్) :** గిరిజన రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకొని వీలైనంత వరకు సేంద్రియ ఎరువులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన కురుపాం మండలం, ఉదయపురం గ్రామాన్ని సందర్శించారు. అక్కడి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అధిక మోతాదులో ఎరువుల వినియోగం వలన పంటకు, ఆరోగ్యానికి హానికరమని అన్నారు. కావున నిర్దేశించిన మోతాదులోనే యూరియాను వినియోగించాలని, ఈ విషయాన్ని రైతులు గ్రహించాలని సూచించారు. అధిక యూరియా వినియోగానికి బదులుగా నానో మరియు ఇతర జీవన ఎరువులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. నానో యూరియా, డిఏపిని వినియోగించడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని తెలిపారు. నానో యూరియా, డిఏపి అందరికీ అందుబాటులో ఉన్నాయని, అవసరం మేరకు వాటిని వినియోగించాలని కోరారు.

ఈ సందర్భంగా నానో యూరియా, డిఏపిని రైతులకు కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం అదే గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థినులతో ముచ్చటించారు. కాసేపు అధ్యాపకుడుగా మారి విద్యార్థులకు పాఠ్యంశాలను బోధించారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలని అధ్యాపకులను ఆదేశించారు. పాఠశాలలో మౌలిక వసతులు లోటు ఉండరాదని, ఎల్లవేళలా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ గుమ్మ గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వ్యాధులు రాకుండా తీసుకోవలసిన ముందస్తు చర్యలు గురించి వివరించారు. ఈ సందర్భంగా శిబిరానికి విచ్చేసిన రోగులకు కాల్షియమ్, ఇతర టాబ్లెట్లను కలెక్టర్ పంపిణీ చేశారు. తదుపరి మొండెంకల్లులో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను, మందులను పరిశీలించి, రోగులకు మంచి సేవలు అందించాలని వైద్యులను కోరారు.

గ్రామంలోని చెరువును పరిశీలించి ఆర్.ఆర్.ఆర్ కింద జంగిల్ క్లియరెన్స్ చేసి, ఆదర్శవంతమైన చెరువుగా దీన్ని తీర్చిదిద్దాలని ఇంజినీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కురుపాంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు తోయక జగదీశ్వరితో కలిసి ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పలు సూచనలు, మార్గదర్శకాలు జారీచేశారు. ఈయన వెంట జిల్లా లెప్రోసి, ఎయిడ్స్, హెచ్.ఐ.వి మరియు టిబి నియంత్రణ అధికారి డా. ఎం.వినోద్ కుమార్, ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రా రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీసీ ఆర్. తేజేశ్వరరావు, ఎంపీడీవో జే. ఉమామహేశ్వరి,కురుపాం వ్యవసాయ శాఖ ఏడి అన్నపూర్ణ, ఇతర వైద్యాధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, ఉపాధ్యాయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహా స్వామి సన్నిధిలో కర్రోతు



**భోగాపురం, సెప్టెంబర్ 9: మేజర్ న్యూస్ :** మనం ఏ పని చేసినా.. ఎక్కడ ఉన్నా ఆధ్యాత్మిక సేవలో ఉండే గొప్పతనం దేంట్లోని పొందుకోలేమని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నందు ఉన్న శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని మంగళవారం దర్శించుకున్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, బీజేపీ నాయకులు పాతూరి నాగభూషణంతో కలిసి దర్శనం చేసే భాగ్యము కలగడం ఆనందంగా ఉందన్నారు. అనంతపురం జిల్లాలో జరగనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా పెనుకొండ నియోజకవర్గానికి జనసమీకరణ పరిశీలకులుగా వెళ్ళిన బంగార్రాజు అధిష్టానం ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సాయశక్తులా కృషి చేస్తానని తెలియజేశారు.త

# రైతులకు అందుబాటులో ఉండాలి



రైతు సాధికార సంస్థ కన్సల్టెంట్ (ఆర్వైఎస్ఎస్) ప్రవీణ్ కుమార్

జట్టు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎఫ్ఏ గొల్లు అన్నపూర్ణ తదితరులు

**గరుగుబిల్లి, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** తోటపల్లి జట్టు సంస్థ కార్యాలయంలో విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన దాదాపు 50 మంది సహజ వనరుల కేంద్రం (బి.అర్. సి) యజమానులకు శిక్షణా కార్యక్రమంను ప్రారంభించారు.ఈ మేరకు ప్రారంభం రోజు అయిన మంగళవారం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను రైతు సాధికార సంస్థ కన్సల్టెంట్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బయో రిసోర్స్ కేంద్రాలలో ప్రకృతి వ్యవ సాయ ఉత్పత్తులు నాణ్యత బాగా వుండాలన్నా మరియు అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే అందు బాటులో బయో రిసోర్స్ కేంద్రాలలో రైతులకు అన్ని రకాలు కాషాయాల , ద్రావణాలు మరియు పెరుగుదలకు కావలిసిన పంచ గవ్య, దశపర్ని, కోడిగుడ్డు నిమ్మరసం, మీనామృతం , నేచర్ పొటాష్ ఇలా వివిధ రకాలు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఏవిధమైన రసాయనిక ఎరువులు, పురుగు మందులు ఉపయోగించుకుంటా కషాయాలు, ద్రావణాలు జీవ అమృతాలు ఉప యోగించు కోవడంవలన అధిక దిగుబడులు సాధించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడడం జరుగు తుందన్నారు.నేల తల్లిని కాపాడు కోవడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడం వల్ల వినియోగదారులకు,ఉత్పత్తిదారు లకు ఉపయోగకరంగా ఉంటుంద న్నారు.కాషాయాల తయారీ మరియు మొక్కల పెరుగుదలకు కావలసిన గ్రోత్ ప్రమోటర్ అయిన పంచగవ్య, జీవామృతాలు మొదల గునవి తయారు చేయించడంతో పాటు ఉపయోగించే విధానమును రైతులకు తెలియజేశారు. శిక్షణలో నేర్చుకున్న



అంశాలు తూచ తప్ప కుండా తమ యొక్క కేంద్రాలలో అమలు చేసి రైతులు యొక్క ఆర్థిక అభివృద్ధికి సహాయపడాలని సూచించారు. ఈకార్యక్రమంలో శిక్షకులు శంకర్, పాల అప్పారావు, ఎన్ఎఫ్ఏ గొల్లు అన్నపూర్ణ ,బయో రీసెర్స్ కేంద్రాల యజమానులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారి తెలియజేయాలి



**బొబ్బిలి, సెప్టెంబర్ 09: మేజర్ న్యూస్ :** గౌరవ భారత ఎన్నికల సంఘం వారి ఆదేశానుసారం మరియు గౌరవ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సూచనలు ప్రకారం,మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీ నాయకుల తో సమావేశం నిర్వహించారు.ఈ మేరకు సహాయ ఎన్నికల నమోదు అధికారి,నెం.14, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గం&తహసీల్దార్, బొబ్బిలి వారి అధ్యక్షతన నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని జాతీయ ప్రాంతీయ పార్టీల యొక్క అధ్యక్షులు లేదా వారి ప్రతినిధులుతో దిగువ ఉదహరించిన అంశములపై చర్చించడం జరిగింది.ప్రతీ పోలింగ్ కేంద్ర కేంద్రముకు ఒక బూత్ లెవెల్ ఏజెంట్ నియామకం చేయవలసిన ఆవశ్యకత ఉన్నది. కావున అందరూ పొలిటికల్ పార్టీస్ ప్రతినిధులు వారి వారి పార్టీలకి తగ్గట్టుగా ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రమునకు ఒక బిఎల్ఏ చెప్పున మొత్తం లిస్టు వివరములతో పోలింగ్ కేంద్రం వారిగా మొత్తం 264 పోలింగ్ కేంద్రంలకు ఒక్కొక్కటి చెప్పున వారు వివరములు మాకు రెండు రోజుల్లో సమర్పించాలి. ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలుపై ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు అనగా బిల్డింగ్ పూర్తి శిదిలావస్థలో ఉన్న యెడల అందరు రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం ప్రకారం సదరు పోలింగ్ కేంద్రాలను అనగా ప్రస్తుత పోలింగ్ కేంద్రముల స్థానంలో అందుబాటులో అక్కడే ఉన్న నూతన ప్రభుత్వ కార్యాలయం భవనంలోకి మార్చుటకు అవకాశం ఉంటుంది.పోలింగ్ కేంద్రాల్లో వసతులు అనగా బేసిక్ మినిమం ఫెసిలిటీస్ (బిఎంఎఫ్) విషయమై చర్చించడం జరుగుతుంది. ఇతర ఎలక్షన్ సంబంధిత ఇతర అంశములపై కూడా చర్చిం చడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం సూపరింటెం డెంట్ రామస్వామి, తహసీల్దార్ ఎం శ్రీను, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ గౌరి శంకర్రావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి పాఠశాల విద్యార్థుల వితరణ



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ :** నగరంలోని కెఎల్ పురంలో శ్రీ లక్ష్మీ గణపతి పాఠశాల విద్యార్థులు ఉదార స్వభావంతో దివ్యాంగ విద్యార్థుల కోసం సేకరించిన విరాళాలను స్కూల్ ప్రిన్సిపాల్ జి.పద్మజ చేతుల మీదుగా స్ఫూర్తి ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులకు అందజేశారు. సుమారు 32,669 రూపాయల విరాళాలను సేకరించారు. విద్యార్థుల ఉదార స్వభావం పట్ల స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజ అభినందించారు. ప్రతిఒక్కరూ విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని చెప్పారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పనిసరి

– నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 9: మేజర్ న్యూస్ :** నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. నగరంలో అనేక చోట్ల జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల నాణ్యతలో రాజీ లేదని,అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమినిటీస్ కార్యదర్శులు తప్పనిసరిగా పర్యవేక్షించాలని చెప్పారు.

# నర్సుల నేతృత్వంలోని క్లినిక్‌ను ప్రారంభించిన అపోలో హాస్పిటల్స్



**విశాఖపట్నం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా నర్సుల నేతృత్వంలోని క్లినిక్‌ను అపోలో హాస్పిటల్స్, విశాఖపట్నం ప్రారంభించింది. ఇది రోగికి మెరుగైన సంరక్షణ, మద్దతును అందించటంలో ఒక ప్రధాన పురోగతిని సూచిస్తుంది. ఈ క్లినిక్ రోగులు , వారి కుటుంబ సభ్యులకు అనుసంధాన కేంద్రంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. రోగులకు చికిత్స మరియు వారు కోలుకునే ప్రక్రియ అంతటా స్పష్టమైన మార్గదర్శకత్వం, ఆరోగ్య విద్య, వ్యక్తిగతీకరించిన సంరక్షణను అందిస్తోంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అపోలో హాస్పిటల్స్ డివిజన్ ప్రెసిడెంట్ డాక్టర్ మధు శశిధర్ తో పాటుగా ఆసుపత్రి నాయకత్వ బృందంలోని సీనియర్ సభ్యులు రామచంద్ర మరియు డాక్టర్ కృష్ణ ప్రసాద్ (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్లు), డాక్టర్ బాలకృష్ణ (మెడికల్ సూపరింటెండెంట్), రాఘువేణి (చీఫ్ నర్సింగ్ ఆఫీసర్), తిరుమల , స్వాతి (నర్సింగ్ ఎడ్యుకేషన్), ప్రియాంక (క్వాలిటీ నర్స్), విక్రమ్ (క్వాలిటీ హెడ్) హాజరయ్యారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ఆరోగ్య సంరక్షణ రంగంలో, ఆసుపత్రులు తరచుగా రోగ నిర్ధారణ , క్లినికల్ విధానంపై దృష్టి సారిస్తున్నాయి. నర్సుల నేతృత్వంలోని ఈ క్లినిక్, రోగి సంరక్షణకు విస్తృత మద్దతును అందిస్తుంది, వారికి సంప్రదింపు కేంద్రంగా పనిచేస్తుంది. వారు కోలుకునే ప్రయాణంలో వారికి విస్తృత మద్దతునూ అందిస్తుంది. ఈ క్లినిక్ ఆసుపత్రిలో గడపటానికి ఆవల రోగులకు మద్దతు ఇవ్వడానికి రూపొందించిన అనేక రకాల సేవలను అందిస్తుంది. తమ వైద్యులు సూచించిన సంరక్షణ ప్రణాళికలను బాగా అర్థం చేసుకోవడానికి, అనుసరించడానికి రోగులకు సహాయం చేయడం, మందులు మరియు కోలుకోవడానికి సహాయపడే దశలపై స్పష్టమైన మార్గదర్శకత్వం అందించడం , జీవనశైలికి సంబంధించిన, దీర్ఘకాలిక పరిస్థితులను నిర్వహించడంపై కౌన్సెలింగ్ అందించడంవంటివి వీటిలో ఉన్నాయి. రోగులు, సంరక్షకులు ఇద్దరికీ అవసరమైన గృహ సంరక్షణ పద్ధతులను కూడా నర్సులు ప్రదర్శిస్తారు, రోజువారీ సంరక్షణ అవసరాలను నిర్వహించడంలో వారు నమ్మకంగా ఉన్నారని నిర్ధారిస్తారు. దీర్ఘకాలిక శ్రేయస్సును ప్రోత్సహించడం, సమస్యలను నివారించడం లక్ష్యంగా క్రమం తప్పకుండా ఫాలో అప్ విజిట్స్ , కొనసాగుతున్న ఆరోగ్య విద్య కూడా క్లినిక్ విధానంలో భాగం. ఈ కార్యక్రమంను రోగి సంరక్షణలో విద్యావేత్తలు, ప్రచారకలుగా నర్సుల పాత్రను సమర్థిస్తూ అపోలో హాస్పిటల్స్‌లోని నర్సింగ్ గ్రూప్ డైరెక్టర్ కెప్టెన్ (డాక్టర్) ఉషా బెనర్జీ మార్గదర్శకత్వంలో అభివృద్ధి చేశారు. శిక్షణ పొందిన నర్సింగ్ నిపుణులు వైద్యులతో చేయి చేయి కలిపి పనిచేయడానికి ఈ క్లినిక్ వీలు కల్పిస్తుంది, అదే సమయంలో రోగులకు అవసరమైన భరోసా, మద్దతును కూడా అందిస్తుంది. వైద్య పరిజ్ఞానాన్ని అందించడానికి మాత్రమే కాకుండా, సందేహాలకు సమాధానం ఇవ్వడానికి మరియు రోగులకు నైతిక, భావోద్వేగ మద్దతును అందించడానికి కూడానర్సులు హాజరవుతారు.

# కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత వైకాపాకు లేదు

## - తెదేపా రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్



**చింతపల్లి, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వా న్ని విమర్శించే అర్హత వైకాపా కు లేదని తెదేపా రాష్ట్ర కార్య దర్శి ఎం వి వి ప్రసాద్ అన్నా రు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వైకాపా వల్లే మన్య ప్రాంత అభివృద్ధి సాధ్య మని ఆ పార్టీ మండల అధ్యక్షు డు గణబాబు పత్రికా ప్రకటన ఇవ్వడం హాస్యాస్పద మన్నా రు. వృద్ధులు, విక లాంగులు, వితంతువులకు అందించే సాధారణ పెన్షన్ ను 2 వేల రూపాయల నుంచి 3 వేల రూపాయలుగా అందిస్తా మని హామీ ఇచ్చిన వైకాపాకు వెయ్యి రూపాయలు పెంచేందు కు ఐదేళ్లు పట్టిందని ఎద్దేవా చేశారు. అటువంటి వైకాపాకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శిం చే అర్హత లేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరిట ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపా యలు పెంచి 4 వేల రూపాయ లు చేయడమే గాక వైకాపా ప్రభుత్వం లోని మూడు మాసాలతో కలిపి రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతీ పెన్షన్ లబ్ది దారునికి 7 వేల రూపాయలు చొప్పున అందిం చిన ఘనత ప్రస్తుత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు దన్నారు. గత ప్రభుత్వంలో అమ్మఒడి పేరిట ఇంటిలో ఒక్క విద్యార్థి కే నగదు జమ చేసేవారని, అటువంటిది చంద్రబాబు పాలన లో తల్లికి వందనం పేరిట ఇంటిలో ఎంతమంది చదువుకుంటే అంతమంది విద్యార్థులకు నగదు జమ చేసిన విషయాన్ని వైకాపా శ్రేణులు గమనించాలన్నారు. ఇచ్చిన అన్ని హామీలను ఏడాది కాలంలోనే అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నగదు జమ చేస్తున్నామంటూ అభివృద్ధి, సంక్షేమాలను గాలికి వదిలేసిన వైకాపా నేడు కూటమి ప్రభు త్వం పై అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉంద న్నారు. తెదేపా ప్రభుత్వం లో జరుగుతున్న అభివృద్ధిని తమ కృషి ఫలితమని ప్రచారం చేసుకోవడం హాస్యాస్పద మన్నారు. అంజలి శనివారం ప్రధాన రహదారి నిర్మాణం కోసం కృషి చేయడంతో పాటు నేడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో ఆ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేస్తే ఆ రహదారి నిర్మాణాన్ని వైకాపా నాయకులు తమ కృషి ఫలితమని ప్రకటనలు చేయడం సరికాదన్నారు. నాడు వైకాపా మానిఫెస్టో లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చామని, ఊక దంపుడు ఉపన్యాసాలు చేసిన వైకాపా నాయకులు, ఒక్కసారి ఆ మ్యానిఫెస్టోని చదివి ఆత్మావ లోకనం చేసు కోవాలన్నారు.

## కాఫీ పంటకు నష్టం కలిగించే

# బేరి బోరర్ వ్యాధిపై రైతులకు అవగాహన

## - మండల వ్యవసాయ అధికారి మధుసూదన రావు



**చింతపల్లి, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** కాఫీ పంటకు తీవ్రంగా నష్టం కలిగించే బేరి బోరర్ వ్యాధిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చింతపల్లి మండల వ్యవసాయ అధికారి మధుసూదన రావు అన్నారు. ఈ మేరకు చింతపల్లి తహసీ ల్దార్ ఆనందరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సీతామహాలక్ష్మి,, ఏపిఎం శ్రీనివాసరావు,, ఉపాధి హామీ పథకం ఏపీఓ రాజు, సర్పంచ్, ఎం పి టి సి,కూటమి నాయ కులు తో గొందిపాకల గ్రామం లో మంగళ వారం గ్రామసభ నిర్వహించి, రైతులకు అవ గాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గొందిపాకలు ప్రాంతంలోని కాఫీ పంటలను పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు. కాపీ పంటకు ఎక్కడ బేరి బోరర్ లక్షణాలు కనిపించ లేదని ఆయన అన్నారు. బేరి బోరర్ వ్యాధిపై రైతులు ఆందోళన పడవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామ సచి వాలయాల్లో, సచివాలయ సిబ్బంది ద్వారా ఈ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు.

# పశు వైద్యశాలలో సమీక్షా సమావేశానికి హాజరైన డా. బి. రామ్మోహన్ రావు



**సబ్బవరం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం పశు వైద్యశాలలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా. బి. రామ్మోహన్ రావు హాజరై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం అందుబాటులో ఉన్న 150 రూపాయలకే లింగ నిర్ధారిత వీర్యం ( ఆడ పెయ్యలు పుట్టే ఇంజెక్షన్ ) గురించి మండలంలోని అన్నీ రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న పాడి రైతులకు అవగాహన కల్పించి ఈ అవకాశాన్ని వినియోగించుకోనెలా చూడాలని, కిసాన్ క్రెడిట్ లోన్స్ కొరకు దరఖాస్తు లు ప్రతి గ్రామ పంచాయతీ నుంచి కనీసం 5 సేకరించాలని సూచించారు. అదేవిధంగా ఈ నెల 15వ తేదీ నుంచి పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకోసం ఇప్పటికే మండలంలో 16,250 డోసులు సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. కోళ్ళ కు వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం ఏరియా పశు వైద్య శాల ఇంచార్జ్ సహాయ సంచాలకులు డా. వి. చిట్టి నాయుడు, గుల్లేపల్లి, అంతకాపల్లీ, ఆరిపాక పశు వైద్యాధికారులు డా. స్వర్ణ లత, డా. అరుణ, డా. సంధ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అచ్చుతాపురంలో ఆటో కార్మికులు జీవన పోరాటం



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం వచ్చాక ఆటో డ్రైవర్లు ఆదాయం లేక రోడ్డును పడ్డారని ఆటో యూనియన్ సభ్యులు విమర్శించారు, ఉచిత బస్సు ప్రయాణం పెట్టినప్పుడు నుంచి ఆటో డ్రైవర్లకు పిల్లల ఫీజులు, ఆటోలు ఫైనాన్స్, ఇన్సూరెన్స్, తినడానికి తిండి లేక రోడ్లు పడ్డామని ఆటో డ్రైవర్లు అచ్చుతాపురం కొండకర్ల పూడిమడక సెంటర్లలో ధర్నా నిర్వహించారు, దీనికి వైసిపి పార్టీ సంఘీభావం తెలిపింది, ఆటో డ్రైవర్లకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ యూనియన్ సభ్యులు కర్రీ నాయుడు, రమణ,,గణేష్ పట్టా రాజు దమ్ము చండి పంచదారలు పైడికొండ వరా బాబు,అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కొర్రాయిలో స్మార్ట్ కార్డులు పంపిణీ



**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలోని కుర్రాయి పంచాయతీలో మంగళవారం స్థానిక సర్పంచ్ పి.కొమ్ములు వైస్ ఎంపీపీ లలిత ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డులను రేషన్ లబ్ధిదారులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ పంపిణీలో అవకతవకలు జరగకుండా ఉండేందుకు గాను ప్రభుత్వం ఈ స్మార్ట్ కార్డులను పంపిణి చేస్తుందన్నారు. వీటిని రేషన్ లబ్ధిదారులు జాగ్రత్తగా ఉంచుకొని ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగన్నాథం కూటమి నాయకులు కే లక్ష్మణ్ రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తోటాడలో గోడౌన్‌కు అభివృద్ధికి ప్రతిపాదనలు



**మునగపాక, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండలం లో నాగలాపల్లి ప్రాథమిక సహకార సంఘం 35 లక్షల రూపాయలతో తోటాడ గ్రామంలో నిర్మించిన బహుళ ప్రయోజనకర గోదాము ను రైతులకు అందుబాటులో తెచ్చుటకు స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సహకారంతో ఖాళీ స్థలం చదును,ప్రహరీ గోడ, బోరు,కరెంటు, ఏర్పాటు చేసి రైతులకు అన్ని విధాల ఉపయోగపడేటట్లు ప్రతిపాదన చేయ నిమిత్తమై మంగళవారం నాగులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్పర్సన్ ఎల్లపు వెంకట భాస్కరరావు,పర్సన్స్ కొంతం సత్య పార్వతి జగదీశ్వరరావు , సుందరపు శ్రీనివాసరావు సంఘ సీఈవో మల్ల స్వామి సదరు గెడ్డంగి సందర్శించి సంఘం యొక్క మహాజనసభ సమావేశంలో ప్రవేశపెట్టి సదరు పనులపై ప్రతిపాదన తయారు చేయుటకు నిర్ణయించినట్లు, సంఘ చైర్మన్ ఎల్లపు వెంకట భాస్కర్ తెలిపారు.

## అన్నదాత పోరుకు వైసిపి నాయకులు



**మునగపాక, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక వైసీపీ కార్యాలయం నుంచి ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు రైతన్నకు బాసటగా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యక్రమంపై మంగళవారం అనకాపల్లి ఆర్డిఓ ఆఫీస్ కు శాంతియుత రైతు ర్యాలీకి అధిక సంఖ్యలో వైసిపి నాయకులు బయలుదేరి వెళ్లారు, మా వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసా కేంద్రాల వద్ద విత్తనాలు,ఎరువులు, ఉచిత పంటల బీమా, వంటి రైతులకు అందుబాటులో ఉండేవని, కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు యూరియా సకాలంలో అందక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీ, రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, సర్పంచులు దిమ్మల అప్పారావు, దాసరి అప్పారావు, దొడ్డి వరాహ,బొడ్డేడ శ్రీనివాసరావు, బి శెట్టి గంగఅప్పలనాయుడు, పిట్ట మంగారెడ్డి, పెతకం శెట్టి రామజోగు నాయుడు, మొల్లేటి శంకర్ , పాల సంఘం అధ్యక్షులు దొడ్డి బుజ్జి,కాండ్రేగుల జగన్, అధిక సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## రూ.1 కోటి 50 లక్షల రూపాయలు నిధులతో క్రిమి టోరియం భవన నిర్మాణం

**గాజువాక, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** గాజువాక జోన్ 72 వ వార్డు పరిధి చిన గంట్యాడ శ్మశాన వాటిక లో రూ. 1 కోటి 50 లక్షల రూపాయల నిధులతో ఎలక్ట్రికల్ క్రిమి టోరీ యం భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని , భవన నిర్మాణ స్లాబ్ పనులు జరుగుతున్నాయని వార్డు కార్పొరేటర్ ఏ..జె. స్టాలిన్ తెలిపారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ క్రిమి టోరీ యం ద్వారా శవాలు బూడిద అవుతాయని అన్నారు . ఈ కార్యక్రమం లో వర్క్ ఇన్స్పెక్టర్ సూర్యా రావు , ఏ.ఈ ( సివిల్) వెంకటేశ్వర రావు , సుధాకర్ , సిపిఐ కార్యదర్శి జి.ఆనంద్ పాల్గొన్నారు.




## టీ సిరసపల్లి సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం



**మునగపాక, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** మండలంలో టి.సిరసపల్లి గ్రామంలో సచివాలయ సిబ్బంది బదిలీల్లో భాగంగా వేరొక సచివాలయానికి వెళ్లిన సిబ్బందిని మంగళవారం సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి నాగఅప్పారావు దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు, ఈ సందర్భంగా ధనలక్ష్మి నాగ అప్పారావు మాట్లాడుతూ మన సచివాలయంలో గత ఐదు సంవత్సరాల నుంచి ప్రజలకి సేవలు అందించి మన్ననలు పొందారో, మీరు వెళ్లే సచివాలయంలో పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వీఆర్వో, శ్రవణ్, తరుణ్, వెల్ఫేర్ అసిస్టెంట్ వనజ, సెక్రటరీ మోహిని, ఏఎన్ఎం సౌజన్య, వెటర్నరీ నూకరాజు, తదితరులు పాల్గొన్నారు

## రుత్తల లత్సాపాత్రుడుకు స్పీకర్ ఘన నివాళి



**నర్సీపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** స్పీకర్ అయ్యన్నపాత్రుడు తాతగారైన రుత్తల లత్సాపాత్రుడు 43వ వర్ధంతి సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు లత్సాపాత్రుడు విగ్రహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. నర్సీపట్నం అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మహనీయుడు లచ్చపాత్రుడని స్పీకర్ అన్నారు.

## కమ్యూనిటీ హాల్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**దేవరాపల్లి, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలోని మోడల్ కాలనీలో 25 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ని మంగళవారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఈ భవనం సమావేశాలకు, శుభ కార్యాలకు ఉపయోగించుకోవాలని ఆయన కాలనీ వాసులను కోరారు. దీంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.

గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడు నాయుడు, రైవాడ నీటి సంఘం చైర్మన్ పోతల పాత్రునాయుడు, పి ఎస్ సి ఎస్ నూతన అధ్యక్షుడు పూడి సత్యారావు, మాడుగుల మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ బంధం అప్పలరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుల్లిపల్లి అర్జునరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు, చిటిమిరెడ్డి నాయుడు, ఆవు గడ్డ కోటిపల్లి నాయుడు, ఎంపీడీవో ఎంవి సువర్ణరాజు పంచాయతీ కార్యదర్శి అనంత ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సహకార రంగ వ్యవస్థ బలోపేతానికి కృషి

**- ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి**

**- దేవరాపల్లి పిఏసిఎస్ చైర్మన్ పూడి సత్యారావు ప్రమాణ స్వీకారం**



**దేవరాపల్లి, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** సహకార రంగ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం దేవరాపల్లి పిఏసిఎస్ చైర్మన్ గా పూడి సత్యారావు ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన చైర్మన్, సభ్యులను శాలువుతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 16 సొసైటీలకు నూతన త్రిసభ్య కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. వీటి అభివృద్ధి కోసం తన సహకారం ఎప్పుడూ ఉంటుందని, సొసైటీ లో ఎవరైనా అవినీతికి పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమన్నారు. సొసైటీ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు పంపితే అవసరమైన నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు. సొసైటీ పరిధిలో ఉన్న గ్రామాలకు సమాన ప్రాతిపదికన న్యాయం చేయాలన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసేందుకు ఆసక్తి చూపాలని ఎమ్మెల్యే బండారు సూచించారు. దేవరాపల్లి సొసైటీ అధ్యక్షుడు పూడి సత్యారావు మాట్లాడుతూ చైర్మన్ గా నిబద్ధతతో సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది లబ్ధిదారులకు ఇన్సూరెన్స్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మండల టిడిపి, జనసేన, బిజెపి అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, ఆవు గడ్డ సత్యవేణి (నాయుడమ్మ), ములకలాపల్లి, ఎం. అలమండ, కలిగొట్ల పిఏసిఎస్ అధ్యక్షులు చామంతుల సన్యాసిరావు (బాలు), గోవింద గోవింద, దొగ్గ దేముడు నాయుడు, మాడుగుల మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ బంధం అప్పలరాజు, మండలం నాయకులు శారకాన సూర్యనారాయణ, లెక్కల సత్యనారాయణ, సోమిరెడ్డి గోవింద, గుల్లిపల్లి అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోండి

**- స్మార్ట్ కార్డుల ద్వారా నిత్యవసర సరుకులు పొందండి**

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యవతి**



**చింతపల్లి, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించి అమలుపరుస్తున్న స్మార్ట్ కార్డులను రేషన్ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంబారి సత్యవతి అన్నారు. పెద బరడ పంచాయతీలో మంగళవారం తెదేపా యూనిట్ ఇంచార్జ్ గెమ్మెల రమణ ఆధ్వర్యంలో రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి సూచనలతో పెదబరడ పంచాయతీ లో రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రేషన్ లబ్ధి దారులంతా ఈ కార్డులను సద్వినియోగం చేసుకొని, డి ఆర్ డిపోల ద్వారా నిత్యవసర సరుకులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా బూత్ ఇన్చార్జి పింది రమణ, సీని యర్ నాయకుడు నంబారి రాజబాబు, ఇతర నాయ కులు, అధిక సంఖ్యలో రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

**ఎంపీపీ పైలరాజు**



**రావికమతం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై తమ పార్టీ చేపట్టిన శాంతియుతంగా వినతి పత్రం ఇచ్చేందుకు వెళ్లకుండా హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎంపీపీ పైలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన నేటి దినపత్రిక సూర్యతో మాట్లాడుతూ అనకాపల్లిలో తలపెట్టిన రైతు పోరు కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమ వుతున్న తనను తన ఇంటిలో నిర్బంధించడం పోలీస్ శాఖ కు తగదని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు కి నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ హక్కును కూడా హరించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు అక్రమ నిర్బంధాలు ఎల్లకాలం సాగవన్నారు.

## నేడు ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు



**మునగపాక, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు 9వ తేదీ మంగళవారం అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయం నుండి ఆర్ డి ఓ కార్యాలయం వరకు చేపట్టనున్న శాంతియుత రైతు ర్యాలీ కార్యక్రమం కోసం అరకు పార్లమెంటు పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ క్యాంప కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంనిర్వహించారు. అవసరం చేశారు కోల్ జడ్పిటిసి నర్మల్ కుమార్, ఎలమంచిలి నియోజకవర్గ యువజన అధ్యక్షులు బుజ్జి బైరెడ్డి శ్రీను చొడిపల్లి దేవుడు నాగేశ్వరరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను పాటించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేయండి మహా ప్రభు



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం అభివృద్ధి కోసం రోడ్ల నిర్మాణం జరుగడం నిజంగా శుభపరిణామమే. అయితే, ఈ పనుల కారణంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారింది. స్కూల్ బస్సులు, అంబులెన్సులు గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతున్నాయి. ఫలితంగా స్కూల్ పిల్లలు, రోగులు మరియు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అందువల్ల, అధికారులు మరియు పోలీస్ అధికారులు తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాలను సూచించి, ఈ సమస్యను పరిష్కరించాలని మనవి. మీడియా మిత్రులు ఈ సమస్యను ప్రాధాన్యతగా తీసుకొని అధికారులకు, పోలీస్ అధికారులకు తెలియజేసి పరిష్కారం దిశగా సూచనలు చేయాలని ప్రార్థిస్తున్నాము స్కూల్ బస్సులకు వాహనదారులకు అంబులెన్స్ ఇబ్బంది లేకుండా చూడాలని క్రైట్స్ విద్యా విహార స్కూల్ కరెస్పాండెంట్ రెడ్డి గణేష్ కోరుకుంటున్నారు.

## రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సూర్య ప్రకాష్‌కు అభినందనలు తెలిపిన టీడీపీ నేతలు





**మధురవాడ, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం మధురవాడకు చెందిన నాగోతి సూర్య ప్రకాష్ కు రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటి శాఖ మంత్రి లోకేష్ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆశీస్సులతో రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించారని మధురవాడ ప్రాంత టీడీపీ నేతలు తెలిపారు. మధురవాడకు చెందిన 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ , 7వ వార్డు అధ్యక్షుడు పిల్లా నరసింగరావు, పిఎసిఎస్ చైర్ పర్సన్ పోతిన ప్రసాద్, తెదేపా సీనియర్ నాయకులు వాండ్రాసి అప్పలరాజు, పోతిన నాయుడు, సుమన్ వెంకట్రావు, పిల్లారాము, పిల్లా మోహన్ కృష్ణ, తదితరులు నాగోతి సూర్య ప్రకాష్ ను సత్కరించి అభినందనలు తెలియచేశారు.

## జీఎస్టీ తగ్గింపుతో ధరల తగ్గింపును ప్రకటించిన టయోటా కిర్లోస్కర్ మోటార్స్

**విశాఖపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** కస్టమర్ ఫస్ట్ ఫిలాసఫీ పట్ల తన అచంచలమైన నిబద్ధతను కొనసాగిస్తూ, ప్రతి టచ్ పాయింట్ వద్ద సంతోషకరమైన అనుభవాలను అందించే లక్ష్యంతో, టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీ కే ఎం) జీఎస్టీ రేటు తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు పూర్తిగా అందించనున్నట్లు ప్రకటించింది. సవరించిన ధరలు సెప్టెంబర్ 22, 2025 నుంచి అమల్లోకి రానున్నాయని టీకేయం సేల్స్ విభాగ హెడ్ వరిందర్ వాధ్వా తెలిపారు. ఈ చారిత్రాత్మక సంస్కరణకు భారత ప్రభుత్వానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ నిర్ణయం వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచడమే కాకుండా, ఆటోమొబైల్ రంగంపై ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసింది. పండుగ సీజన్‌ను ముందుకు తీసుకెళ్తున్న ఈ చర్య మార్కెట్‌లో బలమైన ఉత్సాహాన్ని కలిగించి, డిమాండ్‌ను వేగవంతం చేస్తుందని మేము ఆశిస్తున్నాము. అన్నారు.

పారదర్శకమైన మరియు వినియోగదారుల-కేంద్రీకృత సంస్థగా, ఈ ప్రయోజనాలను మా వినియోగదారులకు అందించడం పట్ల మేము ఆనందంగా ఉన్నాము. ప్రపంచ స్థాయి మొబిలిటీ పరిష్కారాలను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో మా అచంచల నిబద్ధత కొనసాగుతుందన్నారు. డిమాండ్‌ను పెంపొందించే, మొబిలిటీని అందరికీ చేరువ చేసే మరియు సామూహిక ఆనందాన్ని సృష్టించే ఇటువంటి సంస్కరణలను మేము హర్షిస్తున్నాము. ఇవి కేవలం వినియోగదారుల ప్రయోజనాలకే కాకుండా భారతదేశం యొక్క స్థిరమైన మరియు సమగ్ర వృద్ధి ప్రయాణానికి కూడా దోహదం చేస్తాయి. అని చెప్పారు.

**టయోటా వాహనాలు**

గ్లాంజా పై రూ. 85,300 వరకు, టైసర్ పై రూ. 1,11,100 వరకు రూమియన్ పై రూ. 48,700 వరకు హైరైడర్ పై రూ. 65,400 వరకు క్రిస్టా పై రూ. ,80,600 వరకు హైక్రాస్ పై రూ. 1,15,800 వరకు ఫార్చ్యూనర్ పై రూ. 3,49,000 వరకు, లెజెండర్ రూ. 3,34,000 వరకు, హిలక్స్ పై రూ. 2,52,700 వరకు , కామ్రీ పై రూ. 1,01,800 వరకు, వెల్ఫైర్ పై రూ. 2,78,000 వరకు తగ్గింపు అవకాశం ఉందని చెప్పారు.

# టీచర్ పద్మజ సునీల్‌కు పెద్దలచే ఘన సత్కారం

**నర్సీపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం రావణాపల్లి ఎంపీపీ స్కూలులో పనిచేసి చీడిగుమ్మల బదిలీపై వెళ్లిన టీచర్ పద్మజ సునీల్ ను ప్రధానోపాధ్యాయుడు వర్రే హరికృష్ణ, టీచర్ అనూష ఆధ్వర్యంలో ఘన సత్కారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు డిజినాథ్ మరియు గొలుగొండ మండలం ఎంఈఓ సత్యనారాయణ పిఆర్టియు అధ్యక్షులు అడిగర్ల వరహాలనాయుడు అసోసియేట్ అధ్యక్షులు కురచ రమణ పంచాయతీ ప్రెసిడెంట్ కొల్లి సత్యనారాయణ గణేష్ మాస్టారు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పద్మజ సునీల్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో చాలా బాగా పనిచేశారని విద్యార్థులకు మంచి



చదువు చెప్పడం సమయానికి స్కూలుకు వచ్చి బాధ్యతగా పనిచేసి అందరూ ప్రశంసలు పొందారని అన్నారు.

# అయ్యన్న కాలనీలో పోలీసులు విస్తృత తనిఖీలు

**- అనుమానాస్పద వ్యక్తులను విచారణ చేసిన డిఎస్పి**

**- ఇంటింటికి వెళ్లి వారి వివరాలు సేకరణ - రికార్డులు లేని 18 బైకులను పోలీస్ స్టేషన్ తరలింపు**

**నర్సీపట్నం, సెప్టెంబర్ 10, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలు మేరకు నర్సీపట్నం సబ్-డివిజన్ డి.ఎస్.పి .శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, నర్సీపట్నం టౌన్ ఇన్ చార్జ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్.రేవతమ్మ, టౌన్ మరియు రూరల్ ఎస్సై లు ఉమామహేశ్వరరావు. రమేష్ లు, స్పెషల్ పార్టీ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందితో, డాగ్ స్క్వాడ్, డ్రోన్ సహాయంతో నర్సీపట్నం టౌన్ అయ్యన్న కాలనీ, నీలంపేట నందు కార్డన్ సర్చ్‌ను నిర్వహించినారు. గంజాయి రవాణా/నిల్వ గురించి కనిపెట్టుటకు, అనుమానిత వ్యక్తులను గుర్తించుటకు మరియు వాహనముల తనిఖీ ద్వారా సరైన కాగితాలు/ నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్న వాహనాలను గుర్తించుటకు, అక్రమ మద్యం గురించి షాప్ లను తనిఖీ చేయుటకు నిర్వహించడమైనది అని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి ఇంటిలో నివాసం ఉన్న అనుమానిత వ్యక్తులపై ఎంక్వయిరీ చేసి సమాచారం సేకరించినట్లు తెలిపారు. సదరు కార్డన్ సర్చ్ ద్వారా సరైన రికార్డ్ లు లేని 18 మోటార్ సైకిల్ లను వెరిఫై చేయుటకు పోలీస్ స్టేషన్ కు తరలించడమైనది అని తెలిపారు. ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉంటే గ్రామస్తులు పోలీసులకు తెలియజేయాలని అందరూ సహకారం అందించాలని కోరారు.



## వైకాపా నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించిన టిడిపి నాయకులు




**పాయకరావుపేట, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో రైతులకు యూరియా దొరకట్లేదు అని వైకాపా నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని పాయకరావుపేట టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు చించలపు పద్దు మాట్లాడుతూ రైతులకు ఎక్కడ యూరియా కొరత లేదని కావాలనే వైసిపి నాయకులు అసత్య ప్రచారం చేస్తూ రైతులను మభ్యపెడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోపే సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం పరిపాలన చూసి వైసిపి పార్టీకి గుండెల్లో గుబులు పుడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు యాల్ల వరహాల బాబు, పెదిరెడ్డి చిట్టిబాబు,దేవవరపు రాజబాబు, చిక్కాల శ్రీను,పెదిరెడ్డి శ్రీను,గుటూరు శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు,మజ్జూరి నారాయణరావు,మండల యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,పల్లా విలియం కేరి,బొంది కాశీ విశ్వనాథ్,దేవవరపు ఆనంద్,ఆది రాజన్, అనిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కుండపోత వర్షం

**దుంబ్రిగుడ, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలో మంగళవారం సాయంత్రం పిడుగు శబ్దలతో కూడిన కుండ పోత వర్షం కురిసింది. ఈ వర్షంతో మండల కేంద్రంలోని వీధి కాల్వలు, రోడ్లు వర్షపు నీటితో నిండి జలమయంగా మారాయి. పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతం గెడ్డ పొంగి ప్రవహించింది. వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రకానికి వచ్చిన మారుమూల ప్రాంత తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు పడ్డారు.

## అన్నదాత పోరుకు సిద్ధమైన వైసీపీ నేతలు అరెస్టు



**దేవరాపల్లి, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** రైతులకు యూరియా సరఫరా చేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మంగళవారం చేపట్టిన అన్నదాత పోరుకు సన్నద్ధమవుతున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ పోలీసులు హౌస్ అరెస్టు లు చేశారు. తెల్లవారుజామున నుంచే కీలకమైన నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దేవరాపల్లి మండలంలోని ఏ. కొత్తపల్లిలో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మీని, మామిడిపల్లిలో జడ్పీటీసీ కర్రి సత్యం ను, బోయిల కింతాడలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు ను, దేవరాపల్లి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లలిత నాయుడును, కొత్తపెంట లో సర్పంచ్ వెంకట్రావును, ఇతర కీలక నేతలను హౌస్ అరెస్టులు చేశారు.

# చంద్రన్న భీమా పథకం పునరుద్ధరించాలి

**- తల్లితండ్రులు మృతి చెంది, అనాధలుగా మిగిలిన పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలి**

**- ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి డిమాండ్**

**చింతపల్లి, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** చంద్రన్న భీమా పథకం ను పునరుద్ధరించాలని, అదే క్రమంలో తల్లితండ్రులను కోల్పోయి అనాధలుగా మిగి లిన పిల్లలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆదివాసి గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయతీ గల్లి గెడ్డ గ్రామానికి చెందిన కొర్ర భీమన్న కుమారుడు కొర్ర సీతారాం(35) అనారోగ్యంతో బాధపడుతూ చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ, పరిస్థితి విషమించడంతో మెరు గైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్ కు తరలించినప్పటికీ మృతి చెందారన్నారు. మృతి చెందిన కొర్ర సీతారాం భార్య దేవుడమ్మ గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందా రన్నారు. కాగా కుటుంబంలో భార్యా భర్తలు ఇరువురు చనిపోవడం తో ముగ్గురు చిన్న పిల్లలు అనాధలుగా మిగిలి పోయారన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం చంద్రన్న భీమా అమలు చేసిందన్నారు. 18 ఏళ్ళు నుండి 60 ఏళ్ళు లోపు కుటుంబంలో ఎంత మంది ఉన్నా వారంద రికీ చంద్రన్న భీమా పథకం అమలు చేసిందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందితే రెండు లక్షలు రూపాయలు, హఠాత్తుగా ప్రమాదం లో మృతి చెందితే ఐదు లక్షలు రూపాయలు నామిని అకౌంట్లో నెల 15 రోజుల్లో జమ చేసేవారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మృతి చెందిన వెంటనే తక్షణం సాయం గా ఐదు వేల రూపాయలు వెలుగు సిబ్బంది ద్వారా ఇచ్చే వారని అన్నారు. ఇలా ఉండగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కుటుంబ యజమానికి మాత్రమే వైయస్సార్ భీమా పథకం కల్పించిందన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైయస్సార్ భీమా పథకం ను తొలగించిందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చంద్రన్న భీమా పథకం పునరుద్ధరణ చేసి కుటుంబంలో 18 నుండి 60 ఏళ్ళు లోపు ఉన్న



ప్రతి ఒక్కరికి చంద్రన్న భీమా పథకం అమలు చేయాలని, అలాగే కొర్ర సీతారాం కుటుంబానికి చెందిన చిన్న పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కమిటీ సభ్యులు మజ్జి రాంబాబు, బురిడి నారాయణ రావు, బురిడి రఘురామ్, కే రాము.కే సత్తిబాబు., సేవకులు.జి.జానీ బాబు, దేవిడ్ రాజు, విజయ కుమార్, చిరంజీవి, బి రాజేష్, జి కొత్తన్న,, పెసా కమిటీ నాయకులు జి అప్పల స్వామి, కే రాజు బాబు..గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పి ఎం ఎస్ ఎం ఏ కార్యక్రమాన్ని గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలి

**- జర్రెల, కోరుకొండ, లమ్మసింగి పి హెచ్ సి.ల సందర్శన**

**- హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ రికార్డ్ ల, మందులు తనిఖీ**

**- జిల్లా లెప్రసి, టీ బీ నియంత్రణ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్..**





**చింతపల్లి, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్య క్రమాన్ని గర్భవతులు సద్విని యోగం చేసుకోవాలని అల్లూరి జిల్లా లెప్రసి, క్షయ వ్యాధి(టీ. బీ) నియంత్రణ అధికారి డాక్టర్ ఎం కిరణ్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం చింతపల్లి, గూడెం కొత్తవీధి మండ లాల్లో పర్యటించిన అనంతరం జర్రెల, కోరుకొండ, లమ్మసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరుగుతున్న ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీ లించారు. ఈ కార్య క్రమానికి హాజరైన గర్భవతుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భిణీల సౌకర్యార్థం ప్రతినెల తొమ్మిది,,పదవ తేదీ లలో జరుగుతున్న పీఎం ఎస్ఎంఏ కార్యక్రమాలను గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమం తప్ప కుండా హెల్త్ చెకప్ లు (ఆరోగ్య పరీక్షలు)చేయించుకోవాలన్నారు అదే క్రమంలో తప్పని సరిగా స్కానింగ్ లు కూడా చేయించు కోవాలని సూచించారు.వైద్యా ధికారులు సూచించిన మందులు క్రమం తప్పకుండా వేసుకోవా లన్నారు. అలాగే ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు అందజేస్తున్న పౌష్టికాహారం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదే విధంగా వైద్యాధి కారులు సూచించిన విధంగా ప్రసవ తేదీకి రెండు వారాల ముందుగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లు, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రు లలో సురక్షిత ప్రసవం నిమిత్తం జాయిన్ అవ్వాలని సూచించారు. అలాగే కుటుంబ నియంత్ర ణ పద్ధతులు పాటించాలన్నా రు. క్షేత్రస్థాయిలో క్షయ వ్యాధి నిర్మూలించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైద్య సిబ్బందితో పాటు ఆశా కార్యకర్తలు కృషి చేయాలన్నా రు. క్షయ వ్యాధి కి సంబంధిం చిన అనుమానిత లక్షణాలు ఉన్నట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.వ్యాధి నిర్ధారణ అయి తే క్రమం తప్పకుండా మందులు వాడితే, వ్యాధి నయమవుతుందని అన్నారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాలలో నమోదైన మలేరియా కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**మొండిగెడ్డ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ రికార్డ్‌లు పరిశీలన:**

చింతపల్లి, జీకే వీధి మండలాల పర్యటనలో భాగంగా జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మొండిగడ్డ గ్రామం లో నిర్వ హించ బడుతున్న హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ను జిల్లా లెప్రసి, టీ బీ నియంత్రణ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భం గా హెచ్ డబ్ల్యు సి, లో నిర్వ హిస్తున్న రికార్డు లను మందు ల నిల్వ లను ఆయన పరిశీలించా రు. ఈ క్రమంలో రోగు లకు అందు తున్న వైద్య సేవలు గూర్చి అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి టీ బీ సూపర్వైజర్ ప్రసాద్, నగేష్, చిట్టిబాబు తో పాటు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలి

**సీపీఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బీపాంగి ధనుంజయ్**



**చింతపల్లి, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** రైతులకు సరిపడా నాణ్యమైన విత్తనాలు కూటమి ప్రభుత్వం పంపిణీ చేయాలని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాంగి ధనంజయ్ డిమాండ్ చేశారు. చింతపల్లి మండలం తాజంగి సచివాలయం పరిధి లోని రైతు భరోసా కేంద్రం వద్ద నిర్వహించబడుతున్న రాజ్మా చిక్కుళ్ళ ,విత్తనాల పంపిణీ కార్య క్రమాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం రైతుల సమస్య లను ఆయన అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 5 కేజీల రాజ్మా విత్తనాలు ఇస్తున్నారని అన్నారు. అంతేకాకుండా నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయడం లేదని, మొలకొచ్చిన విత్తనాలు, పాడైపోయినవి సరఫరా చేస్తున్నారని అన్నారు. ఇదిలా ఉండగా అవసరం లేని పురుగు మందులు అదనంగా (బలవంతంగా) అందించు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందని ప్రజలు నమ్మితే.రైతులకు నాసిరకం విత్తనాలు పంపిణీ చేస్తూ,డబ్బులు తీసుకుని మోసం చేస్తుందని ఆయన మండిపడ్డారు.ప్రస్తుతం పంట పొలాలు,ఎరువులు వేసే దశకు వచ్చిన, రైతుభరోసా కేంద్రాల్లో నేటికి ఎరువులు పంపిణీ జరగడం లేదని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో కూటం ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎరువులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అదే క్రమంలో నాణ్యమైన రాజ్మా విత్తనాలు పంపిణీ చేయడంతో పాటు రైతులకు సరిపడా విత్తనాలు అంద జేయాలని కూటమి ప్రభుత్వా నికి ధనుంజయ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, సీసా ప్రభాకర్, పోతురాజు తో పాటు ఆయా గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తగినంత యూరియా అవసరమైనప్పుడు సరఫరా చేస్తాం

**తాసిల్దార్, ఎండిఓ**





**రావికమతం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** మండలంలో సాగులో ఉన్న వరి పంటలకు అవసరమైన యూరియా ను సరఫరా చేస్తామని తహసిల్దార్ అంబేద్కర్, ఎండిఓ సీతారామ స్వామి భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మేడివాడ,కొమిర తదితర గ్రామాల్లో వీరు వేరు వేరుగా రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులతో మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామం లో వరి పంట ఎన్ని ఎకరాలలో సాగులో ఉంది దానికి అవసరమైన యూరియా కి సంబంధించిన లెక్కలు అన్ని ప్రభుత్వం వద్ద ఉన్నాయన్నారు. ఏ సమయంలో పంటలకు యూరియా వేయాలన్న సమాచారం వ్యవసాయ శాఖ అధికారుల నుంచి తీసుకొని దానికి అనుగుణంగా ప్రణాళికా బద్దంగా యూరియాను ప్రభుత్వం సరఫరా చేస్తుందని వివరించారు. యూరియా కొరత అన్నది ఒట్టి పుకార్లు మాత్రమేనని వీటిని నమ్మవద్దని హితవు పలికారు. దీనిని సాకుగా తీసుకొని అవసరానికి మించి యూరియాను రైతులు నిల్వ చేయవద్దని కోరారు.

## దగ్గుపల్లి సాయిబాబా వ్యాఖ్యలకు స్పందించిన యాల్ల వరహాల బాబు



**పాయకరావుపేట, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత లేఔట్ల పై విజిలెన్స్ కమిటీ విచారణకు ఆదేశించడాని స్వాగతిస్తున్నామంటూ వైకాపా జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయి బాబా చేసిన వ్యాఖ్యలకు టిడిపి పట్టణ అధ్యక్షుడు యాల్ల వరహాల బాబు స్పందించారు.మా గవర్నమెంట్ లో చేయకపోయినా మీ గవర్నమెంట్ లో చేస్తున్నారని ప్రతిపక్ష పార్టీ నాయకుడు దగ్గుపల్లి సాయి బాబా వ్యాఖ్యానించడాని స్వాగతిస్తున్నామని చాలా ఆనందంగా ఉందని యాల్ల వరహాల బాబు అన్నారు.విజిలెన్స్ ఎంక్వయిరీ అంటేనే పార్టీలకు అతీతంగా నిష్పక్షపాతంగా జరుగుతుందని ఏ పార్టీని ఉపేక్షించరని యాల్ల వరహాల బాబు పేర్కొన్నారు.2014 ముందు అలాగే 2019 తర్వాత కూడా లేఔట్లు అయ్యాయని ఒక్క పాయకరావుపేటలోనే కాదని,పాయకరావుపేట మండలం,నియోజకవర్గ స్థాయిలో ఎక్కడ ఏ లేఔట్లు లో అవకతవకలు జరిగిన గౌరవ రాష్ట్ర హోంమంత్రివర్యులు తప్పకుండా చర్యలు తీసుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు, తెలుగు యువత మండల అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,ఆది రాజన్ పాల్గొన్నారు.

## హౌసింగ్ ఉద్యోగుల రక్తదాన శిబిరం



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 9, మేజర్‌న్యూస్:**భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరాయ 15 సెప్టెంబర్ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరములో 25 మంది స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని చీఫ్ ఇంజనీర్ హౌసింగ్ విశ్రాంత ఎస్ఈ పల్లి శ్రీరాములు, హౌసింగ్, విశ్రాంత పిడి నక్క గణపతి, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ కార్పొరేషన్, తదితరులు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సర్ శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరాయ 164వ జయంతిని పురస్కరించుకొని 58వ ఇంజనీర్స్ డే సందర్భంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచనతో 200 యూనిట్లు రెడ్ క్రాస్ ద్వారా రక్తదానం సెప్టెంబర్ 15వ తేదీ లోపు చేసి తలసిమియా, సికిల్ సెల్ ఎనీమియా, డెడ్ ఎనీమియా, క్యాన్సర్ ఇతర రోగాలతో బాధపడుతున్న వారికి తక్షణం అందించి ప్రాణదానం చేయటం జరుగుతుందన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ విభాగంలో ఆదర్శనీయులు అని కొనియాడారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు మాట్లాడుతూ హౌసింగ్ కార్పొరేషన్ ఎల్లవేళలా ముందుండి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తుందని తద్వారా రక్తం కొరత అధికమించడానికి అవకాశం కలుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హత్య చేసింది ఇద్దరే



**నరసన్నపేట : సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్:**

శ్రీకాకుళం జిల్లాలో సంచలనం సృష్టించిన బంగారి వ్యాపారి హత్య కేసును నరసన్నపేట పోలీసులు చేదించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని బంగారం రికవరీ చేశారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి, కేసును కొద్ది రోజుల్లోనే చేదించారు. నరసన్నపేట పట్టణానికి చెందిన పొట్నూరు వెంకట పార్వతీశం గుప్తా (45) హత్య కేసులో మొల్లి అప్పలరాజు (పెద్దపాడు, శ్రీకాకుళం), జవ్వాది సంతోష్ కుమార్ (రాజీవ్ నగర్ కాలనీ నరసన్నపేట) లను ప్రధాన నిందితులుగా గుర్తించి అరెస్టు చేసినట్లు టెక్కలి డి.ఎస్.పి, డి. లక్ష్మణరావు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావే శంలో వెల్లడించారు. కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఆయన వెల్లడి స్తూ మృతుడు పొట్నూరు వెంకట పార్వతీశం గుప్తా ఈనెల 26వ తేదీ నుండి కనిపించుటలేదని సెప్టెంబర్ 5వ తేదీన మృతుడు సోదరుడు పొట్నూరు మన్మధరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టెక్కలి డిఎస్పి డి లక్ష్మణరావు పర్యవేక్షణలో నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పోలీసులు మిస్సింగ్ కేసుగా పరిగణించి గుప్తా డ్రైవర్ రాజీవ్ నగర్ కాలనీకి చెందిన జవాద్ సంతోష్ కుమార్ ను అదుపులోకి తీసుకొని విచారించగా, తన స్నేహితుడు ఆదిత్య కారు వరల్డ్ యజమాని మొల్లి అప్పలరాజు సహకారంతో పెదపాడు ఈనాడు ఆఫీస్ సమీపంలో ఉన్న ఆదిత్య కారు వరల్డ్ లో పార్వతీశం గుప్తాను 26వ తేదీన మెడకు తాడు బిగించి చంపి వేసినట్లు పోలీస్ ఎంక్వైరీ లో తేలిందని డీఎస్పీ అన్నారు . మృతుడు వద్దనున్న ఒక కేజీ 33 గ్రాముల బంగారాన్ని ఇద్దరూ పంచుకొని, మృతదేహాన్ని స్విఫ్ట్ డిజైర్ కార్ లో తీసుకువెళ్లి పాత్రుని వలస వద్ద గల రామిగెడ్డలో పడి వేశారని, డీఎస్పీ తెలియజేశారు. మొదట మిస్సింగ్ కేసుగా పరిగణించిన పోలీసులు రామిగెడ్డలో మృతదేహం దొరికిన తర్వాత మర్డర్ కేసు కింద పరిగణించి కేసు దర్యాప్తులో పురోగతి సాధించినట్లు డిఎస్పి వెల్లడించారు. కేసు దర్యాప్తులో భాగంగా నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు నరసన్నపేట ఎస్సై సిహెచ్. దుర్గాప్రసాద్, పోలాకి ఎస్సై జి. రంజిత్, జలుమూరు ఎస్సై బి. అశోక్ కుమార్, సారవకోట ఎస్సై బి అనిల్ కుమార్, ప్రొబిషనరీ ఎస్సై వి. హేమంత్ కళ్యాణ్, హెచ్ సి ఎస్ ప్రతాప్, ఎం. దాలినాయుడు కె. వెంకటేష్ ఇతర పోలీస్ సిబ్బంది చాకచ క్యంగా వ్యవహరించి కేసును అనతి కాలంలో చేదించి ముద్దాయిలను అరెస్టు చేయ డంలో సొత్తు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచారని, వారం దరికీ జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారని టెక్కలి డి.ఎస్.పి లక్ష్మణరావు అన్నారు.

# రైతు సంక్షేమాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వం

## వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి చింతాడ రవికుమార్



**ఆమదాలవలస, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్**

రైతు సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మంగళవారం ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమం ప్రారంభం కాకముందే చింతాడ రవికుమార్ ను గృహనిర్బంధం చేసి నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వైకాపా కార్యాలయం వద్ద కూడా పోలీసులు ఎక్కువ సంఖ్యలో చేరుకొని కార్యకర్తలను, నాయకులను నిరసన కార్యక్ర మానికి అనుమతి లేదంటూ అడ్డుకున్నారు. ఎక్కడికక్కడ వైసీపీ నాయకులను గృహనిర్బంధాలు, అరెస్టులు చేయడంతో పోలీసుల వలయాల్ని ఛేధించుకొని భారీగా రోడ్లెక్కిన పార్టీ శ్రేణులు, రైతులు ఆమదాలవలస తహసీల్దార్ కు ఎరువుల కొరతపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఎరువుల కొరత వలన నేడు రైతుల అష్ట కష్టాలు పడుతున్నారని, ఈ సమస్యను ప్రభుత్వానికి తెలియజేసేందుకు ప్రతిపక్షంగా నిరసన తెలిపితే దానిని పోలీసులతో అడ్డుకున్నారని విమర్శించారు. రైతు సంక్షేమానికి ఆనాడు వైకాపా పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇంటి వద్దకే ఎరువులు అందించిన ఘనత జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఎరువుల కొరత లేకుండా సకాలంలో ఎరువులు అందజేసి రైతులను అభివృద్ధి వైపు నడిపించారని గుర్తు చేశారు. ప్రస్తుత కూటమి పాలనలో ఎరువుల కొరత వలన పంటలు నష్టపోయే స్థితికి రైతులు వచ్చారని తెలిపారు. రైతులను నష్టాలు పాలు చేస్తున్న ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్ కుమార్, నాలుగు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియాపై గందరగోళం సృష్టిస్తున్నారు

## ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 09, మేజర్ న్యూస్**

బస్తాలు స్టాక్ పెట్టుకొని ఈ వేళ ప్రతిపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నారని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఈ మేరకు విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ రైతు సోదరులందరికీ నేను ఒకటే విన్నవిస్తున్నా ప్రతి ఒక్క రైతుకి ప్రతి ఎకరాకు మొదటి విడతగా 25 కేజీలు, రెండో విడతగా 25 కేజీలు, మూడో విడతగా 25 కేజీ మొత్తం 75 కేజీలు అందజేస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రతి ఎకరాకు భూమి ఉన్న లేదా భూమి సాగు చేస్తున్న కౌలు రైతుకు గాని ప్రతి ఒక్క ఎకరాకు మేము యూరియా ఇచ్చే పూర్తి బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఏ రైతుకైనా మాకు ఈ తడవ, మొదటి విడత ఈ ఎకరాకు 25 కేజీలు అందలేదని నిస్సందేహంగా మా ఉన్న ఆర్బీకేలు గాని, గ్రామ సచివాలయాలకు గాని వచ్చి వార్డు సచివాలయం వచ్చి మీరు అడగొచ్చన్నారు. లేనప్పుడు మీకు టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చామని, ఆ నెంబర్‌ను మీరు సంప్రదించినట్లైతే తప్పకుండా మీకు యూరియాని అందిస్తామని చెప్పారు. సబ్సిడీ ద్వారా మీకు 70శాతం, గతంలో 50శాతం ఉండేది 50శాతం మార్కెట్ కి ఇచ్చేవాళ్ళు మిగతాది మార్కెట్లో కొనుక్కునేవారన్నారు. అయితే ఈ సారి 70శాతం సబ్సిడీ ఇచ్చి 30శాతం మార్కెట్లకు ఇస్తామన్నారు. ఆ 30 శాతం కూడా ఆ 30 శాతం కూడా రూ. 300 ఎక్కువగా అమ్మితే వారిపై కఠిన చర్యలు కూడా తీసుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి కూడా అడిగిన తక్షణమే కేంద్రం నుండి 50 వేల మెట్రిక్ టన్నులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం మొదటి విడతకి ఎన్ని ఎకరాలు వరి సాగు చేవారో ఆ ఎకరాకు పాతి కేజీలు చొప్పున మేము ఇప్పుడు యూరియా సరఫరా చేస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, అప్పుడు ఈ వైసీపీ నాయకులు ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదన్నారు. ఈరోజు 24 గంటల్లో మేము డబ్బులు వేశామని ఇది నిజమా కాదా అని ఈ సందర్భంగా అడిగారు.

# అన్నదాత ఆక్రందన అర్థం కాదా



- యూరియా కోసం రైతుల అగచాట్లు.
- రైతు ఆక్రోసం పట్టని ప్రభుత్వం
- కల్లబొల్లి మాటలతో కాలక్షేపం
- అధికారులు మీరైనా స్పందించండి
- రైతులను ఆదుకోండి
- యువనేత డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య

నరసన్నపేట సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ : నరసన్నపేట నియోజకవర్గ కేంద్రంలో వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు పోరు ఉద్రిక్తతల నడుమ విజయం సాధించింది. ఉదయం నుంచి నాయకులను హౌస్ అరెస్టు చేసిన చివరికి నరసన్నపేట పట్టణానికి చేరుకొని తాహసిల్దార్ కు యూరియా అందించాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన వైకాపా శ్రేణులు నాయకులు పట్టణంలో కదం తొక్కారు. పోలీసులతో తోపులాటలో కూడా వెనుకడుగు వేయలేదు. రైతుకు తప్పనిసరిగా యూరియా అందించవలసిందే అంటూ యువనేత డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పార్టీ శ్రేణులతో కలిసి కదం తొక్కారు.. వైసిపి ఆధ్వర్యంలో నరసన్నపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన రైతు పోరు ర్యాలీ పోలీసుల అడ్డగింతతో ఉద్రిక్తంగా మారింది. ఉదయము నుంచి హౌస్ అరెస్టులు పేరుతో నాయకులను నిర్బంధించినా వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నరసన్నపేట చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైన ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తుందని అన్నారు. జిల్లాకు చెందిన మంత్రి రైతులను వ్యంగ్యంగా మాట్లాడడం అత్యంత బాధాకరమన్నారు. నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రపంచ యుద్ధం అంటూ, షిప్పుల ద్వారా ఎరువులు వస్తున్నాయంటూ అవగాహన లేని మాట్లాడుతున్నారని, కల్లబొల్లి మాటలతో కాలక్షేపం చేస్తున్నారని చైతన్య దుయ్యబట్టారు. 2019 నుంచి 24 వరకు పాలన సాగించిన చంద్రబాబు రైతులకు తీవ్ర ఇబ్బందులు గురి చేశారని, నేడు మళ్లీ ఆ పరిస్థితిలో పునరావృతం అయ్యాయని రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చైతన్య అన్నారు. ఎరువులు లేని పంటలు పండించాలని చంద్రబాబు సూచించడం రైతుల పట్ల వ్యవసాయం పట్ల ఆయన విధానం తెలియజేస్తుందన్నారు. తక్షణమే యూరియా అందించాలని డిమాండ్ చేశారు. అనంతరము స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ప్రభుత్వ అధికారులు స్పందించి రైతులకు యూరియా అందించేందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పెద్దల సానుభూతి పొందేందుకు కలెక్టర్ స్థాయి అధికారులు మాట్లాడటం సరికాదన్నారు. తక్షణమే అధికారులు స్పందించి రైతాంగ నాదుకోవాలని వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ వైసిపి కార్యకర్తలు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# మండల విద్యా శాఖ పై ఆరా

## విద్యాశాఖ పై పలు పత్రికల్లో వచ్చిన కథనాలపై విచారణకు ఆదేశించిన జిల్లా అధికారులు



ఎల్ ఎన్ పేట ( మేజర్ న్యూస్) : గత కొన్ని రోజులుగా లక్ష్మీనర్సుపేట మండల విద్యాశాఖ అధికారులపై వరుసగా వస్తున్న కథనాలపై ఎట్టకేలకు జిల్లా విద్యాశాఖ స్పందించి విచారణకు ఆదేశించడం జరిగింది. మంగళవారం విచారణ అధికారిగా టెక్కలి ఉప విద్యాశాఖ అధికారి పి.విలియమ్స్ మండల విద్యాశాఖ కార్యాలయానికి రావడం జరిగింది ఉప విద్యాశాఖ అధికారి విచారణలో అడిగిన ప్రశ్నలకు ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులు నీళ్లు నమలడం విచారణలో ఉప విద్యాశాఖ అధికారి ముందు ఎలాంటి ఆధారాలు చూపించలేక పోవడంపై ఎంఈఓ లవైఖరిపై ఉప విద్యాశాఖ అధికారి అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది . ఈ సందర్భంగా ఎంఈఓల నిర్లక్ష్యం సమన్వయ లేమి ఒంటెద్దు పోకడలు నియంత్రుత్వ వైఖరి స్పష్టంగా కనిపించినట్లు సమాచారం.అయితే ఎంఈఓల ఒంటెద్దు పోకడలు, నియంత్రుత్వ వైఖరి,నిర్లక్ష్య పూరిత విధానాలను ఎండగడుతూ వివిధ అంశాలపై వార్తా కథనాలు ప్రచురించిన మండల విలేకరులను కూడా విచారణ కోసం పిలవడం ఇక్కడ చెప్పుకోదగ్గ విషయం పత్రికల్లో వచ్చిన వివిధ కథనాలపై మండల విలేకరులతో ఉపవిద్యా శాఖ అధికారి పలు ప్రశ్నలు వేస్తూ సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిపై రాసిన కథనాలకు సంబంధించిన ఆధారాలు అడిగినట్లు వాటన్నింటినీ నమోదు చేసుకున్నట్లు ముఖ్యంగా సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారం అధికారులు ఇవ్వకపోవడంపై, ఎంఈఓ విద్యార్థుల మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండడం, నిధులు దుర్వినియోగము, ముఖ్య పండుగలు మండల విద్యాశాఖ కార్యాలయంలో జరుపక పోవడం, నిధులు దుర్వినియోగం,భోగస్ రోల్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించినట్టు, వార్త కథనాలు వచ్చిన తర్వాత మండల విద్యాశాఖాధికారులు లెక్కలేనట్లు వ్యవహరించడం విచారణలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. విచారణ అధికారిపై ఉప విద్యాశాఖాధికారి నివేదిక జిల్లా అధికారులకు సమర్పించాక అహంకారపూరిత అధికారి భవితవ్యం తేలనుందని అలాగే ఆరోపణలు వచ్చిన సదరు అధికారుల్ని తాత్కాలికంగా విధుల నుండి పక్కనపెట్టి విచారణ చేస్తే ఇంకా విచారణ బాగా జరిగేదని మండలంలో ఉపాధ్యాయులు అంటున్నారు.

# శక్తి యాప్ తో మహిళలకు సంపూర్ణ రక్షణ

## టీం ఇన్చార్జ్ అరుణ కుమారి



శ్రీకాకుళం సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ : శ్రీకాకుళం మండలం కిల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం శక్తి యాప్ అవగాహన కార్యక్రమం శక్తి టీం ఇన్చార్జ్,ఏఎస్ఐ అరుణ కుమారి ఆధ్వర్యంలో టీం సభ్యులు నిర్వహించారు. శక్తి యాప్ ఉపయోగాలు పనిచేయు విధానము, విద్యార్థులకు డెమో రూపంలో వివరించారు. ఫోక్సో చట్టం, సైబర్ నేరాలు, ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శక్తియాప్ ప్రతి మహిళ చరవాణిలో తప్పనిసరిగా ఉండాలని, శక్తి యాప్ ఒక పోలీసు వలే రక్షణ ఇస్తుందని, యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్లు ఎల్లవేళలా మహిళలకు రక్షణ కల్పిస్తాయి అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శక్తి టీమ్ బృందం పాల్గొన్నారు.

# యూరియాపై గందరగోళం సృష్టిస్తున్నారు

## శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్: బస్తాలు స్టాక్ పెట్టుకొని ఈ వేళ ప్రతిపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నారని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఈ మేరకు విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ రైతు సోదరులందరికీ నేను ఒకటే విన్నవిస్తున్నా ప్రతి ఒక్క రైతుకి ప్రతి ఎకరాకు మొదటి విడతగా 25 కేజీలు, రెండో విడతగా 25 కేజీలు, మూడో విడతగా 25 కేజీ మొత్తం 75 కేజీలు అందజేస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రతి ఎకరాకు భూమి ఉన్న లేదా భూమి సాగు చేస్తున్న కౌలు రైతుకు గాని ప్రతి ఒక్క ఎకరాకు మేము యూరియా ఇచ్చే పూర్తి బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఏ రైతుకైనా మాకు ఈ తడవ, మొదటి విడత ఈ ఎకరాకు 25 కేజీలు అందలేదని నిస్సందేహంగా మా ఉన్న ఆర్బికేలు గాని, గ్రామ సచివాలయాలకు గాని వచ్చి వార్డు సచివాలయం వచ్చి మీరు అడగొచ్చున్నారు. లేనప్పుడు మీకు టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చామని, ఆ నెంబర్‌ను మీరు సంప్రదించినట్లైతే తప్పకుండా మీకు యూరియాని అందిస్తామని చెప్పారు. సబ్సిడీ ద్వారా మీకు 70శాతం, గతంలో 50శాతం ఉండేది 50శాతం మార్కెట్ కి ఇచ్చేవాళ్ళు మిగతాది మార్కెట్లో కొనుక్కునేవారన్నారు. అయితే ఈ సారి 70శాతం సబ్సిడీ ఇచ్చి 30శాతం మార్కెట్లుకు ఇస్తామన్నారు. ఆ 30 శాతం కూడా ఆ 30 శాతం కూడా రూ. 300 ఎక్కువగా అమ్మితే వారిపై కఠిన చర్యలు కూడా తీసుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి కూడా అడిగిన తక్షణమే కేంద్రం నుండి 50 వేల మెట్రిక్ టన్నులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం మొదటి విడతకి ఎన్ని ఎకరాలు వరి సాగు చేవారో ఆ ఎకరాకు పాతి కేజీలు చొప్పున మేము ఇప్పుడు యూరియా సరఫరా చేస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, అప్పుడు ఈ వైసీపీ నాయకులు ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదన్నారు. ఈరోజు 24 గంటల్లో మేము డబ్బులు వేశామని ఇది నిజమా కాదా అని ఈ సందర్భంగా అడిగారు.

# "రణభేరి" పోస్టర్ ఆవిష్కరణ



నరసన్నపేట సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ : నరసన్నపేట మండలంలో క్యాంపైనింగ్ లో భాగంగా పాఠశాలలను సందర్శిస్తూ తామరపల్లి పాఠశాలలో ఆర్థిక విద్యా రంగ సమస్యలపై రాష్ట్రంలో ఐదు ప్రాంతాలలో సెప్టెంబర్ 15 నుండి 19 వరకు 5 దళాలుగా పర్యటించి ఉపాధ్యాయులను ఉద్యమానికి సిద్ధం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని, ఈనెల 15న సోమవారం నాడు జిల్లాలోని పలాసలో 9 గంటల కు ప్రారంభ కార్యక్రమం చేసి నందిగాం టెక్కలి సంతబొమ్మాలి, కోట బొమ్మాలి, నరసన్నపేట మీదుగా వెళ్లి శ్రీకాకుళంలో సాయంత్రం ఐదు గంటలకి ముగింపు జరుగు రణభేరి పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న యుటిఎఫ్ టీం ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి జిల్లా గౌరవాధ్యక్షులు కోరాడ.వైకుంఠరావు, టి.సుధీర్, పీ. కృష్ణారావు యు. రామారావు, ఆర్. దమయంతి, ఎన్. అప్పలనాయుడు పాఠశాల హెచ్ఎం అసిరినాయుడు హెచ్. వాసు, టి మల్లేశ్వరి,ఎ.రోజా పి. శోభారాణి తదితరులు పాల్గొన్నారు

# స్త్రీశక్తి భారం కాదు.. బాధ్యత

## - స్త్రీశక్తితో సుసంపన్న సమాజం - రాష్ట్ర అభివృద్ధిలో మహిళా సాధికారత పాత్ర కీలకం - మహిళలకు పసుపు కుంకుమ జాకెట్ పీస్ పంపిణీ - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్

స్త్రీశక్తి పథకం కింద ఆర్టీసీ బస్సు ల్లో ప్రయాణించే మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు త్వరలో స్మార్ట్ కార్డులను అందజేయనున్నట్లు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని స్త్రీశక్తి పథకం ప్రచారంలో భాగంగా నగరంలోని సూర్యమహల్ జంక్షన్ నుంచి ఏడురోడ్ల కూడలి వరకు మహిళలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలన్నింటి కంటే 'స్త్రీశక్తి' పథకం వల్ల ఎక్కువ మంది లబ్ధి పొందుతున్నారన్నారు. మహిళల సహకారంతో స్త్రీశక్తి పథకం గ్రాండ్ సక్సెస్ అయిందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. జిల్లాలోని మహిళల్లో చైతన్యం ఎక్కువ అని ప్రభుత్వం ఎలాంటి పథకాలను తెచ్చినా.. వాటిని సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందుతారని చెప్పారు. సీఎంగా ఉన్నప్పటి నుంచి చంద్రబాబునాయుడు మహిళలకు ప్రత్యేక పథకాలు ఇవ్వడానికి ఆసక్తి చూపించానని తెలిపారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తే.. ఇప్పుడు నారీశక్తి ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించామని అన్నారు. ఒకప్పుడు బాలికా విద్యను ప్రోత్సహించేందుకు సైకిళ్లు అందించామని, ఇప్పుడు విద్యార్థినులు, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కానుకగా ఇచ్చామని చెప్పారు. బస్ పాసుల కోసం క్యూ లైన్లలో నిల్చొనే శ్రమ తప్పిందని, ఆర్టీసీ బస్సుల్లో వెళ్తే భద్రత కూడా ఉంటుందని అన్నారు. స్త్రీశక్తి శక్తి పథకాన్ని మహిళలు చాలా చక్కగా ఉపయోగించుకుంటున్నారని, అనవసర ప్రయాణాలు పెట్టుకోవడం లేదని తెలిపారు. రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకుని, అందుకనుగుణంగా సహకరిస్తున్న మహిళలకు ధన్యవాదాలు చెప్పారు. ఆర్టీసీ సిబ్బందికీ ప్రయాణికులు సహకరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు.. అభివృద్ధి కార్యక్రమాలకు ఇదే విధమైన సహకారం లభిస్తే మరింత ఉత్సాహంగా పని చేస్తామని, ప్రజలకు, మహిళలకు మరింత మేలు చేకూర్చగలమని చెప్పారు.

## హౌసింగ్ ఉద్యోగుల రక్తదాన శిబిరం



**శ్రీకాకుళం,సెప్టెంబర్,9 మేజర్ న్యూస్**

భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరాయ 15 సెప్టెంబర్ జన్మదినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో రక్తదాన శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరములో 25 మంది స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని చీఫ్ ఇంజనీర్ హౌసింగ్ విశ్రాంత ఎస్ఈ పల్లి శ్రీరాములు, హౌసింగ్, విశ్రాంత పిడి నక్క గణపతి, ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ కార్పొరేషన్, తదితరులు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సర్ శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరాయ 164వ జయంతిని పురస్కరించుకొని 58వ ఇంజనీర్స్ డే సందర్భంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచనతో 200 యూనిట్లు రెడ్ క్రాస్ ద్వారా రక్తదానం సెప్టెంబర్ 15వ తేదీ లోపు చేసి తలసిమియా, సికిల్ సిల్ ఎనీమియా, డెడ్ ఎనీమియా, క్యాన్సర్ ఇతర రోగాలతో బాధపడుతున్న వారికి తక్షణం అందించి ప్రాణదానం చేయటం జరుగుతుందన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ విభాగంలో ఆదర్శనీయులు అని కొనియాడారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు మాట్లాడుతూ హౌసింగ్ కార్పొరేషన్ ఎల్లవేళలా ముందుండి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తుందని తద్వారా రక్తం కొరత అధికమించడానికి అవకాశం కలుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్: అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 108 అంబులెన్స్‌ను ఎమ్మెల్యే గొండు శంకర్ ఎన్‌టీఆర్ మున్సిపల్ మైదానంలో మంగళవారం ప్రారంభించారు. శ్రీకాకుళం నియోజకవర్గం కోసం కేటాయించిన ఈ అంబులెన్స్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సందర్భంగా పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ కొత్త అంబులెన్స్ వేగవంతమైన, నాణ్యమైన సేవలను అందించి ప్రజల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా సమన్వయకర్త డాక్టర్ ప్రకాశరావు, 108 రీజనల్ మేనేజర్ జి. బాలరాజు, జిల్లా మేనేజర్ నవీన్ కుమార్, ఫ్లీట్ మేనేజర్ బి. రామకృష్ణతో పాటు 108 అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆందోళన చెందవద్దు

**-కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు - మానస సరోవర్ యాత్ర నేపథ్యంలో నేపాల్ రాజధాని ఖాట్మండు లో చిక్కుకున్న తెలుగువారు**

**- భరోసా ఇచ్చిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.**

**- ఎపి భవన్ లో కంట్రోల్ రూమ్**

**- యత్రికులు తిరిగి క్షేమంగా చేరవేసేందుకు ఏర్పాట్లు**





శ్రీకాకుళం సెప్టెంబర్ 09 మేజర్ న్యూస్ : సోషల్ మీడియాపై నిషేధం, తదితర అంశాల నేపథ్యంలో నేపాల్ లో పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగిన సంగతి తెలిసిందే. ఓ వైపు మానస సరోవర్ యాత్రకు వెళ్ళిన తెలుగువాళ్ళు నేపాల్ రాజధాని ఖాట్మండులో చిక్కుకు న్నారు. అల్లర్లు, ఆందోళనలు నేపథ్యం లో అక్కడ చిక్కుకున్న తెలుగువారు ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. వారి సమస్యను తెలుసు కున్న కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు యాత్రికులకు ఆందోళన చెందవద్దు అని భరోసా కల్పించారు. వారందరిని సురక్షితంగా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎపి భవన్ రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ కుమార్ తో సమీక్ష నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎంతమంది యాత్రికులు వెళ్ళారు, వారి తాజా క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసు కున్నారు. అద విధంగా ఖాట్మండు లో చిక్కుకున్న తెలుగు వారిని తిరిగి స్వస్థలాలకు తీసుకువచ్చేవిధంగా అవస రమైన చర్యలకు ఆదేశించారు. ఎపి భవన్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమన్వ యపరుచుకోవాలని, యాత్రికుల బంధువులకు కూడా వాటిని చేరవే య్యలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యపై ఇప్పటికే దృష్టి సారించాయని ఎవ్వరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

## పారిశుధ్య పనులు పరిశీలించిన డిపిఓ

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్:**

ఈనెల 23 నుండి 25 వరకు కోటబొమ్మాలిలో జరగబోయే శ్రీశ్రీశ్రీ కొత్తమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా ముందస్తు ప్రణాళిక ఏర్పాటులో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య పారిశుధ్య కార్యక్రమాలు పరిశీలించారు. దీనిలో భాగంగా ఆమె గ్రామంలో పర్యటించారు. అనంతరం అత్తమ్మ తల్లిని దర్శించి, తదుపరి కోటబొమ్మాళి అమ్మవారి కార్యాలయ కార్య నిర్వహణ అధికారితో ఉత్సవాల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే రాబోయే జాతరకు సంబంధించి తగిన సలహాలు సూచనలు దిగువ స్థాయి అధికారులకు ఇవ్వడం జరిగింది. ఈ పర్యటనలో డిపిఓతో పాటు డి ఎల్ పి ఓ ఐవి రమణ, డిప్యూటీ ఎంపీడీవో



ఆనందరావు, పంచాయతీ కార్య నిర్వహణ అధికారి చింతాడ సన్యాసిరావు మొదలగువారు పాల్గొన్నారు.

## సంకల్ప మిషన్ శక్తి బాల్య వివాహాలు గురించి వివరించారు

**పోలీసు నిర్బంధాలు భే ఖాతర్..కదం తొక్కిన రైతులు**

**మాజీ మంత్రి అప్పలరాజుకు పోలీసులు గృహ నిర్బంధం**

**పోలీసులు ఆంక్షలు నడుమ పోరుబాట నిరసన కార్యక్రమం**



**పలాస, సెప్టెంబరు 9, మేజర్ న్యూస్:** పోలీసుల నిర్బంధాలను బేఖాతరు చేస్తూ .. ఈ ప్రాంత ఉద్దానం రైతులు కదం తొక్కారు. రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు కాశీబుగ్గలో గల జిఎంఈ కాలనీలో పోలీసులు గృహ నిర్బంధం చేశారు. పోలీసులు విధించిన ఆంక్షలు నడుమ ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరుబాట నిరసన కార్యక్రమం మంగళవారం జరిగింది.ఆరుగాలం శ్రమిస్తూ భూమిని నమ్ముకున్న రైతులు లాభాలు చూడకుండా అప్పులు చేసి వ్యవసాయాలు చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక యూరియా కష్టాలు రైతన్నలకు శాపంగా మారింది. యూరియా లేక పంటలు కళ్ళముందే వాడిపోతుంటే కర్షకులు నిష్టేష్టుల అయ్యే పరిస్థితి వచ్చింది.ప్రతి ఒక్కరికి అన్నం పెట్టే రైతన్నకు కష్టకాలం వచ్చింది.పొలం పనులు మానుకొని యూరియా, పురుగుల మందులు కోసం రైతన్నలు గత రెండు నెలలుగా అనేక ఇబ్బందులు పడుతున్నారు.బ్లాక్ మార్కెట్లో యూరియా బస్తాలు దొరుకుతున్నా గాని అదనంగా 200 నుంచి 400 రూపాయల వరకు చెల్లిస్తే గాని లభ్యం కానీ పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు.ఈ నేపథ్యంలో వైయస్సార్సీపి రైతులకు అండగా నిలవడానికి అధిష్టానం ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు పోరుబాట నిరసన కార్యక్రమం పలాస కేంద్రంలో పోలీసుల నిర్బంధాల మధ్య ఆంక్షలు మధ్య వాటిని ఛేదిస్తూ రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నేతృత్వంలో వేలాదిగా తరలివచ్చిన

# గంజాయి కేసులో ముగ్గురు నిందితులకు జైలు, జరిమానా

**ఎస్పీ శ్రీ కె.వి.మహేశ్వర రెడ్డి**

శ్రీకాకుళం, సెప్టెంబర్ 09. గంజాయి కేసులో ముగ్గురు నిందితులకు 10 సంవత్సరాలు కఠిన కారాగార జైలు శిక్ష తోపాటు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలు జరిమాన విధించినట్లు శ్రీకాకుళం ఒకటవ అదనపు జిల్లా సెషన్స్ కోర్ట్ (స్పెషల్ ఎన్డిపిఎస్ కోర్టు)జడ్జి వారు పి. భాస్కరరావు తీర్పును వెల్లడించినట్లు మంగళవారం శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.సదురు జరిమానాలు ఒక లక్ష రూపాయలు ముద్దాయిలు కట్టని యెడల ఆరు నెలలు సాధారణ సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు. కేసు యొక్క పూర్తి వివరాలు:- 2022సం.లో ఘనశ్యం బెహరా (%ూ% 1), రేయి త్రినాథం (%ూ% 2), పైలా వాసు (%ూ% 3), అను ముగ్గురు నిందితులు నిషేదిత గంజాయి అమ్ముతూ అక్రమ లాభార్జన పొందుతున్నారు. ఇందులో భాగంగా ఇచ్ఛాపురం టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని తే: 19.11.2022ది న ఉదయం 08:00 గంటలకు %చీవ% 16 రోడ్డు పక్కన ఉన్న పురుషోత్తపురం గ్రామము ఇచ్ఛాపురం మండలం శ్మశాన వాటిక వద్దకి %ూ%-1 నిందితుడు అయిన ఘనశ్యామ్ బేహార ఒడిషా రాష్ట్రం కొండ ప్రాంతమయిన అడవ ప్రాంత రైతుల వద్ద గంజాయి ని కొని %ూజ్ఝుఖ్షవ ాణ 07 +% 9972 నెంబర్ గల తన మోటార్ సైకిల్ పై తీసుకువచ్చి %ూ%-2 ముద్దాయి అయిన రేయ త్రినాథం మరియు పైల వాసుకి 33 కిలోలు ఎండిన గంజాయిని మూడు గోనె సంచులలో తీసుకు వచ్చి అమ్ముతుండగా పిర్యాది అయిన అప్పటి ఇచ్ఛాపురం టౌన్ యస్. ఐ. గారైన కూన గోవిందరావు గారికి పట్టుబడినారు. సదరు గంజాయి విలువ రూ.99,000/-. అప్పుడు వారి వద్ద నుండి 33 కేజీల గంజాయి, మోటార్ సైకిల్ మరియు మూడు సెల్ ఫోన్ లు స్వాధీన పరుచుకుని, కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ నకు తరలించారు.ఈ కేసులో మధ్యవర్తులు గా రెవిన్యూ సిబ్బంది వ్యవహరించగా కేసు నమోదు అనంతరం అప్పటి ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్లు సతీష్ కుమార్, ఈశ్వర్ ప్రసాద్ కేసును దర్యాప్తు చేపట్టాగ, కేసు ఛార్జ్ షీట్ అనంతరం జిల్లా ఒకటవ అదనపు సెషన్స్ జిల్లా జడ్జి కోర్టులో కేసు విచారణ సమయంలో ADJకోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.శ్రీనివాసరావు కేసును వాదించారు. ప్రతిభకు ప్రశంస: పై కేసులో ముద్దాయిలకు శిక్ష పడటంలో ప్రతిభ కనబరిచిన



అప్పటి ఇచ్ఛాపురం టౌన్ పోలీసు స్టేషన్ ఎస్సై కె.గోవిందరావు ముగ్గురు నిందితులను అరెస్టు చేయడం తోపాటు, కేసు నమోదు అనంతరం సమగ్రమైన దర్యాప్తు చేసిన సీఐలు సతీష్ కుమార్, ఈశ్వర్ ప్రసాద్ కేసు ఛార్జ్ షీట్ వేసిన అనంతరం కేసు విచారణ సమయంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.శ్రీనివాసరావు వాదన, సహకరించిన సిఎంఎస్ లైజన్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ గోవిందరావు అనువారిని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు.

# జంక్షన్లు, రోడ్లను పచ్చదనంతో తీర్చిదిద్దండి

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం,సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ :** నగరంలో వర్షాలు పడుతున్నందున గెడ్డల్లో, కాలువలలో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు ఏర్పడుతున్నందున యుద్ధ ప్రాదిపదికన వ్యర్థాలను తొలగించి తరలించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జీవీఎంసీ 3వ జోన్ 16వ వార్డులలోని ఇసుకతోట వద్ద కృష్ణ మందిరం నకు ఆనుకుని ఉన్న ప్రధాన గెడ్డను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వర్షాలు అధికంగా కురుస్తున్నందున గెడ్డలలో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు ఏర్పడుతున్నాయని వెంటనే నియంత్రణా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇసుకతోట వద్ద కృష్ణ మందిరం నకు ఆనుకొని ఉన్న ప్రధాన గెడ్డలో అధికంగా వ్యర్థాలు పేరుకుపోయి ప్రధాన రోడ్డు అంతర్భాగంలో అడ్డంకులు ఏర్పడినందున వాటిని గమనించి జెట్ మిషన్ తో, జెసిబిలతో యుద్ధ ప్రాతిపదికన వ్యర్థాలను తొలగింపజేశారు. గెడ్డల్లో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు ఏర్పడకుండా స్టీల్ మెస్సును వారం రోజుల్లో ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ పల్లమరాజుకు కమిషనర్ ఆదేశించారు.అలాగే నగరంలో ఎన్ని గెడ్డలు ఉన్నాయని ఆరా తీస్తూ, అవసరమైన ప్రతి చోట గెడ్లకు అడ్డంగా స్టీల్ మెస్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి నివేదించాలని జోనల్ కమిషనర్ కె .శివప్రసాద్ ను ఆదేశించారు. నిత్యం ప్రధాన రోడ్లలో స్లీపింగ్ మిషన్ తో రోడ్లను శుభ్రపరిచేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కు కమిషనర్ ఆదేశించారు.సమీపంలో రోడ్డు ప్రక్కన ఉన్న వ్యాపార తోపుడు బండి కింద వ్యర్థాలు అధికంగా ఉన్నందున వార్డు శానిటరీ కార్యదర్శిని పరిశుభ్రతా చర్యలు ఎందుకు చేపట్టలేదని ఆరా తీస్తూ, ఆ వ్యాపారస్తులకు జరిమానా విధించమని కార్యదర్శి కి ఆదేశించారు. అలాగే ఆమె పరిధిలో ఎన్ని వాహనాలు, ఎంతమంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని వారి యొక్క హాజరు మొదలైన వివరాలను చూపించాలని ఆదేశించగా ఆమె తగిన వివరాలు చూపించనందున ఆమెకు షోకాజ్ నోటీసును జారీ చేయాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం అపోలో ఫార్మసీ సమీపంలో గ్రీన్ బెల్ట్ లో వ్యర్థాలు ఎక్కువగా పేరుకుపోయి ఉన్నందున హార్టికల్చర్ ఆఫీసర్ వాసుకి ని ఆరా తీస్తూ నిత్యం గ్రీన్ బెల్ట్ లు సెంటర్ మీడియన్ లు పరిశుభ్రంగా పచ్చదనంతో నిండి ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ పర్యటనలో కార్యనిర్వాహక ఇంజనీరు మురళీ కృష్ణ, గంగాధర్, సుధాకర్, ఏ ఎం ఓ హెచ్ బి.ప్రసాద్ రావు, హార్టికల్చర్ ఆఫీసర్ వాసుకి, సహాయక ఇంజనీరు రహీం తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలతో ఎన్నో అనర్థాలు'



**పెదగంట్యాడ, సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు ఎన్నో అనర్థాలకు దారితీస్తాయని "ఐసీడీఎస్ సీడీపీవో సూపర్వైజర్, ఓ ఎస్ సీ మాలతి , చైల్డ్ హెల్ప్ లైన్ అంబేద్కర్" అన్నారు.గవర్నమెంట్ హై స్కూల్ గంగవరంలో సుమారుగా 200 మంది బాల బాలికలు, స్కూల్ హెచ్ఎం , టీచర్లు మంగళవారం "సంకల్ప్" కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. బాలల హక్కులను వివరించారు. బాలల అక్రమ రవాణాపై అవగాహన కల్పించారు. అనధికార దత్తత చెల్లదన్నారు. పిల్లలను చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం అన్నపూర్ణ, రాజారాం, విజయలక్ష్మి, పడాల శాంతి పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజాక్షేత్రంలో తిప్పి కొడతాం

## టిడిపి కార్పొరేటర్ల హెచ్చరిక



**గాజువాక,సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ :** విశాఖ ఉక్కు పై వైకాపా, వామపక్ష పార్టీలు చేస్తున్న కుట్రలను ప్రజాక్షేత్రంలో తిప్పి కొడతామని గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు స్పష్టం చేశారు. గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్పొరేటర్లు మాట్లాడుతూవైకాపా ఇచ్చిన చిల్లరకు ఆశపడి సిపిఎం మరియు వామపక్ష యూనియన్లు, కార్మికులు మరియు నిర్వాసితుల్లో పథకం ప్రకారం గందరగోళం సృష్టించే ప్రక్రియకు శ్రీకారం చుట్టరన్నారు.నరేంద్ర మోడీ సహకారంతో చంద్రబాబు నాయుడు సారధ్యంలో పవన్ కళ్యాణ్ చరవతో స్థానిక ఎంపీ శ్రీ భరత్ మరియు స్థానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు సారధ్యంలో 14 వేల కోట్ల రూపాయలు ప్రత్యేక ప్యాకేజీని స్టీల్ ప్లాంట్ కు కేటాయించారన్నారు. అది జీర్ణించుకోలేని వైకాపా నాయకులు స్టీల్ ప్లాంట్ నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల హక్కులు మరియు నిర్వాసిత కార్మికుల యొక్క హక్కులు కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలు పాలనలో చిల్లిగవ్వ కూడా స్టీల్ ప్లాంట్ కు కేటాయించకుండా చివరకు అదాని పోర్ట్ లో ఉన్న ఆంధ్రుల వాటాని తన కమిషన్ కోసం అదానికి ఇచ్చిన చరిత్ర వైకాపాది కాదా అని ప్రశ్నించారు. చిల్లర కాశపడి తన సంపూర్ణమైన సహకారాన్ని అందించిన చరిత్ర సిపిఎం కాదా అని ఎద్దేవా చేశారు . సమావేశంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు. బోండా జగన్, పల్లా శ్రీనివాసరావు,మొల్లి ముత్యాల నాయుడు, రాజాన రామారావు, కోటేశ్వరరావు, నాయకులు పులి వెంకట రమణారెడ్డి, ఇల్లపు ప్రసాద్, నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎస్ అనంతలక్ష్మి, వార్డ్ అధ్యక్షులు గోమాడ వాసు, సింగూరి అనంత్, గాజువాక నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు మానాపురం గణపతి రొంగలి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు కార్డులను అందజేసిన జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్



**పెద గంట్యాడ, సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ :** లంబోదర శ్రీ శక్తి టిడ్కో పెదగంట్యాడ మహిళా సంఘం కు జీ.వి.ఎం సి డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ గుర్తింపు కార్డులను అందజేశారు . సిపిఐ పార్టీ కి అనుబంధంగా ఉన్న లంబోదర శ్రీ శక్తి టిడ్కో పెదగంట్యాడ మహిళా సంఘం మహిళలకు మంగళ వారం గుర్తింపు కార్డులను జీ వి ఎం సి డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ అందజేసి మాట్లాడుతూ మహిళలు ఐక్యంగా తమ సమస్యలపై పోరాడాలని పిలుపు నిచ్చారు . తొలుత మహిళలు డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ కు పుష్ప గుచ్చం అందజేశారు . ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు జి. ఆనంద్ , పెద పూడి దుర్గా రావు , లంబోదర శ్రీ శక్తి టిడ్కో పెద గంట్యాడ మహిళా సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు రమణి , పీత లక్ష్మీ , ప్రమీల ,టిడ్కో గృహ లబ్ధి దారుల సంఘం ప్రతినిధులు పి. అప్పల రాజు ,భాస్కర్ రావు పాల్గొన్నారు

# ముగిసిన వినాయక చవితి మహోత్సవం



**విశాఖపట్నం,సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ :** పూర్ణమార్కెట్ శ్రీ వరసిద్ధి వినాయకవర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి మహోత్సవాలు ముగిసాయి. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గంగాడ గోవింద్ ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎవరి వద్ద ఎటువంటి చందాలు వసూలు చేయకుండా కేవలం తన సొంత నిధులతో గంగాధర గోవిందరావు ఉత్సవాలను నిర్వహించారు. అంతేకాకుండా తమ మండపంలోని స్వామివారిని దర్శించుకున్న భక్తులు,కానుకలు చందాలు ఇవ్వద్దంటూ పోస్టర్లు మండపం వద్ద అంటించారు. ప్రతి ఏడాది కూడా ఇదే మాదిరిగా సొంత నిధులతో ఉత్సవాలు తన శక్తి కొలది నిర్వహించడం జరుగుతుందని గోవింద్ తెలిపారు.స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

# 22 నుంచి బతుకమ్మ సంబరాలు



**ఉక్కు నగరం, గాజువాక,సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ :** ఉక్కు నగరంలో ఈ నెల 22 నుంచి బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నామని ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం తెలిపింది .సంఘం సమావేశం మంగళవారం ఉక్కు నగరం లో జరిగింది . సంఘం అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు ఎన్. కుమార స్వామి , జి. ఆనంద్ మాట్లాడుతూ ఈనెల 22 నుంచి 30 వ తేదీ వరకు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా బతుకమ్మ సంబరాలు అంగ రంగ వైభవం గా నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ సంస్కృతి , సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తామని తెలిపారు. ఇంకా ఈ సమావేశం లో ప్రముఖ కాంట్రాక్టర్ ఏ. మురళీధర్ రెడ్డి , సంఘం ప్రతినిధులు బి. వెంకటేశ్వర్లు, జి. మల్లేశం, టి. ప్రభాకర్ , చంద్ర కిరణ్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## - ఇంచార్జ్ రాగతి అచ్యుతరావు



**ఆరిలోవ, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 11వ వార్డు గాంధీనగర్ కమిటీ హాల్ లో ప్రధానమంత్రి టీబీ ముక్త భరత్ ఉచిత వైద్య శిబిరం మంగళవారం 11 వ వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుత రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని బీపీ, షుగర్, ఇతర వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ రాగతి అచ్యుతరావు, స్థానిక సంఘం అధ్యక్షులు క్యాటరింగ్ రాజు, ప్రధాన కార్యదర్శి కందూరి కృష్ణ, హెల్త్ సూపర్వైజర్లు సూర్యనారాయణ, లక్ష్మీ పాల్గొన్నారు.